# అమృతత్వ విద్య



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

# అమృతత్వ విద్య

ఎడిటర్: గురు సీతారామ్

పునర్ముద్రణ : 9.1.10

వెల: రూ. 120.00

ప్రతులకు:
~~శ్రీ సీతారాముడు,
18-9-105,
మానేపల్లి వారి వీధి,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా,
ఫోన్ నెం. : 08816 - 234615~~

From: Cell: 90106 47325.
P. SITA RAMUDU.
KOMATIGUNTA - 534 237.
Kallu Mandal, W. G. Dt (A.P.)

డి.టి.పి. :
ఇంద్ర, భీమవరం.

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.


ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



# అమృతత్వ విద్య

శ్రీ వి. సుబ్బారావు; చీరాల వారి ఆధ్వర్యంలో
2003, జూన్14, 15 తారీఖులలో శ్రీసహ్యాద్రి దత్తాశ్రమము;
వాడరేవులో  జరిగిన జూన్ నెల పూర్ణిమ శిబిరములో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసములు




ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం
దైవీ సంకల్పం
గురువుల ప్రేరణ
మానవజాతి ఆచరణ



# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | అమృతత్వ విద్య - ప్రయోజనాలు | 7 |
| 2. | అమృతత్వ విద్య - సాధనా విధానం | 30 |
| 3. | అమృతత్వ విద్య - శ్వాస | 53 |
| 4. | అమృతత్వ విద్య - దీక్ష | 62 |



# ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం



## ఒక సవాల్ !

ఒకే విశ్వం -
ఎల్లలు లేని యుద్ధాలు
లేని ప్రపంచం

ఒకే శక్తి -
సూర్యకిరణాల శక్తి

ఒకే ధర్మం -
దేహములే దేవాలయాలు

ఒకే భాష -
ప్రేమ, మౌనము

ఒకే కరెన్సీ -
ఒకే వినిమయ
సాధనము

నేడు మానవజాతి మొత్తము ఒక విలక్షణమైన ఆంతరిక, బాహ్య పరిస్థితులలో చిక్కుకొని ఉన్నది. "బాహ్య పరిస్థితులన్నీ కూడా ఆంతరిక మనోభూమి యొక్క ప్రతిబింబాలే" అనేది మనము ఎంత తొందరగా అర్థం చేసుకుంటే అంత మంచిది. అన్ని చిక్కు పరిస్థితుల నుండి బయటపడటానికి ఈ సూత్రము ఉపయోగపడుతుంది. ఈ సూత్రము మీదే సంపూర్ణ ఆధ్యాత్మికత ఆధారపడివుంది.

ప్రస్తుత పరిస్థితులు మానవజాతికి ప్రకృతి ద్వారా ఇవ్వబడుతున్న ఒక సవాల్! ఎప్పుడూ సమర్థునికే సవాల్ ఇవ్వబడుతుంది. ఈ సవాల్ ప్రకృతి సంపూర్ణ మానవజాతికి ఇస్తున్నది కనుక మానవజాతి మొత్తం దీనిని కలిసి స్వీకరించాలి. ఈ విషయం పరిపూర్ణమైన అవగాహనలోకి తెచ్చుకోవాలి.

రవాణా సౌకర్యాల వేగములో పెరుగుదల, కమ్యూనికేషన్స్‌లోని తక్షణం అందజేయగల సామర్థ్యంలోని పెంపుదల (ఎస్.టి.డి., ఐ.ఎస్.డి., వెబ్ సైట్స్) మొదలగు బాహ్య పరిస్థితులు, ఆంతరిక పరిస్థితుల యొక్క ప్రతిబింబాలు అనే సూత్రానుసారం మానవజాతి ఒకే లక్ష్యము కొరకు సంఘటితమై పనిచేయ వలసిన తరుణం ఆసన్నమైనదని తెలుపుతున్నాయి. మతాలు, ధర్మాలు, కులాల జోలికి వెళ్ళకుండా మానవజాతి సాధించవలసిన గమ్యమును ఐదు మాటలలో స్పష్టంగా ఏ విధమైన గందరగోళం లేకుండా నిర్వచించవచ్చును. అదే ఒకే విశ్వం, ఒకే శక్తి, ఒకే ధర్మం, ఒకే భాష, ఒకే కరెన్సీగా మనం గుర్తించాలి.

ఈ పరిస్థితులు మనం ఏర్పరచగలమా?



# అమృతతత్వ విద్య - ప్రయోజనాలు

(14.6.03 రాత్రి ఇచ్చిన ఉపన్యాసము)

***ఈ అమృతతత్వ విద్య నేర్చుకుంటే ఏం చేయవచ్చో చెప్తున్నాను నేను!***

♠ మీకు దమ్ము ఉంటే చనిపోయేవాళ్ళని మీరు బ్రతికించవచ్చు.

ఒక శిరిడీసాయియే కాదు, ఒక సత్యసాయియే కాదు, ఒక శ్రీరామశర్మ ఆచార్యయేకాదు, మీరు కూడా ఆ పని చేయగలరు.

❁ పూర్ణిమనాడు చేసేటటువంటి లలితా ఉపాసన మృత్యువును దాటిస్తుంది. అందుకోసం పూర్ణిమా మెడిటేషన్స్‌కి అంత ప్రాముఖ్యత.

మృత్యువుకంటే గొప్పదైన, భయకరమైనటువంటి బాధ మనకి లేదు కదా! ఎవడికీ చావాలని ఉండదు.

♠ అంత వరకు మీరు రాలేకపోతే సీరియస్ కేసెస్, కేన్సరు, ఎయిడ్స్, ఎయిక్స్, పెరాలసిస్, అవి నయం చేయండి.

♠ "అది మేం చేయలేము!" కనీసము మీరు, మీ కుటుంబము సుఖంగా, హాయిగా, ఐశ్వర్యంతో తులతూగుతూ ఉండండి.

ఇవి 3 లక్ష్యాలు. మొదటి లక్ష్యంలో క్రిందవి రెండూ కలిసిపోతాయి.

మృత్యువుని దాటించేయగలిగేటటువంటి వ్యక్తి ఎలాగూ ఐశ్వర్యంతో తులతూగుతాడు. లేదూ, కేన్సర్‌లాంటి దీర్ఘరోగాలు నయం చేసేయగలిగే వాడు కూడా ఎలాగూ ఐశ్వర్యంతో తులతూగుతాడు. "మేం అంత చేయలేం మాస్టారు!" పోనీలే, మీరు మీ కుటుంబం సుఖంగా, ఐశ్వర్యంగా ఉండండి.

శ్రీ కానీ ఈ మూడూ మీకు కావాలి అని ఉంటే, రోజుకి అరగంట మాత్రం మీరు ప్రతీ రోజు నియమం తప్పకుండా దీనికి ఇవ్వాల్సిందే.

❋✤✻



ఓం ............... ఓం ............... ఓం ...............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

పదాలు ఋషులు వాడిన పదాలే వాడుతున్నాను. కానీ, వాటి అర్థాలు మాత్రం నావి

కొన్ని విషయాలు మీరు చాలా స్పష్టంగా అవగాహనలోకి ఉంచుకోవాలి. పదాలు నేను మన ఋషులు వాడిన పదాలే వాడుతున్నాను. కానీ, వాటి అర్థాలు మాత్రం నావి.

- ఆ తేడా మీకు అర్థమవ్వాలి. ఋషులు ఏ ఉద్దేశ్యంతో ఆ పదాలు వాడారో, మనము ఏ ఉద్దేశ్యంతో ఆ పదాలు అర్థం చేసుకుంటున్నామో, వాటి మధ్య తేడా తెలియకపోతే, విషయం మీకు అవగాహనలోకి రాదు. కానీ నేను చెప్తోన్న విషయాలు ఋషులు చెప్పని విషయాలు మాత్రం కాదు.

వాటి మధ్య తేడా తెలియకపోతే, విషయం అవగాహనలోకి రాదు

**ఏమవుతుంది అంటే చాలాసార్లు**

ఒక పని మనం చేస్తూ చేస్తూ చేస్తూ, అసలు ఆ పని ఎందుకు చేస్తున్నామో మనం మర్చిపోతాం. చిన్నప్పుడు ఈగ ఇల్లు అలుకుతూ తన పేరు మర్చిపోయింది అని ఒక కథ చదివేవాడిని నేను. మా బామ్మగారు చెప్పేవారు. మరి ఆ కథ ఇప్పుడు మీకు అందరికీ తెలుసో, తెలియదో నాకు తెలియదు. అలాంటి పరిస్థితి అయింది మనకి.

అసలు ఎందుకు ఈ గందరగోళంలో పడ్డామో మనం మర్చి పోయాం

- ఇల్లు అలుక్కుంటూ, మన కుటుంబాలను, ప్రపంచాన్ని చూసుకుంటూ, మనం అసలు ఎందుకు ఈ గందరగోళంలో పడ్డామో మనం మర్చిపోయాం. మీరు ముందు అది కచ్చితంగా గుర్తుంచుకోండి.

**పదాల వెనకాతల ఉన్న ఉద్దేశ్యం**

❋ అది మీకు అర్థం కానంత వరకు ఈ విద్య వంటబట్టదు.

ఈ విద్యను కూడా మీరు దిగజారుస్తారు.



అది మీకు అర్థంకానంత వరకు ఈ విద్య వంటబట్టదు

ప్రపంచంలో అన్ని పదార్థాలు మంచివే. వాటిని ఉపయోగించుకోవాల్సిన మోతాదులో, ఉపయోగించుకోవలసినప్పుడు ఉపయోగించుకుంటే. విషం కూడా మంచిదే. ఒకొక్కసారి కుష్టురోగంలో నయంకాని స్థితికి కుష్టురోగం వెళ్ళిపోయినప్పుడు అదే అద్భుతమైనటువంటి మందుగా పనిచేస్తుంది. కానీ బావుందికదా మందు అని రోజూ కొంచెం కొంచెం విషం తినటం మొదలెట్టారనుకోండి, మనం విషమయం అయిపోతాం, విషం పాలు కొంచెం ఎక్కువ అయిపోతే మనమే ఉండం.

అంచేత ఈ పూర్ణిమా ధ్యానాలలో మొట్టమొదట మీరు గుర్తుంచుకోవలసినటువంటిది, మనము యోగశాస్త్రము నేర్చుకుంటున్నాం.

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. (భ.గీ. 6-41)

యోగభ్రష్టుడు (మరణానంతరము) పుణ్యాత్ముల లోకములనుపొంది, అట అనేక వత్సరములు నివసించి, తదుపరి పరిశుద్ధులైనట్టి (సదాచారవంతులైన) శ్రీమంతుల యొక్క గృహమందు పుట్టుచున్నాడు.

అన్ని పదార్థాలు మంచివే. వాటి వినియోగం బట్టి ఫలితం ఉంటుంది

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్. (భ.గీ. 6-42)

లేక (ఉత్తమ తరగతి యోగియైనచో) జ్ఞానవంతులగు యోగులయొక్క వంశమందే జన్మించుచున్నాడు. ఈ ప్రకారమగు జన్మము లోకమున మహాదుర్లభమైనది.

ఏది మంచిదో గురువుకి మనం చెప్తాం

భగవద్గీత అర్జునుడికి చెప్తున్నప్పుడు శ్రీకృష్ణుడు, అర్జునుడికి పెద్ద డౌట్ వచ్చింది. "నువ్వు చెప్పింది చాలా బాగానే ఉంది, నువ్వు యుద్ధం చెయ్యమంటున్నావు. దేశకాల పరిస్థితులకి అనుగుణ్యంగా మహాభారత యుద్ధంలో నేను పాలుపంచుకుంటే ......"

అర్జునుడు చెప్తున్నాడు శ్రీకృష్ణుడికి.

"...... కులక్షయం అయిపోతుంది, వర్ణ సంకరం అయిపోతుంది,



ప్రపంచం సర్వనాశనం అయిపోతుంది. రిలేషన్‌షిప్స్ అన్నీ చిందర వందర అయిపోతాయి. నువ్వేమో నన్ను యుద్ధం చెయ్యమంటున్నావు. ......"

అది ఒక యెత్తు. యుద్ధం జరిగితే ఎవరు గెలుస్తారో తెలియదుకదా! ముందే తెలిసిపోతే అసలు యుద్ధం ఎవడూ చెయ్యడుగా! యుద్ధం చేస్తున్నప్పుడు ఇరు పార్టీలు ఏమని అనుకుంటాయి? యుద్ధం చేస్తే గ్యారంటీగా నేను గెలుస్తానని. నేను ఓడిపోతానని గ్యారంటీగా తెలిస్తే అసలు యుద్ధం చెయ్యరు. అంచేత ఎవడు గెలుస్తాడో ఇటు అర్జునుడికీ గ్యారంటీ లేదు, అటు దుర్యోధనుడికీ గ్యారంటీ లేదు.

నేను ఓడిపోతే, నీ యోగవిద్య అంతా ఏమైనట్టు? వేస్టేగా!

"...... అంచేత ఒకవేళ నేను ఓడిపోతే, ......"

అంటే అర్జునుడు ఓడిపోతే, అంటే పాండవులు చనిపోతే,

"...... మరి నీ యోగవిద్య అంతా ఏమైనట్టు? వేస్టేగా! నువ్వు ఇంత పెద్ద భగవద్గీత చెప్తున్నావు నువ్వు నాకు. ......"

శ్రీకృష్ణుడు చెప్పిన జవాబు మీకు చాలా ధైర్యాన్ని ఇవ్వాలి

ఇప్పుడు సరే మనం చాలా గొప్పగా చెప్పుకుంటాం. కానీ అర్జునుడు స్థితిలో మీరు ఉన్నప్పుడు ఆలోచించుకోండి, ఈ డౌట్ వచ్చింది అర్జునుడికి.

⇨ అప్పుడు శ్రీకృష్ణుడు చెప్పినటువంటి జవాబు,
మీకు చాలా ధైర్యాన్ని ఇవ్వాలి.
మీకు మార్గదర్శనం చెయ్యాలి.
అది మీకు వంటబట్టాలి.

➡ అది గుర్తుంచుకుని మీరు ఈ కార్యక్రమాలన్నీ చెయ్యాలితప్ప, మిగతావి ఏది గుర్తుంచుకుని చేసినా, దేని కొరకు మీరు చేసినా కూడా మీరు రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళిపోయినట్టే.

యోగస్థితికి వెళ్ళకుండా నేను మధ్యలో ఆగిపోతే ఏమౌతుంది?

***ఏమిటంటాడు అక్కడ అర్జునుడు,***

ఉభయభ్రష్టత్వం పొంది, సాధన పూర్తికాకుండా, యుద్ధం పూర్తి కాకుండా కనుక నేను చనిపోతే ఏమౌతుంది?

అయతిశ్శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి. (భ.గీ. 6-37)

***యోగభ్రష్టుడు ఏ స్థితిని పొందుతాడు?***



కృష్ణా! శ్రద్ధతో గూడియున్నవాడును, కాని నిగ్రహశక్తిలేని వాడగుటచే యోగమునుండి జారిన మనస్సుగలవాడునగు సాధకుడు యోగసిద్ధిని (ఆత్మ సాక్షాత్కారమును) బొందజాలక మఱియేగతిని బొందుచున్నాడు?

> కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి
> అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి. (భ.గీ. 6-38)

గొప్ప బాహువులుకల ఓ శ్రీకృష్ణా! బ్రహ్మమార్గమున (యోగమున) స్థిరత్వములేనివాడగు మూఢుడు ఇహపరముల రెండిటికిని చెడినవాడై చెదిరిన మేఘమువలె నశించిపోడా యేమి?

నువ్వేమీ గాబరా పడక్కర్లేదు

"...... ఎక్కడికి పోతాడు వాడు?"

**అప్పుడు శ్రీకృష్ణుడు జవాబిస్తాడు,**

నువ్వేమీ గాబరా పడక్కర్లేదు.

> పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే
> న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. (భ.గీ. 6-40)

ఓ అర్జునా! అట్టి యోగభ్రష్టునకీ లోకమందుగాని, పరలోకమందుగాని వినాశము కలుగనే కలుగదు. నాయనా! మంచికార్యములు చేయువాడెవడును దుర్గతిని పొందడుగదా!

మంచి పని చేసిన వాడికి దుర్గతి ఎప్పుడూ రాదు

శ్రీకృష్ణుడు చెప్పిన వాక్కును మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

✦ న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి - మంచి పని చేసిన వాడికి దుర్గతి ఎప్పుడూ రాదు.

ఏం పండితులో, ఏం గొప్పవాళ్ళో, "బెడిసి కొడుతుంది" అంటారు. అంటే ఏమిటి? ఐస్ నోట్లో పెట్టుకుంటే వేడిగా ఉంది అన్నట్టు. చల్లటి నీళ్ళు ఒంటి మీద పోసుకుంటే, అబ్బా, ఎంత వేడిగా ఉందో అన్నట్టు.

పళ్ళ చెట్టు నాటి ముళ్ళు కావాలనుకున్నా రావు నీకు

అసంభవం అది.

నువ్వు మంచి పని చేస్తే చెడు ఫలితం ఎలా వస్తుంది?

❄ ముళ్ళ చెట్టు నాటితే, ముళ్ళే వస్తాయి. కదా!
పళ్ళ చెట్టు నాటి, నాకు ముళ్ళు కావాలనుకున్నా రావు నీకు.

నువ్వు కావాలనుకున్నావనుకో, నాకు ముళ్ళే కావాలి బాబూ అని



ఎందుకో, ఎందుకు నీకు కావాలనిపించిందో నాకు తెలియదు. కానీ, అనుకున్నావనుకో, అయినా రాదు నీకు.

విత్తనాన్ని బట్టేకదా ఫలితం వచ్చేది.

విత్తనాన్ని బట్టేకదా ఫలితం వచ్చేది

భగవన్నామం గురించి మనం ఏం చెప్పుకుంటాం అసలు, అన్ని పాపాల్ని అది భస్మం చేసేస్తుంది అనే కదా భగవన్నామ మహిమ గురించి చెప్పుకుంటాం మనం. మనం అంటే, మనం కాదు చెప్పేది, ఋషులు. ఆ శాస్త్రాన్ని తెలుసున్నటువంటి వ్యక్తులు. నామం యొక్క మహిమ తమ జీవితాలలో అనుభవించినటువంటి వ్యక్తులు చెప్పినటువంటి మాట అది.

**కానీ మీరేం అంటారు,**

"ఏంటోనండి పూజలు అచ్చిరాలేదు మా ఇంట్లో!"

**దానికి నేను పెట్టినటువంటి పేరు మీకు తెలుసు,**

వేషాలు. ఎగ్గొట్టటానికి వేషాలు ఇదంతా కూడా.

ఎగ్గొట్టటానికి వేషాలు ఇదంతా కూడా

నీకు పూజ చెయ్యాలని లేదనుకో, ఎందుకు చెయ్యటం లేదు? నువ్వు మంచివాడివి, చాలా గొప్పవాడివి. ఎందుకు చేయవు అంటే, మీ కుటుంబంలో అచ్చిరాలేదట పూజ. శ్రీకృష్ణుడు మూర్ఖుడు, లలితాదేవి మూర్ఖుడు, ఋషులు మూర్ఖులు!

- అంచేత ఈ ధైర్యం మీకు రావాలి. ఇది ఇంకోకళ్ళు చెప్తే వచ్చేదికాదు, మీ నమ్మకం మీది.

ఈ మాటలు ఎవడు, ఎంత గొప్ప పండితుడు చెప్పినా, వాడు కచ్చితంగా పూర్వకాలంలో ఏదో మహా రాక్షసుడు అయివుంటాడు.

పూర్వకాలంలో ఏదో మహా రాక్షసుడు అయివుంటాడు

- మీరు పూజలు చేశారు కనుక, మీరు మంచి పనులు చేశారు కనుక మీకు కష్టాలు వచ్చాయి అని ఎవడు చెప్పినా, నమ్మినవాడూ రాక్షసుడే, చెప్పినవాడూ రాక్షసుడే. అంచేత రాక్షసులు రకరకాల రూపాల్లో తిరుగుతూ ఉంటారు.

**మరి అథారిటీ ఏమిటి మనకి?**

భగవద్గీతను మించిన అథారిటీ ఎవడూ తీసుకురాలేడు.

## కలియుగ రాక్షసులు



పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. (భ.గీ. 6-40)

ఓ అర్జునా! అట్టి యోగభ్రష్టునకీ లోకమందుగాని, పరలోకమందుగాని వినాశము కలుగనే కలుగదు. నాయనా! మంచికార్యములు చేయువాడెవడును దుర్గతిని పొందడుగదా!

యోగభ్రష్టునకీ లోకమందుగాని, పరలోకమందుగాని వినాశము కలుగనే కలుగదు

నువ్వు మంచి పని ఒక్కటి చేసినా అసలు దుర్గతి అవదంటాడు మీకు. ఆ చిన్న మంచి పని ఎప్పుడో అప్పుడు నిన్ను దాటించేస్తుంది. నువ్వు దాన్నే పట్టుకుని కూర్చుంటే, అసలు అప్పుడే దాటిపోతావు. అదే నిన్ను దాటించేస్తుంది. ముందు ఈ ధైర్యం కావాలి మీకు.

- మనం చేస్తోన్నటువంటి పని, మనం నేర్చుకుంటోన్నటువంటి విద్య రాబోయేటటువంటి రోజుల్లో కచ్చితంగా మానవజాతికి మార్గదర్శకం అవుతుంది.

ఇది అవ్వకపోతే మానవజాతి నశిస్తుంది.
ఇంకో మార్గం లేదు.
దేర్ ఈజ్ నో అదర్ వే అవ్‌ట్.

మనం నేర్చుకుంటోన్న ఈ విద్య రాబోయే రోజుల్లో మానవజాతికి మార్గదర్శకం అవుతుంది

ప్రపంచం అంతా ఇలా కొట్టుకుంటూనే ఉంటారు, ఏడుస్తూనే ఉంటారు. ప్రతీవాడు ప్రతీ వాడ్ని తప్పు దారిలో వెళుతున్నాడని అంటూనే ఉంటాడు. "మేమేం చేస్తామండి, వాళ్ళందరూ తప్పు దారిలో వెళ్ళిపోతున్నారు."

- నువ్వూ వెళ్ళు ఆ దారిలోనే, ఎవడూ వద్దన లేదు. నీ శరీరం వెళ్ళాలి. నీ మనస్సు కాదు. నీకు ఆ కోరికల జంఝాటం ఉండకూడదు. ఆ వ్యామోహం ఉండకూడదు. కాని ఉన్న పరిస్థితుల్లో అందరూ ఎలా జీవిస్తున్నారో మనమూ అలాగే జీవిస్తాం.

నువ్వూ వెళ్ళు ఆ దారిలోనే. నీ శరీరం వెళ్ళాలి. నీ మనస్సు కాదు

మహాభారత యుద్ధం అర్జునుడు యొక్క 84వ యేటలో చేశాడు. అంతకంటే ముందు ఎప్పుడూ కూడా పాండవుల మీద దుర్యోధనుడు యొక్క వార్ ఉండనే ఉంది. ఎలాగో అలాగ వాళ్ళని చంపేయాలని. కదా! మరి వాళ్ళేం ఎదురు తిరగలేదే? ఆఖరికి వాళ్ళ భార్యని కూడా అడ్డదిడ్డం చేస్తూవుంటే ఏం మాట్లాడలేదు వాళ్ళు. ఎందుకు మాట్లాడలేదు, ఏం చేయలేదు అనేది ఆధ్యాత్మికంగా మనం తరవాత అర్థం చేసుకోవచ్చు కాని, విషయం ఏమిటంటే,

**మానవజాతికి ఈ విద్య తప్ప ఇంకో మార్గం లేదు**



- మనం ప్రపంచాన్ని మార్చొద్దు ముందు. ముందు నువ్వు మారు.
- అందరూ ప్రపంచాన్ని మార్చటానికి కటిబద్ధులవుతున్నారే తప్ప, మనల్ని మనం మార్చుకోవటానికి మాత్రం ఎవడూ కటిబద్ధులవటంలేదు, అదీ మనం చేస్తోన్నటువంటి మొదటి తప్పు.

అందరికీ చెప్తాం, "గాయత్రీ వెరీ పవర్‌ఫుల్ మంత్ర, గాయత్రీ చేసుకోండి మీ కష్టాలు తీరిపోతాయి."

మనం ప్రపంచాన్ని మార్చొద్దు. ముందు నువ్వు మారు

నువ్వు మాత్రం చెయ్యవు.

గాయత్రీ కాకపోతే లలిత, లలిత కాకపోతే సాయి పారాయణ. సాయి పారాయణ కాకపోతే ఇంకోటి. ఏదైనా కావచ్చు అది. ఏ మతానికి సంబంధించిన దైనా కావచ్చు, ఏ జాతికి సంబంధించినదైనా కావచ్చు.

- ఎవడూ కూడా వాడు చెప్తోన్న ఆ మంచి మాటలను మాత్రం ఆచరణలో పెట్టలేదు. అదే కలియుగం అంటే. అంతకంటే ఇంకేం లేదు.

ఎవడూ కూడా వాడు చెప్తోన్న మాటలను మాత్రం ఆచరణలో పెట్టలేదు. అదే కలియుగం అంటే.

నీకు తెలుసు అది మంచిదని. అనుమానం ఏమీ లేదు. లేకపోతే ఇక్కడకు వచ్చి కూర్చుని ఉండేవాళ్ళం కాదుకదా. కాని ఆచరణ?

- ఆ ఆచరణ లోపంగా ఉంది కనుక, ఆ ఆచరణ సవరించుకోవటానికి కావలసినటువంటి ధైర్యానికి నేను ఈ మాటలు చెప్తున్నాను.

మీకే కాదు ఈ అనుమానం వచ్చింది, అర్జునుడికీ వచ్చింది ఎలా అయిపోతుంది అని. అంటే యోగభ్రష్టుడు రెండు రకాలుగా మళ్ళీ పుట్టవచ్చు అంటాడు. ఒకటి ఏమిటి?

యోగభ్రష్టుడు రెండు రకాలుగా మళ్ళీ పుట్టవచ్చు

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. (భ.గీ. 6-41)

యోగభ్రష్టుడు (మరణానంతరము) పుణ్యాత్ముల లోకములనుపొంది, అట అనేక వత్సరములు నివసించి, తదుపరి పరిశుద్ధులైనట్టి (సదాచారవంతులైన) శ్రీమంతుల యొక్క గృహమందు పుట్టుచున్నాడు.

ఈ యోగము పొందటానికి ప్రయత్నిస్తోన్న మనమందరం కూడా, మనమందరం అంటే మీరు నేను అనే కాదు,

క్రైస్ట్ పేరు మీద తమ జీవితాల్ని నడిపించుకుంటోన్నటువంటి వాళ్ళు, నడిపించుకుంటున్నట్టు నటిస్తున్న వాళ్ళు, ఇద్దరూ సత్ఫలితాల్నే పొందుతారు. మీరు అది గుర్తుంచుకోండి.



ఒకొక్కసారి నటించే వాళ్ళకి ఎక్కువ లాభాలు వచ్చేస్తాయి.

ఒకొక్కసారి నటించే వాళ్ళకి ఎక్కువ లాభాలు వచ్చేస్తాయి

అంచేత ఇక్కడ నేను భగవంతుడు అనేటటువంటి మాట వాడుతోన్నప్పుడు, ఇందాక నేను చెప్పానుకదా, నేను వాడుతోన్నటువంటి మాటలు మీరు కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. నేను భగవంతుడు అనేటటువంటి మాట వాడుతోన్నప్పుడు ఆ మాటకి అర్థం గురువు అని మీరు అర్థం చేసుకోవాలి.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపుడైనటువంటి గురువు, దానినే మనం దత్తాత్రేయుడు అంటాం. ఈ గురుతత్వాన్ని మానవజాతి అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడబోతోంది కనుకే దత్తాత్రేయ అవతారం చాలా ప్రసిద్ధిలోకి వస్తోంది. గత 10, 15 ఏళ్ళ క్రిందట దత్తాత్రేయుడు గురించి ఎక్కువ మందికి తెలియదు. కానీ, ఇప్పుడు? దత్తాత్రేయ అవతారాలుగా 5 అవతారాలు ముఖ్యంగా, తెలుసుకదా ఎవరెవరో ఆ ఐదు అవతారాలు,

గురుతత్వాన్ని మానవజాతి అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడబోతోంది

ఒకటి - అక్కల్‌కోట మహరాజ్,
రెండు - శిరిడీసాయి,
మూడు - మాణిక్య ప్రభువు,
నాలుగు - శ్రీపాద శ్రీవల్లభుడు,
ఐదు - నృశింహ సరస్వతీస్వామి.

ఈ అయిదు దత్తాత్రేయ అవతారాలుగా చాలా ప్రసిద్ధికెక్కాయి.

గురువుల చరిత్రలు కూడా మీ బాధల్ని తొలిగిస్తున్నాయి

తమాషా ఏమిటంటే, వారి చరిత్రలు మీ బాధల్ని తొలిగిస్తున్నాయి. ఈ ఐదుగురు గురువులలో మీరు ఏ గురువు యొక్క చరిత్రను పారాయణ చేసినా, మాకు కష్టాలు పోయాయి, మేము చాలా సవ్యమైనటువంటి మార్గంలో ఉండగలుగుతున్నాము అని అనేక నిదర్శనాలు ఉన్నాయి. లక్షలు పైగా నిదర్శనాలు ఉన్నాయి.



***కానీ మన జీవితం ఎంత తమాషాగా ఉంది అంటే,***

ఇన్ని నిదర్శనాలు ఉన్నా కూడా ఇంకా నిదర్శనాలు కావాలి అంటారు. ఇంక దానికి ఎవడేం చేస్తాడు? ఎవడూ ఏం చేయలేడు దానికి.

***ఇక్కడ మీరు అవగాహన చేసుకోవలసినటువంటి విషయం ఏమిటంటే,***

కేవలం అది ఒక మానసిక విక్షిప్తత మాత్రమే. మనం మానసిక రోగగ్రస్తులం. ఇంతగా చెప్పబడినా, ఇన్ని రకాలుగా మీకు దాని యొక్క గొప్పతనం అర్థమయినా కూడా దానిని తప్ప మిగతావి పట్టుకుంటాం అంటాం.

ఇన్ని నిదర్శనాలు ఉన్నా కూడా ఇంకా నిదర్శనాలు కావాలి అంటారు

***ఏమిటి పట్టుకుంటాం అంటాం,***

భౌతిక జీవితంలో మీకు రకరకాల బాధలు ఉండవచ్చు. ఆ బాధలు తీర్చటానికి ఆ గురువుల్ని పట్టుకుంటాం తప్ప,

అసలు నువ్వు తప్ప నాకు ఇంక ఎవ్వరూ అక్కర్లేదు అనే మాట అనం.

ఆయన్నే మనం పట్టేసుకుంటే మీకు అసలు ఎప్పుడూ కష్టాలు రావుగా! ఉహూ!

ఆయన్నే మనం పట్టేసుకుంటే మీకు అసలు ఎప్పుడూ కష్టాలు రావుగా!

ఆ మానసిక స్థితి సవరించుకోమని నేను చెప్తున్నాను ఇక్కడ.

***ఏం చెప్తున్నాను నేను?***

మొదటిది, కొంచెమయినా మంచి పని చేస్తే, దానికి ఎప్పుడూ చెడు ఫలితాలు రావు.

***రెండవది ఏం చెప్పాను?***

శ్రీ భగవంతుడి గురించి, దేవతలు గురించి మీరు పెద్దగా వెంపర్లాడక్కర్లేదు. గురుతత్వాన్ని పట్టుకోవటానికి ప్రయత్నం చేయండి.

గురుతత్వాన్నే యోగికులము అంటాడు భగవద్గీతలో

ఈ గురుతత్వాన్నే యోగికులము అంటాడు భగవద్గీతలో.

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్. (భ.గీ. 6-42)

లేక (ఉత్తమ తరగతి యోగియైనచో) జ్ఞానవంతులగు యోగులయొక్క వంశమందే జన్మించుచున్నాడు. ఈ ప్రకారమగు జన్మము లోకమున మహాదుర్లభ మైనది.

✦ కానీ ఆ యోగికులంలోకి అందరూ రాలేరు. కొంత మంది మాత్రమే రాగలుగుతారు. ఎంచేత? ఈ మానసికమైనటువంటి జాఢ్యము.



చాలా విచిత్రమైనటువంటి కన్‌ఫ్యూజన్‌కి మెడికల్ సైన్స్ వస్తోంది ఈనాడు. ఇంకా మీ వరకు అది రాలేదుకాని, అమెరికాలో, అమెరికన్ మెడికల్ జర్నలు, అలాగ రకరకాలైనటువంటి మెడికల్ జర్నల్స్, మెడికల్ రీసెర్చ్ పేపర్సు పబ్లిష్ చేసేవి ఉన్నాయి. అందులో ఈనాడు అమెరికాలో ఉన్నటువంటి వంద రోగాలలో 90 రోగాలు డాక్టర్లు వల్ల వచ్చినవే అని చెప్తున్నారు వాళ్ళు.

వంద రోగాలలో 90 రోగాలు డాక్టర్లు వల్ల వచ్చినవే

**మీకు అర్థమయిందా ఏం చెప్తానో నేను?**

100 రోగాలు ఉంటే, అందులో 90 కేసుల్లో అసలు రోగం లేదు పాపం వాడికి. రోగం ఎందుకు వచ్చింది అంటే, వాడు డాక్టర్ దగ్గరకి వెళ్ళాడు కనుక. పాపం వాడు డాక్టర్ దగ్గరకి వెళ్ళి ఉండకపోతే, వాడికి రోగం వచ్చివుండేది కాదు. దానికి గ్రీక్ భాషలో ఏదో పేరు పెట్టారు. నాకు ఆ పేరు, నోరు అప్పుడూ తిరగలేదు, ఇప్పుడూ గుర్తురావటం లేదు. కానీ భావం మాత్రం అదే.

**మీకు రోగాలు ఎందుకు వచ్చాయి అంటే,**

నువ్వు డాక్టరు దగ్గరికి వెళ్ళావు కనుక.
అది డాక్టర్లూ ఒప్పుకుంటున్నారు ఇప్పుడు.

ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కువగా చెలామణీ అయ్యే 90 శాతం రోగాలు అసలవి రోగాలు కానే కావు

**ఇంకా ఏం చెప్తున్నారు డాక్టర్లు?**

మీకు వచ్చేటటువంటి 90 శాతం రోగాలు ప్రస్తుతం విరివిగా ప్రపంచంలో ఎక్కువగా చెలామణీ అయ్యేటటువంటి రోగాలు గ్యాస్ట్రిక్ ట్రబుల్, పెరాలసిస్, రుమాటిక్ పెయిన్స్, బి.పీ., డయాబెటిస్,

**ఇవేవీ రోగాలు కానే కావు.**

మనస్సులో ఉన్న దోషం వల్ల వచ్చిన రోగాలవి

డాక్టర్లని అడగండి, వాడు కాస్త మీకు సన్నిహితంగా ఉండే డాక్టరయితే వాడు ఇదే చెప్తాడు. ఇవి రోగాలు కాదు.

**మరి ఈ రోగాలు ఎందుకు వచ్చాయి?**

మీ మనస్సులో ఉన్నటువంటి దోషం వల్ల. మీ ఆలోచనా విధానంలో ఉన్నటువంటి తప్పుడు విధానం వల్ల. దానికే మనం పెట్టుకున్నటువంటి పేరు ఏమిటంటే, స్ట్రెస్, స్ట్రెయిను.

**రోగాలకు కారణం అపసవ్య ఆలోచనా విధానం**



"స్ట్రెస్ వల్ల వస్తోందండి బి.పి.,
స్ట్రెయిన్ వల్ల వస్తోందండి బి.పి."

ఎవరు పడమన్నారు నిన్ను స్ట్రెస్, స్ట్రెయినుకి?

**పడకుండా ఎలా ఉండాలి?**

అది డాక్టర్లు చెప్పలేరు.

కానీ యోగులు చెప్పగలరు మీకు.

యోగవిద్య రాబోయే రోజుల్లో మెడిసిన్‌లో ఒక అద్భుతమైన మార్పు తీసుకురాబోతోంది

♣ యోగవిద్య ఆ విధంగా రాబోయే రోజుల్లో మెడిసిన్‌లో ఒక అద్భుతమైన మార్పు తీసుకురాబోతోంది.

అది మీ వల్లనే కావచ్చు.

**ఎంచేతంటే,**

దానికి మెడికల్ నాలెడ్జ్ అక్కర్లేదు మీకు.

**ఎంచేతంటే,**

అక్కడ రోగం ఉంటేకదా నువ్వు నయం చేయటానికి.

రోగం ఉంటేకదా అక్కడ నువ్వు నయం చేయటానికి.

**నువ్వు ఏం చెప్పగలగాలి వాళ్ళకి,**

నీకు రోగం లేదు.

నీకు రోగం లేదు అని చెప్పడు, నీకు డయాబెటిస్ ఉంది అంటాడు డాక్టరు. అంతే వీడు అవుట్.

**నేను ఎన్నో కుటుంబాల్లో చూశాను,**

నీకు రోగం లేదు అని చెప్పగలిగితే చాలు, ఆ రోగం పోతుంది

"మాస్టారు, మాకూ డయాబెటిస్ వచ్చేసింది" అని ఎంత నీరసంతో చెప్తారో వాళ్ళు. వాళ్ళ మొహాలు చూస్తూవుంటే ప్రేతకళ కన్పిస్తుంది నాకు. వాళ్ళ మొహాలు చూస్తే అప్పుడే నాకు అర్ధమయిపోతుంది.

**అప్పుడు నేను అనుకుంటాను,**

నేను పిచ్చివాడ్ని అసలు, ఇన్నేళ్ళ బట్టి నాకు డయాబెటిస్ ఉంది, నేను బాధపడటం లేదు, బాధపడాలి కాబోలు అని. మళ్ళా నాకు గురువులు గుర్తొచ్చి, ఓహో లేదు అనుకుంటాను.

**వైద్యవిధానంలో యోగవిద్య తీసుకురాబోయే మార్పు**



ఏం చెప్తున్నానో చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకోండి. మీరు అవగాహన చేసుకోకుండా మళ్ళీ మీరు మీ పాత ఆలోచనా పద్ధతుల్లోనే వెళ్లిపోతే ఇదంతా వేస్ట్ అవుతుంది.

శ్రీ పాత ఆలోచనా పద్ధతుల్లోకి వెళ్ళకండి.

పాత ఆలోచనా పద్ధతుల్లోకి వెళ్లకండి.

కచ్చితంగా ఇప్పుడు మీకు నేర్పబోయేటటువంటి ఈ విద్య,

మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిం
యత్కృపా తమహం వందే పరమానంద మాధవం

కుంటి వాళ్ళు నడవటం మొదలెట్టేస్తారు.
గుడ్డివాళ్ళకి చూపు వచ్చేస్తుంది.

గ్యారంటీగా వస్తుంది.

*ఎప్పుడు?*

తక్షణమే. మళ్ళా ఎప్పుడో కాదు.

***మరి ఇలా చేసిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా ఈ కాలంలో?***

చాలా మంది ఉన్నారు. అమెరికాలోనే ఉన్నారు. ఇండియాలో సరే మన గురువులు అందరూ అలాగ చేసిన వాళ్ళేగా! రకరకాలైనటువంటి రోగుల్ని తక్షణమే క్యూర్ చేసేసే వాళ్ళు చాలా మంది ఉన్నారు. అంచేత ఇండియన్ ఎగ్జాంపుల్స్ నేను ఇవ్వదల్చుకోవక్కర్లేదు. మన గురు పరంపర అంతా అలా చేసినటువంటి వాళ్ళే. కానీ అమెరికాలో ఈ విద్యను, అంటే ఏమిటి?

రోగుల్ని తక్షణమే క్యూర్ చేసేసే వాళ్ళు ఈ కాలంలో చాలా మంది అమెరికాలోనే ఉన్నారు

✦ మానసికస్థితి మార్చుకుంటే రోగాలు పోతాయి, భౌతిక పరిస్థితులు మారతాయి అనేటటువంటి విద్యను ప్రవేశపెట్టినటువంటి ఒక వ్యక్తిని వెబ్ సైట్‌లో నేను రీసెంట్‌గా చూశాను. అతని గురించి ఉంది.

వెబ్‌సైట్‌లో ఏవేవో వెతుకుతారు తప్ప, ఇలాంటివి ఎవరూ చదవరు.

P.P. QUIMBY, అతని పేరు.

మానసికస్థితి మార్చుకుంటే రోగాలు పోతాయి అనే విద్యను ప్రవేశపెట్టిన వ్యక్తులకు ఉదాహరణ P.P. QUIMBY.

ఇలాంటి హాల్స్ నాలుగు ఉన్నాయట ఆయన దగ్గర. కుంటివాళ్ళు ఊతకర్రల మీద ఆయన దగ్గరకి వచ్చి, ఊతకర్రలు అక్కడ వదిలేసి నడుచుకుంటూ వెళ్ళిపోయారు. ఇలాంటివి నాలుగు హాల్సు నిండిపోయాయి.

**కుంటివాళ్ళను నడిపించే విద్య ఇది**



❀ 20,000 మందిని ఆయన ట్రీట్ చేశాడు.

కానీ, డాక్టర్లు ఎవరికీ అది పట్టలేదు. చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు ఇంకా మూర్ఖులు. ఆ డాక్టర్ని నమ్ముకుంటారు తప్ప, ఈ యోగుల్ని నమ్మరు.

ఆ మూర్ఖత్వానికి ఎవడేం చేస్తాడు? అది మీ మూర్ఖత్వం, దానికి ఎవడూ ఏం చేయలేడు.

20,000 మందిని ట్రీట్ చేసిన యోగి ఎదురుగా ఉన్నా డాక్టర్లని నమ్ము కుంటారు తప్ప, ఈ యోగుల్ని నమ్మరు

మీకు కోపం వచ్చినా కచ్చితంగా మీరు మూర్ఖులే.

**ఎంచేతంటే,**

అసలు కుంటివాడు నడవగలడు, గ్రుడ్డివాడికి చూపొస్తుంది అని ఈ కాలంలో ఉన్నటువంటి వ్యక్తులే ప్రూవ్ చేస్తే, పోనీ భారతదేశంలో అను కుంటే, మనం భారతదేశీయుల్ని నమ్మంకదా! వివేకానందని కూడా ఎప్పుడు నమ్మాం మనం? విదేశీయులు ఎవడైనా చెప్తే, తెల్లతోలు ఉన్నవాడు ఎవడైనా చెప్తే వింటాం. మరి ఆ తెల్లతోలువాడే చెప్పాడిది. చేసి చూపించాడు ఆయన, 20,000 మందిని ట్రీట్ చేశాడు.

ఈ సైన్స్ నేర్చుకోవటానికి నాకు 20 ఏళ్ళు పట్టింది అన్నాడాయన

**కానీ, ఒకటే చెప్పాడు,**

ఈ సైన్స్ నేర్చుకోవటానికి నాకు 20 ఏళ్ళు పట్టింది అన్నాడు, తన జీవిత ఆత్మకథ వ్రాస్తు.

**ఎంచేత,**

❀ మీ నమ్మకాలను వదులుకోవటానికి టైమ్ పడుతుంది. వచ్చిన పెద్ద గొడవ అది. మీ నమ్మకాలు ఉన్నాయే, అవి అంత తొందరగా వదులు కోలేరు మీరు. వదులుకోగలిగితే తక్షణం మారిపోతారు.

నువ్వు బాధపడకు, నువ్వు కరెక్ట్‌గా ఉన్నావు కదా అనేవాడు, కరెక్ట్ అయిపోయేవాడు

అతని ట్రీట్‌మెంట్ విధానంలో మందు ఇచ్చేవాడు కాదు, చేత్తో ముట్టుకుని నేను ఆశీర్వదిస్తున్నాను అనేవాడు కాదు, ఏమీ కాదు.

**వాళ్ళ దగ్గర కూర్చుని,**

"నువ్వు ఇలా బాధపడుతున్నావా, తప్పు కదయ్యా! నువ్వు బాధ పడాల్సిన అవసరం ఏముంది? నువ్వు బాధపడకు, నువ్వు కరెక్ట్‌గా ఉన్నావు కదా!" అనేవాడు, కరెక్ట్ అయిపోయేవాడు.

## P.P. QUIMBY రోగుల్ని నయం చేసే విధానం



✱ లలితా సహస్రనామంలో ఈ విద్య అంతా చాలా విపులంగా చెప్పబడి వుంది. మృత్యువుని దాటేటటువంటి ఈ విద్య పూర్ణిమనాడు మాత్రమే మీరు నేర్చుకోగలరు. మిగతా రోజులలో జరగదది.

శుక్రవారం ఒకటి, పూర్ణిమ ఒకటి, మీరు పుట్టిన జన్మ నక్షత్రం ఒకటి, మీ భార్య నక్షత్రం ఒకటి, మీ పెద్ద కొడుకు నక్షత్రం ఒకటి. పెద్ద కొడుకుకాని, పెద్దవాళ్ళు, అమ్మాయికాని, అబ్బాయికాని. ఇవి చాలా ముఖ్యమైనటువంటి రోజులు మీకు. అది గుర్తుంచుకోండి.

మృత్యువుని దాటించే ఈ విద్య పూర్ణిమనాడు మాత్రమే మీరు నేర్చుకోగలరు

- పూర్ణిమ
- శుక్రవారము
- మూడు నక్షత్రాలు - మీ జన్మ నక్షత్రము
- మీ భర్త యొక్క నక్షత్రము లేకపోతే భార్య యొక్క నక్షత్రము
- పెద్ద పిల్లవాడి (అమ్మాయికాని, అబ్బాయికాని) నక్షత్రము.

**పంచమి పంచభూతేశీ పంచసంఖ్యోపచారిణీ.**

✱ నెలలో ఈ 5 రోజులు మీరు చాలా బాగా కాన్సన్‌ట్రేటెడ్‌గా ఈ సాధన చేసుకోగలిగితే, ఇవాళ నేను చెప్పబోయే సాధనతో నెక్స్‌ట్ ఇయర్‌కే మీరు ఎంతో మంది రోగగ్రస్థుల్ని నయం చేయగలుగుతారు.

శుక్రవారం, పూర్ణిమ, జన్మ నక్షత్రం, భార్య నక్షత్రం, పెద్ద కొడుకు నక్షత్రం, ఈ 5 రోజులు ముఖ్యమైనవి

మీ రోగాలు, సరే ఎలాగూ పోతాయి. నేచురల్లీ. మీదే కాదు, మిగతా వాళ్ళవి కూడా. రోగం అంటే, భౌతిక శరీరం యొక్క రోగమే కాదు. మానసిక మైనటువంటి ఉద్వేగము, కుటుంబంలో ఉన్నటువంటి అశాంతి, అది కూడా రోగమేగా! ఆ రోగాలు పోతాయి.

✪ కానీ ఆ రోగాలు అన్నిటికీ పోవటానికి కావలసినటువంటి మెయిన్ ఆధారము ఏమిటీ అంటే,

**మీ మీద మీకు నమ్మకం.**

ఆ రోగాలు అన్నీ పోవటానికి కావలసిన మెయిన్ ఆధారము ఏమిటంటే, మీ మీద మీకు నమ్మకం

"నేను ఈ కార్యక్రమాన్ని ఒక సంవత్సరం పాటు కచ్చితంగా చేసుకో గలుగుతాను!"

శ్రీ వదలకూడదు ఎప్పుడు, ఏ రోజూ కూడా. నిత్యకర్మలాగ జరగాలి.



***నిత్యకర్మ అంటే ఏమిటి,***

పళ్ళు ఎలాగయితే రోజూ తోముకుంటామో, స్నానం రోజూ ఎలాగ చేస్తామో, అలాగే, ఇవాళ మనం చేసుకోబోయే, అర్థం చేసుకోబోయేటటువంటి సాధనని కూడా మనం అలాగే రోజూ చేసుకుంటే ఆ ఫలితాలు వస్తాయితప్ప, పూర్ణిమనాడు మేము వచ్చేశాం కదా మాస్టారు, మరి మాకు వస్తుందా అంటే,

మీకు బీజం వచ్చింది,
విత్తనం నాటారు మీరు

మీకు బీజం వచ్చింది,
విత్తనం నాటారు మీరు.

విత్తనం నాటినంత మాత్రాన చెట్టు అవుతుంది అనేది ఎప్పుడూ గ్యారంటీ ఇవ్వలేడు, ఎవ్వడూ గ్యారంటీ ఇవ్వలేడు, ఏ అగ్రికల్చరలిస్టూ కూడా.

***విత్తనము మొలకెత్తాలి అంటే మొదటి కండిషను ఏమిటంటే,***

విత్తనం మంచిదయి ఉండాలి.

అందులో మనకేం డౌట్ లేదు.

అనాదిగా,
యుగయుగాలుగా,
కల్పకల్పాంతాలుగా వస్తోన్న
విత్తనం ఇది

అనాదిగా, యుగయుగాలుగా,
కల్పకల్పాంతాలుగా వస్తోన్నటువంటి విత్తనం కనుక
ఈ సీడ్ మీద మనకి డౌటేం లేదు. మంచి సీడే.

***ఎక్కడ డౌటు ఉంటుంది అంటే,***

ఎక్కడ నాటుకుంటున్నాం మనం?

చరిత్ర హీనులయినటువంటి, చరిత్ర హీనత్వం అంటే ఏమిటి?

అనుకున్నది చేయలేకపోవటం కంటే
పెద్ద చరిత్రహీనత ఏం లేదు. అది గుర్తుంచుకోండి.

అనుకున్నది
చేయలేకపోవటం
కంటే పెద్ద చరిత్రహీనత
ఇంకేం లేదు

- ⇨ కేరెక్టర్‌లెస్‌నెస్ అంటే మీరు ఏదేదో పెద్ద పెద్దవి ఊహించుకోకండి. నా దగ్గర చాలా చిన్న చిన్నవే ఉంటాయి, ఆ చిన్న చిన్నవే మీరు వినండి, చిన్న చిన్నవే ఆచరణలో పెట్టుకోండి.
- ➡ మీరు చెప్పింది చెప్పినట్టు చేయలేకపోతే మీరు చరిత్రహీనులే. ఆ విధంగా అందరం చరిత్ర హీనులమే.

పెద్ద చరిత్ర హీనులు ఎవరూ అంటే పొలిటీషియన్స్. వాళ్ళు చెప్పింది

***యుగయుగాలుగా వస్తోన్న విత్తనం ఇది, క్షేత్రమే పరిష్కరింపబడాలి***

ఎప్పుడూ చెయ్యరు. ఆ యాంగిల్లో. అంతే తప్ప నేను మీరు అనుకునే కేరెక్టర్ గురించి మాట్లాడటం లేదు. నేను ఎప్పుడయితే చరిత్ర హీనత అంటానో, దాని అర్థం నా ఉద్దేశ్యం ఏమిటీ అంటే,

మీరు మీరిచ్చినటువంటి మాటను నిలబెట్టుకోలేకపోతున్నారు.



మీరు మీరిచ్చినటువంటి మాటను నిలబెట్టుకోలేక పోతున్నారు

**ఇంతా చేస్తే మీరు రోజుకి ఎంత కష్టపడాలి?**

రోజుకి ఒక అరగంట కష్టపడాలి.

అంటే, మీరు ఎంత బిజీయో నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఇంత బిజీ ప్యూపుల్, గురువులు మీద అనుగ్రహం చేయటానికి మీరు రాగలిగారు ఇక్కడికి. లేకపోతే రోజుకి అరగంట టైమ్ ఇవ్వలేరుగా మీరు. ఎలా ఇస్తారు?

"మాకు చాలా బిజీ అండి!"

- నేనేం చేయలేను దానికి. మీరు అది గుర్తుంచుకోండి. అందుకే గురువు ఏదో చేసేస్తాడు అని మాత్రం మీరు నమ్మవద్దు. చేయలేడు.

గురువు ఏదో చేసేస్తాడు అని మాత్రం మీరు నమ్మవద్దు. చేయలేడు

**అర్జునుడికి కూడా శ్రీకృష్ణుడు చెప్పింది ఏమిటంటే,**

బాబూ, నేను చెప్పవలసింది చెప్పాను. యథేచ్ఛసి తథా కురు. నీకు ఏది ఇష్టమయితే అలా చేసుకో. ఇష్టమయితే చెయ్, లేకపోతే మానేయ్. చేస్తాను అన్నాక మాత్రం చెయ్యాలి మీరు.

**చెయ్యకపోతే ఏమవుతుంది?**

ఏమవదు.

నిన్న ఎవరో గాయత్రీ అభియాన్ సాధన చేయటానికి వస్తే, మా స్నేహితులు కొంత మంది వచ్చి,

ఇష్టమయితే చెయ్, లేకపోతే మానేయ్

"మాస్టారు, మధ్యలో మేం మానేస్తే ఏమవుతుంది?" అన్నారు.

మానెయ్యండి అన్నాను.

"అసలయితే చెయ్యటం ఎందుకు?" అన్నాడు.

మానెయ్యండి అన్నాను.

అర్థమయిందా? మధ్యలో మానేస్తాము అని అప్పుడే, ఆల్రెడీ దే హేవ్ కమ్ టూ ఏ కన్ఫ్యూజన్. ఎలాగూ మానేస్తావు నువ్వు. అసలా అనుమానం



ఎందుకొచ్చింది? మాస్టారు మేం భోజనం మానేస్తే అని ఒకళ్ళు అడగలేదు, ఒక్కసారి కూడా. వాడు భయపడతాడు కూడా భోజనం మానెయ్యమంటారేమో మాస్టారు అని. అసలా మాటే ఎత్తరు ఎవ్వరూ. ఇన్ని సాధనా కేంప్స్‌లో ఆహారం గురించి ఒక్కడూ కూడా ఎప్పుడూ నన్ను అడగలేదు. ఎందుకు? మానెయ్యమంటారేమో!

గురువులు కేవలము మీ మనస్సులో ఈ విద్య మీద విశ్వాసాన్ని కలగజేయటానికి ప్రయత్నం చేస్తారు

* దానికేం చేయలేను. మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. గురువులు కేవలము మీ మనస్సులో ఈ విద్య మీద విశ్వాసాన్ని కలగజేయటానికి ప్రయత్నం చేస్తారు.

**ఇప్పుడు నా మాటలు ఏం చేయటానికి ట్రై చేస్తున్నాయి?**

ఇది చాలా మంచిది,

ఇది మీరు చేసుకుంటే మీకు చాలా లాభాలు వస్తాయి!

ఇది నేను కాదు చెప్పేది, యుగయుగాలుగా చాలా మంది చెప్తూ వస్తున్నారు. అంతేకదా నేను చెప్పేది.

గురువు చేసి చూపించగలడు. తరవాత అంతా మీరు చేసుకోవలసిందే

* అంతే చేయగలడు గురువు. ఇంకాస్త దమ్మున్న గురువు అయితే తను చేసి చూపించగలడు. అంతకంటే ఏం చేయలేడు.

దాని తరవాత అంతా మీరు చేసుకోవలసిందే.

ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో, ఈ ఆధారంలో, మనము సాధనాత్మకమైన దానికి వద్దాం. కానీ ఎక్కడికి మీరు వెళతారో నేను చెప్పానుకదా,

ఇందులో తీవ్రమైన కృషి చేస్తే ఫలానావాళ్ళని రక్షించానని మీరే చెప్తారు. అసంభవం ఏం కాదది

* నిజంగా దమ్ము ఉండి, మీరు చాలా తీవ్రమైనటువంటి కృషి చేస్తే, కచ్చితంగా రాబోయే జూన్ పౌర్ణమి నాటికి మీరే చెప్తారు,

ఫలానా వాడ్ని నేను మృత్యుముఖంలోంచి బయటకి తీసుకొచ్చేశానండి,
ఫలానా కుంటివాడికి నడక నేర్పించానండి,
ఫలానావాడు ఎవడో చచ్చిపోతూవుంటే రక్షించానండి అని మీరే చెప్తారు.

అసంభవం ఏం కాదది.

చెప్పానుకదా, ఇటీజ్ ఏ సైన్స్.

బ్రెయిన్ సర్జను నేను ఆపరేషను చేసి స్ట్రోక్ వచ్చిన వాడిని నడిపిస్తాను అన్నాడనుకో, నడిపించగలడుకదా!

**గురువు విశ్వాసాన్ని కలగజేయగలడు, తరవాత మనం చేసుకోవలసిందే**



⇨ నెక్స్ట్ పూర్ణిమనాటికి అలా అనగలిగేటటువంటి వ్యక్తులు మీలో ఎవరైనా ఉంటే, ఇప్పుడే మీరు దానికి రెడీ అయిపోండి.

➡ కష్టమేమీ ఉండదు. కేవలము మీ మానసికస్థితి మార్చుకోవటమే. అంతే. మీ ఆలోచనా విధానం మార్చుకోవటమే.

ఒక చదువురాని వాడు ఉన్నాడు. ఒక ఇంజనీర్ ఉన్నాడు. ఒక డాక్టరు ఉన్నాడు. ఈ ముగ్గుర్లో మీరు చూశారా ఎవర్నైనా? చదువురానివాడిని ఒకడ్ని చూడాలి మీరు, ఇంకా ఎవర్ని చూడాలి? డాక్టరు, ఒక ఇంజనీరు.

చదువురాని వాడికి ఏ ఆలోచనా విధానం లేదు.

***ఏమిటి తేడా ముగ్గురిలో?***

చదువురాని వాడికి ఏ ఆలోచనా విధానం లేదు.

ఇంజనీర్‌కి? ఇంజనీర్‌లాగ ఆలోచించే విధానం నేర్చుకుంటాడు.

డాక్టరు, డాక్టరులాగ ఆలోచించే విధానం నేర్చుకుంటాడు. అంతేనా?

- డాక్టరులాగ ఆలోచిస్తున్నాడు కనుక డాక్టరు రోగాల్ని నయం చేస్తున్నాడు.
- ఇంజనీరులాగ ఆలోచిస్తున్నాడు కనుక ఇంజనీరు బిల్డింగ్సు కట్టగలుగుతున్నాడు, లేకపోతే వాడు ఏ ఇంజనీరింగ్ దాంట్లో నిష్ణాతుడో, ఆ పని చేయగలుగుతున్నాడు.
- చదువురాని వాడు ఏ విధంగానూ ఆలోచించటం నేర్చుకోలేదు కనుక ఏమీ చేయలేకపోతున్నాడు.

ఇంజనీర్ ఇంజనీర్‌లాగ ఆలోచించే విధానం నేర్చుకుంటాడు

***అంచేత ఇంజనీర్ ఇంజనీర్‌లాగ ఉండటానికి కారణం ఏమిటి?***

వాడి ఆలోచనా విధానం.

***డాక్టరు డాక్టరులాగ ఎలాగయ్యాడు?***

వాడి ఆలోచనా విధానం.

డాక్టరు, డాక్టరులాగ ఆలోచించే విధానం నేర్చుకుంటాడు

***మరి ఈ ఆలోచనా విధానానికి వాడికి ఎంత టైమ్ పట్టింది?***

ఒక ఇరవై ఏళ్ళు పట్టిందికదా డాక్టరవ్వాలి అంటే.

ఆ 20 ఏళ్ళలో డాక్టరవటానికి ఇంట్లో ఎంత మంది ఎన్ని రకాలైనటువంటి త్యాగాలు చేస్తారు? చదివించటానికికాని, దానికి కాని, రకరకాల బాధలు పడతారుకదా!

***సాధకుడు, యోగిలాగ ఆలోచించే విధానం నేర్చుకుంటాడు***



♣ మరి చనిపోయేవాడ్ని బ్రతికించేటటువంటి ఈ అమృతత్వ విద్య నేర్చుకోవటానికి మీరు ఏమీ టైమ్ ఇవ్వకుండా ఎలా వస్తుంది?

దానికి ఒక విశేషమైనటువంటి ఆలోచనా విధానం ఉన్నది. ఆ ఆలోచనా విధానం మీకు రాకుండా ఈ అమృతత్వ విద్యతో ఎలాగ చేయగలరు మీరు? చేయలేరు. అది నేర్చుకోవాలి మీరు.

చనిపోయేవాడ్ని బ్రతికించే అమృతత్వ విద్య నేర్చుకోవటానికి మీరు ఏమీ టైమ్ ఇవ్వకుండా ఎలా వస్తుంది?

***కానీ నా నమ్మకం ఏమిటీ అంటే, నా అనుభవం ఏమిటీ అంటే,***

ఈనాడు ప్రపంచంలో ఐదుగురులో ముగ్గురు
ఈ అమృతత్వ విద్యను నేర్చుకునే స్థాయిలో ఉన్నారు.

కేవలము వాళ్ళకి ఆ డైరెక్షన్‌లో మార్గదర్శనం ఇచ్చేటటువంటి వాళ్ళు లేరు. ఉన్నా వాళ్ళ తల్లితండ్రులు వాళ్ళని ఆ దారిలో వెళ్ళనివ్వటం లేదు.

***వాళ్ళకి తల్లితండ్రులు ఏం నేర్పుతున్నారు అంటే,***

మీరు చచ్చిపోండి అని నేర్పుతున్నారు. ఆత్మహత్యకి ఈ కాలపు తల్లితండ్రులు పిల్లల్ని ప్రేరేపిస్తున్నారు. పేపర్ చూస్తే మీకు తెలుస్తుంది, నాకు వచ్చేటటువంటి ఉత్తరాలు చూస్తే నాకు తెలుస్తుంది.

అదా నేర్పాల్సింది? ఇంతోటి ఆ చదువు రాకపోతే ఎంత, వస్తే ఎంత?

ఎమ్‌సెట్‌లో సీటు రాలేదట, చచ్చిపోతారు. పరీక్ష ఫెయిలయితే చచ్చిపోవాలనా తల్లితండ్రులుగా మీరు నేర్పటం?

*అదా నేర్పాల్సింది?*
*ఇంతోటి ఆ చదువు రాకపోతే ఎంత, వస్తే ఎంత?*

***ఈ అమృతత్వవిద్య నేర్చుకుంటే ఏం చేయవచ్చని చెప్తున్నాను నేను?***

♠ మీకు దమ్ము ఉంటే చనిపోయేవాళ్ళని మీరు బ్రతికించవచ్చు.

మీకు దమ్ము ఉంటే చనిపోయేవాళ్ళని మీరు బ్రతికించవచ్చు

ఒక శిరిడీసాయియే కాదు, ఒక సత్యసాయియే కాదు, ఒక శ్రీరామశర్మ ఆచార్యయేకాదు, మీరు కూడా ఆ పని చేయగలరు.

❁ పూర్ణిమనాడు చేసేటటువంటి లలితా ఉపాసన మృత్యువును దాటిస్తుంది. అందుకోసం పూర్ణిమా మెడిటేషన్స్‌కి అంత ప్రాముఖ్యత.

మృత్యువుకంటే గొప్పదైన, భయకరమైనటువంటి బాధ మనకి లేదు కదా! ఎవడికీ చావాలని ఉండదు.

*ప్రపంచంలో ఐదుగురులో ముగ్గురు ఈ అమృతత్వ విద్యను నేర్చుకునే స్థాయిలో ఉన్నారు*



- అంత వరకు మీరు రాలేకపోతే సీరియస్ కేసెస్, కేన్సరు, ఎయిడ్స్, ఎయిక్స్, పెరాలసిస్, అవి నయం చేయండి.
- "అదీ మేం చేయలేము!" కనీసము మీరు, మీ కుటుంబము సుఖంగా, హాయిగా, ఐశ్వర్యంతో తులతూగుతూ ఉండండి.

ఇవి 3 లక్ష్యాలు. మొదటి లక్ష్యంలో క్రిందవి రెండూ కలిసిపోతాయి.

మృత్యువుని దాటించేయగలిగేటటువంటి వ్యక్తి ఎలాగూ ఐశ్వర్యంతో తులతూగుతాడు. లేదూ, కేన్సర్‌లాంటి దీర్ఘరోగాలు నయం చేసేయగలిగే వాడు కూడా ఎలాగూ ఐశ్వర్యంతో తులతూగుతాడు. "మేం అంత చేయ లేం మాస్టారు!" పోనీలే, మీరు మీ కుటుంబం సుఖంగా, ఐశ్వర్యంగా ఉండండి.

కనీసము మీరు, మీ కుటుంబము సుఖంగా, హాయిగా, ఐశ్వర్యంతో తులతూగుతూ ఉండండి

శ్రీ కానీ ఈ మూడూ మీకు కావాలి అని ఉంటే, రోజుకి అరగంట మాత్రం మీరు ప్రతీ రోజు నియమం తప్పకుండా దీనికి ఇవ్వాల్సిందే.

ఒక్కరోజు కూడా నాగా ఇవ్వటానికి వీలులేదు.

"మాకంత టైమ్ లేదు మాస్టారు!"

మీ మానసిక బలహీనత, మీ మూర్ఖత్వం మీకు అర్థమవుతోందికదా!

ఈ మూడూ మీకు కావాలి అని ఉంటే, రోజుకి అరగంట మాత్రం మీరు ప్రతీ రోజు దీనికి ఇవ్వాల్సిందే.

దీనికి ఎవడేం చేస్తాడు?
మీకు టైమ్ లేకపోతే నేనేం చేస్తాను?
ఎవ్వడూ ఏం చేయలేడు.

మీ బదులు నేను జీవించలేను. మీ బదులు మీ హోమ్ వర్క్ నేను చేసి పెట్టలేను. ఒకవేళ హోమ్ వర్క్ చేసి పెట్టినా, నాకు వస్తుంది తప్ప ఆ సబ్జెక్ట్, మీకు రాదు. అంతేకదా! మీ హోమ్ వర్క్ నేను చేస్తే నాకే లాభం, మీకు లాభం ఉండదు, వచ్చిన గొడవ అది. ఈ బ్యాక్‌గ్రౌండ్‌తో పూర్ణిమా మెడిటేషన్స్‌లోకి ప్రవేశిద్దాం మనం. చెప్పిన పాయింట్స్ అర్థమయ్యాయి కదా! చెప్పటం చాలా విశదంగా చెప్పినా నేను చెప్పినవి చాలా సింపుల్ పాయింట్స్.

మీ మానసిక బలహీనత, మీ మూర్ఖత్వం మీకు అర్థమవుతోందికదా!

**నంబర్ వన్ ఏం చెప్తాను,**

మంచి పని ఇవాళయినా చేయండి మీరు. సంవత్సరం అంతా చేయలేం కనుక మానేస్తాం అనొద్దు.

**3 లక్ష్యాలు - మృత్యువును దాటించటం, దీర్ఘరోగాల నివారణ, ఐశ్వర్యము**



పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. (భ.గీ. 6-40)

ఓ అర్జునా! అట్టి యోగభ్రష్టునకి లోకమందుగాని, పరలోకమందుగాని వినాశము కలుగనే కలుగదు. నాయనా! మంచికార్యములు చేయువాడెవడును దుర్గతిని పొందడుగదా!

మంచి పని కదా, వీలున్నప్పుడు చేసుకుంటూ ఉండండి.

గురుతత్వాన్ని మించినటువంటి ఆధ్యాత్మిక శక్తి ప్రపంచంలో లేదు

**రెండవది ఏం చెప్పాను?**

గురుతత్వాన్ని మించినటువంటి ఆధ్యాత్మిక శక్తి ప్రపంచంలో లేదు. దాన్నే మనం దత్తాత్రేయ అవతారం అంటాం, యోగికులం అంటాం, యోగులు అంటాం, ఏదని అన్నా దాని అర్థం ఏమిటి? గురుతత్వం చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది.

**మరి గురుతత్వం ఏం చేస్తుంది?**

ఈ అమృతత్వ విద్య నేర్పుతుంది మీకు.

గురువు మానవ మాత్రుడు కాదు

- ❋ గురుతత్వంలో ఒక విచిత్రమైనటువంటి సెంటెన్స్ ఉంది. దేవతలకి కోపం వస్తే, లేకపోతే గ్రహాలకి కోపం వస్తే, గురువు రక్షించగలడు. కానీ గురువుకి కోపం వస్తే? ఎవడూ రక్షించలేడు.
- ❋ గురువు అంటే ఒక మానవమాత్రుడు అనుకోకండి మీరు. గురువు మానవమాత్రుడు కాదు. ఆ గురువు యొక్క నామంలో ఉన్నటువంటి శక్తి, రాముడు కంటే రామనామము గొప్పది. కృష్ణుడు కంటే కృష్ణనామము గొప్పది. హనుమంతుడు, అర్జునుడు అది చేసి చూపించారు.

ఎవరో ఒకరి ద్వారా ఆ గురుతత్వం వస్తుంది

అంచేత వ్యక్తులు గురించి నేను మాట్లాడటం లేదు ఇక్కడ. ఒక వ్యక్తిని మీరు గురువు అనుకోవద్దు.

- ❋ కానీ ఎవడో ఒకడి ద్వారా మీకు రావాలికదా! ఎవడో ఒకడి ద్వారా వస్తుంది.

మా టి.జె.పి.యస్. కాలేజీలో చదువుకున్న వాళ్ళకి నేను కెమిస్ట్రీ లెక్చరర్ని. హిందూ కాలేజీలో చదువుకున్న వాళ్ళు నాకు నమస్కారం పెట్టరు. వాళ్ళకి ఇంకొకడెవడో ఉంటాడు, ఆయన కెమిస్ట్రీ లెక్చరర్. కానీ ఆయన



చెప్పిన కెమిస్ట్రీ, నేను చెప్పిన కెమిస్ట్రీ ఒకటే. ఆ సబ్జెక్ట్‌ని అర్థం చేసుకోండి. అమృతత్వ విద్యని మీరు అర్థం చేసుకోండి.

ఈ అమృతత్వ విద్యను అర్థం చేసుకోవటానికి ఒక 5 నిముషాలు గేప్ ఇస్తాను నేను. కొంతమందికి దాహం వేస్తున్నట్లుంది, మంచి నీళ్ళు అవీ త్రాగిరండి. కరెక్ట్‌గా 10 మినిట్స్ తరవాత మళ్ళీ వచ్చి కూర్చుంటాను. అప్పుడు ఈ యోగవిద్యకు ఆధారమైనటువంటి ఒక శ్లోకం ఉంది.

ఈ ప్రశ్న ఈ రోజు నుంచి ప్రతీరోజు రాత్రి పడుకోబోయే ముందు మీరు వేసుకోవాలి

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిముకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజాదులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?

- ఈ ప్రశ్న ఈ రోజు నుంచి ప్రతీరోజు రాత్రి పడుకోబోయే ముందు మీరు వేసుకోవాలి.

ఈ విధంగా జీవించమని నేను చెప్తున్నానుకదా, ఇంక యుద్ధం మొదలవుతుంది మీలో

ఇది ధృతరాష్ట్రుడు సంజయుడ్ని అడిగిన ప్రశ్న కాదు. మీరు మిమ్మల్ని మీలో ఉన్నటువంటి ఆ గురుచేతనత్వానికి, మీ మనస్సు మారిందికదా! ఈ విధంగా జీవించమని నేను చెప్తున్నానుకదా, ఇంక యుద్ధం మొదలవుతుంది మీలో. ఇది వరకు ఉన్నటువంటి అలవాట్లు, ఇది వరకు ఉన్నటువంటి ఎట్‌సెట్రా ఎట్‌సెట్రా, కిముకుర్వత సంజయ, ఏమి జరిగింది? 10 నిమిషాలు తరవాత ఈ ప్రశ్నని ఎలాగ మనం రాత్రుళ్ళు వేసుకోవాలో చూసుకుందాం.

స్వస్తి.



# అమృతత్వ విద్య - సాధనా విధానం

(14.6.03 రాత్రి ఇచ్చిన ఉపన్యాసము)

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

- మొత్తం యోగవిద్యని ఒక సెంటెన్స్‌లో చెప్పాలి అంటే,

నువ్వు మనస్సు అధీనంలో ఉన్నావా?
లేకపోతే మనస్సు నీ అధీనంలో ఉన్నదా? అన్నది ప్రశ్న.

- నువ్వు మనస్సు యొక్క అధీనంలో ఉన్నావంటే, నువ్వు యోగివి కాలేవు.
- మనస్సు నీ అధీనంలో ఉంటే, నువ్వు కచ్చితంగా యోగివి అవ్వగలవు.

- ఆధ్యాత్మిక జగత్తులో చాలా ప్రముఖమైన నియమం ఏమిటంటే,

ప్రతీ రోజూ ఒకేలాగ జీవించటం.
మీ జీవితము పూర్తిగా ఒక రొటీన్‌లో పడిపోవాలి.

- మూడవది మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే,

ఊపిరి పీల్చుకునే విధానం మీరు పూర్తిగా మార్చుకోవాలి.

- ఇదంతా చేస్తోన్న తరవాత 3 సమూహాలుగా ఏర్పడమన్నాను మిమ్మల్ని.

గాయత్రీ సమూహము, లలితా సమూహము, భాగవత సమూహము అంచేత చెప్పినటువంటి పాయింట్స్ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఇది ఆచరణలోకి రావాలి. విని వెళ్ళిపోతే లాభం ఉండదు.

***కానీ ఇది ఆచరణలోకి వస్తే ఏం వస్తుందని చెప్తాను?***

మాగ్జిమమ్ మీరు మృత్యువుని దాటేయగలరు.
మినిమమ్ మీరు, మీ కుటుంబము సుఖంగా ఉంటారు.

❋✤❋



ఓం ............... ఓం .............. ఓం ..............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

మొత్తము సాయి పేరుతోకాని,
వెంకటేశ్వరస్వామి పేరుతోకాని,
క్రైస్ట్ పేరుతోకాని,
అల్లా పేరుతోకాని,
రకరకాలైనటువంటి సమాధుల పేరుతోకాని,
ఆధ్యాత్మిక విద్య అనే పేరుతోకాని,
యోగవిద్య అనే పేరుతోకాని,
శ్రీవిద్య అనే పేరుతోకాని, మీ ఇష్టం ఎన్ని పేర్లు అయినా పెట్టుకోండి.

అన్ని ధార్మికమైన కార్యక్రమాల్లో మీరు నేర్చుకునే విద్య ఈ ఒక్క ప్రశ్న మీద ఆధారపడి ఉన్నది

దేవాలయాలలో, మసీదుల్లో, చర్చిల్లో, అన్ని ధార్మికమైనటువంటి కార్యక్రమాల్లో మీరు నేర్చుకునేటటువంటి విద్య ఈ ఒక్క ప్రశ్న మీద ఆధారపడి ఉన్నది. ఆ ఒక్క ప్రశ్నే భగవద్గీతకి నాంది అయింది.

ఆ ఒక్క ప్రశ్నే భగవద్గీతకి నాంది అయింది

**ఏమిటి ఆ శ్లోకం మనం చెప్పుకున్నది,**

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజాదులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?



ఈ శ్లోకానికి మీరు ప్రతీ రోజు రాత్రి జవాబు ఇచ్చుకోవాలి. ఆ జవాబు ఇచ్చుకోవటానికి ముందు కొంచెం సైంటిఫిక్‌గా దీనిని అవగాహన చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాం.

***సైంటిఫిక్ అనేటటువంటి మాట నేను ఎందుకు వాడుతున్నాను అంటే,***

క్రైస్ట్‌కాని, శిరిడీసాయికాని, మిగతా అనేకమంది యోగులుకాని, ఒక విభూతి ఇచ్చో, వాళ్ళ చెయ్యి పెట్టో, లేకపోతే ఏదో ఒక మంత్రం చేసుకోమనో, ఏదో చెప్పి మన బాధల్ని తీర్చేశారు వాళ్ళు.

ఈ శ్లోకానికి మీరు ప్రతీ రోజు రాత్రి జవాబు ఇచ్చుకోవాలి

***దీనిని మనం ఏమంటాం?***

చమత్కారాలు అంటాం, మేజిక్కులు అంటాం.

మేజిక్ అంటే అర్థం ఏమిటంటే, అది ఎలాగ జరిగిందో దాని విజ్ఞానం మనకి తెలియకపోతే మేజిక్ అంటాం.

మేజిక్ అనేది ఏం లేదు యాక్చువల్‌గా.

మేజిక్ అనే మాట ఎప్పుడొస్తుందంటే, దాని వెనకాతల ఉన్న సైన్స్ మనకి తెలియకపోతే

***మేజిక్ అనే మాట ఎప్పుడొస్తుంది అంటే,***

దాని వెనకాతల ఉన్నటువంటి సైన్స్ మనకి తెలియకపోతే.

***సైన్స్ అంటే ఏమిటి?***

ఎవడైనా దానిని ఉపయోగిస్తే, వాడు అది చేసేసుకోగలగాలి.

***నా కోరిక ఏమిటి అంటే,***

- ఈ శిరిడీసాయి చేసినటువంటి మేజిక్కులు, గురువులు చేసేటటువంటి మేజిక్కులు మనము అందరమూ కూడా చేయగలగాలి.

వాళ్ళంత స్థాయిలో చేయలేకపోవచ్చు. చచ్చిపోతున్న వాళ్ళని బ్రతికించలేకపోవచ్చు. కానీ చిన్న చిన్న చమత్కారాలు కచ్చితంగా మనం నెక్స్‌ట్ ఇయర్ ఎండ్‌కి చేయగలగాలి.

గురువులు చేసినటువంటి మేజిక్కులు అన్నిటికీ కూడా వెనకాతల ఒక విజ్ఞానం ఉంది

***ఎప్పుడు చేయగలుగుతాం?***

అది చమత్కారము అని అనుకోకూడదు మీరు.

- గురువులు చేసినటువంటి మేజిక్కులు అన్నిటికీ కూడా వెనకాతల ఒక విజ్ఞానం ఉంది, ఒక సైన్స్ ఉంది, ఒక జ్ఞానం ఉంది.

***చమత్కారాలు కావవి, ఒక విశుద్ధ విజ్ఞానిక ఫలితాలు***



**ఇందాక నేను చెప్పానుకదా,**

- ఇంజనీర్ ఒక కన్‌స్ట్రక్షన్ కట్టగలిగాడు అంటే, ఎలా కట్టగలిగాడు? దాని వెనకాతల అతనికి ఆ జ్ఞానం ఉంది. ఆ జ్ఞానం నేర్చుకున్నాడతను.
- ఒక వైద్యుడు రోగనివారణ చేయగలుగుతున్నాడు అంటే, దాని వెనకాతల అతనికి ఆ జ్ఞానం ఉంది.

**మనం ఏమని నమ్ముతున్నాం?**

ఆ జ్ఞానాన్ని అందరూ నేర్చుకోవచ్చని. అంతేకదా!

ఆ జ్ఞానాన్ని అందరూ నేర్చుకోవచ్చు

కానీ వైద్యుల్లో కూడా మనం మళ్ళీ హస్తవాసి అనేటటువంటి మాట వింటూవుంటాం. ఒక డాక్టర్‌కి చాలా మంచి పేరు వచ్చేస్తుంది, ఒక డాక్టర్‌కి, మంచివాడేనండి, కానీ ఏమిటో వాడి చేయి పడింది అంటే తగ్గదండి అంటారు.

నాకు తెలిసి గుంటూరులో ఒక స్కిన్ స్పెషలిస్ట్ ఉండేవాడు. మా అమ్మకి చాలా సీరియస్‌గా ఉన్నప్పుడు మా బాబాయి అమరేశ్వరరావుగారు అప్పుడు డాక్టరు గుంటూరులో. అప్పుడు స్కిన్ స్పెషలిస్ట్‌ని ఆయన పిలుచుకుని వచ్చారు. సరే ఆయన వచ్చాడు, ప్రిస్కిప్షన్ ఇచ్చాడు. ప్రిస్కిప్షన్ ఇచ్చాక, నేను ఆ చీటీ తీసుకుని వెళుతూవుంటే, "ఏంటి ఇలా తే" అన్నాడు మా బాబాయి. తీసి ఆ ప్రిస్కిప్షన్ చింపేసి, అదే మందులు ఆయన వ్రాశాడు. "ఆయన చేత్తో వ్రాసిన మందు లాభం లేదయ్యా!"

హస్తవాసి అంటే ఆ విజ్ఞానాన్ని అవగాహన చేసుకునే తీరు

డాక్టర్లు కూడా నమ్ముతారది. ఆయనా డాక్టరేగా మరి. అంటే హస్తవాసి అంటే ఏమిటి? ఆ విజ్ఞానాన్ని అవగాహన చేసుకునేటటువంటి తీరు. అది మనం నమ్ముతాం. అలాగే యోగుల్లో కూడా రకరకాలైనటువంటి స్థాయిలు ఉంటాయి. కొందరు పెద్ద స్థాయి యోగులు ఉంటారు, కొందరు చిన్న స్థాయి యోగులు ఉంటారు.

యోగుల్లో కూడా రకరకాలైన స్థాయిలు ఉంటాయి. కానీ, ఆధ్యాత్మిక విద్య మాత్రం ఒకటే.

కానీ, విద్య ఒకటే. ఆధ్యాత్మిక విద్య మాత్రం ఒకటే.

ఆ ఆధ్యాత్మిక విద్య మనం అవగాహన చేసుకోవటానికి దాని విజ్ఞానం కొంచెం మీకు బోరు కొట్టినా, మీకు అది పెద్దగా రుచించక పోయినా, మరి తప్పదు కదా, లెక్కలు చెయ్యాలి అంటే ఎక్కాలు బట్టీ కొట్టాల్సిందే. ఎక్కాలు నేర్చుకోను అంటే మీరు లెక్కలు నేర్చుకోలేరు. అంచేత ఒక 10 నిమిషాలు,

**స్థాయీ భేదం ఉన్నా యోగుల వెనకాతల ఉన్న ఆధ్యాత్మిక విద్య మాత్రం ఒకటే**



15 నిమిషాల్లో దాని వెనకాతల ఉన్నటువంటి ఆ చిన్న రహస్యాన్ని నేను చెప్పటానికి ట్రై చేస్తాను, అర్థం చేసుకోండి.

- ఈనాటి సైన్స్‌కి మెటీరియలిజమ్ అని పేరు పెట్టాం.

***భౌతిక విజ్ఞానవేత్తలు ఏమని చెప్తారు అంటే,***

- ఈ ప్రపంచం అంతా కూడా పరమాణువులతో నిర్మించబడి ఉన్నది.

ప్రపంచంలో ఉన్న అన్ని పరమాణువులు ఒకేలాగ లేవు

అంత వరకు మీకేం అనుమానం లేదుకదా, అందరికీ అర్థమవుతోంది కదా! ప్రపంచంలో అన్నీ పరమాణువులే ఉన్నాయి.

- ప్రపంచంలో ఉన్న ఈ అన్ని పరమాణువులు ఒకేలాగ లేవు.

హైడ్రోజన్ పరమాణువు, హైడ్రోజన్ పరమాణువులాగే ఉంటుంది. కాల్షియమ్ పరమాణువు, కాల్షియమ్ పరమాణువులాగే ఉంటుంది. బొగ్గు బొగ్గులాగే ఉంటుంది. ఇనుము ఇనుములాగే ఉంటుంది. బంగారం బంగారంలాగే ఉంటుంది.

పదార్థ అవినాశ సిద్ధాంతము

- అవి మారవు.

ఇందులో కూడా మీకేం అనుమానం లేదుకదా! మారితే బావుణ్ను, మన దగ్గర ఉన్న ఇనుము అంతా సడన్‌గా బంగారంగా అయిపోతే చాలా బావుణ్ను. కానీ అలాగ జరగదు.

- ఎంత వరకు? అనాదిగా. దాన్ని ద లా ఆఫ్ ఇన్‌డిస్ట్రక్టబిలిటి ఆఫ్ మాస్, పదార్థ అవినాశ సిద్ధాంతము అంటారు.

పరమాణువులు అన్నీ ఒక దానితో ఒకటి కలవవు. కొన్నింటితో కలుస్తాయి, కొన్ని కలవవు

పదార్థము సృష్టింపబడదు, నశింపబడదు. అంచేత బొగ్గు బొగ్గుగానే ఉంటుంది, ఎన్ని వేల సంవత్సరాలు, ఎన్ని కోట్ల సంవత్సరాలు అయినా. ఇనుము ఇనుముగానే ఉంటుంది తుప్పు ఎక్కకపోతే. బంగారం బంగారంలాగే ఉంటుంది. అంత వరకు మీరు ఒప్పుకుంటారుకదా!

ఇప్పుడు ఒక చిన్న ప్రశ్న మీరు ఆలోచించుకోండి.

- ఈ పరమాణువులు అన్నీ ఒక దానితో ఒకటి కలవవు. కొన్నింటికి కలవటానికి ఇష్టం ఉంటాయి, కొన్ని కలవవు.

సైన్స్‌లో దానికి వేలెన్సీ అని వాళ్ళు ఏదో పెద్ద పెద్ద పేర్లు పెట్టారు.

మనం పెద్ద పెద్ద పేర్లు ఏమీ పెట్టక్కర్లేదుకాని, కొన్ని పదార్థాలు కలవటానికి ఇష్టపడతాయి, కొన్ని పదార్థాలు కలవటానికి ఇష్టపడవు.



ఉదాహరణకి నీళ్ళు, పాలు కలవటానికి ఇష్టపడతాయి. కలిసి పోయాక హంస ఉంటే తప్ప వేరు చేయలేదు వాటిని. అంతేకదా! మరగబెడితే కూడా వేడిచేయొచ్చు అది వేరే విషయం. అదే నూనె, నీళ్ళు కలిపాం అనుకోండి, కలిసినట్టు అన్పిస్తుంది, మళ్ళా ప్రక్కన పెట్టేస్తే? మీరు కలపలేరు వాటిని.

పదార్థాలకి ఒక విశేషమైన జ్ఞానం ఉంది, ఇంటెలిజన్స్ ఉంది

***అంటే దీన్ని బట్టి మనకి ఏం తెలుస్తోంది?***

పదార్థాల్లో కూడా కొన్ని పదార్థాలు కలిసి ఉండటానికి ఇష్టపడతాయి, కొన్ని పదార్థాలు కలిసి ఉండటానికి ఇష్టపడవు. మనుష్యుల్లాగే. మనుష్యుల్లో కూడా అంతేకదా! ఇది అర్థమవుతోందా?

- అంచేత ఈ పదార్థాలకి ఒక విశేషమైనటువంటి జ్ఞానం ఉంది, ఇంటెలిజన్స్ ఉంది.

హైడ్రోజన్ ఆక్సిజన్‌తో ఎప్పుడూ ఒకే విశేషమైనటువంటి నిష్పత్తితో కలుస్తుంది, నీరు ఏర్పరుస్తుంది. అలాగ ప్రతీ పరమాణువు ఇంకొక పరమాణువుతో ఒక విశేష నియమానుసారమే కలుస్తాయి. ఇష్టం వచ్చినట్టు కలవటానికి వీలులేదు.

ప్రతీ పరమాణువు ఇంకొక పరమాణువుతో ఒక విశేష నియమానుసారమే కలుస్తాయి

అంటే ఆ పరమాణువులకి నేను దీనితో ఇలాగే కలవాలి, నేను దీనితో ఇలాగే కలవాలి అనే జ్ఞానం ఉంది. పాలు నీళ్ళతో కలవొచ్చు, కానీ, నూనె నీళ్ళతో కలవకూడదు. జ్ఞానం ఉందికదా! ఇంత వరకూ అర్థమయిందా?

అంటే, మనుష్యులకే కాదు జ్ఞానం ఉండేది, ఎవరికి జ్ఞానం ఉంది? పరమాణువులకి కూడా జ్ఞానం ఉంది. దానికి ఉన్న జ్ఞానం దానికి ఉంది, మనకి ఉన్నటువంటి జ్ఞానం మనకు ఉంది.

పరమాణువులు మెల్లిగా ఖనిజ జగత్తు నుంచి వృక్షజగత్తుకు వెళతాయి

- ఈ పరమాణువులు మెల్లిగా ఖనిజ జగత్తు నుంచి వృక్షజగత్తుకు వెళతాయి.
- చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఇది. మనిషిలో ప్రాణం పోయటానికి గురువులు ఏ విధమైనటువంటి సైన్స్‌ని ఉపయోగిస్తారో చెప్తున్నాను నేను. దీనిని మళ్ళీ నెక్స్‌ట్ ఇయర్ జూన్ పూర్ణిమకి మీరు ఎంత



అవగాహన చేసుకుని ప్రాక్టీస్ చేయగలిగారో మీరు చెప్పాలి. దానికి సౌందర్య లహరిలో ఉన్నటువంటి కొన్ని శ్లోకాలు కూడా ఎలాగ చెయ్యాలో, ఏమిటో నేను మీకు చెప్తాను.

అంచేత ఇది కొంచెం ఇప్పుడు టెక్నికల్‌గా ఉన్నా, అది పెద్ద కష్టమైనది ఏం కాదు, మీరు కాస్త మనస్సు పెట్టి వింటే అర్థమయిపోతుంది. మీకు పెద్ద చదువుండి, మీరు సైన్సే చదవక్కర్లేదు, నేను చెప్పింది అర్థమయితే చాలు.

ఖనిజ జగత్తులోని పరమాణువులకే జ్ఞానం ఉన్నది. వాటికొక వ్యక్తిత్వం ఉన్నది, వాటికొక అహంకారం ఉన్నది

***ఏమని చెప్తున్నాను నేను,***

ఖనిజజగత్తులో కొన్ని పదార్థాలు కలవటానికి ఇష్టపడతాయి, కొన్ని పదార్థాలు కలవటానికి ఇష్టపడవు. కొన్ని పదార్థాలు ఒకలాగ ప్రవర్తిస్తాయి, కొన్ని పదార్థాలు ఒకలాగ ప్రవర్తిస్తాయి.

***దీన్ని బట్టి మనం ఏమని అనుకోవచ్చు?***

ఖనిజ జగత్తులో ఉన్నటువంటి పరమాణువులకి జ్ఞానం ఉన్నది. వాటికొక వ్యక్తిత్వం ఉన్నది. వాటికొక అహంకారం ఉన్నది. ఇవి నాశనం కావు. ఈ పరమాణువులు అలాగే ఉంటాయి.

వృక్షజగత్తులోకి వెళ్ళినప్పుడు ఈ ఖనిజాలే అక్కడా ఉంటాయి

కానీ పరిణామక్రమంలో మెల్లిమెల్లిగా, మెల్లిమెల్లిగా ఎదుగుతూ ఈ పరమాణువులు వృక్షంలోకి ప్రవేశిస్తాయి. అంటే ఏమిటి? ఖనిజ జగత్తు నుంచి వృక్షజగత్తులోకి వెళతాయి.

- ఈ వృక్షజగత్తులోకి వెళ్ళినప్పుడు ఈ ఖనిజాలే అక్కడా ఉంటాయి.

ఈ మెగ్నీషియమే ఉంటుంది, ఈ కాల్షియమే ఉంటుంది, ఈ కార్బనే ఉంటుంది, ఈ హైడ్రోజనే ఉంటుంది, ఈ ఆక్సిజనే ఉంటుంది.

వృక్షజగత్తులో ఈ ఖనిజాలు వేరు వేరు కణాలుగా ఉండకుండా ఒక ఫార్మ్, ఒక ఆకృతి ఏర్పడింది

- కానీ వేరు వేరు కణాలుగా ఉండకుండా అది ఎలాగ ఏర్పడింది? ఒక ఫార్మ్, ఒక ఆకులాగ ఒక ఆకృతి ఏర్పడింది.

మర్రి ఆకు ఒకలాగ ఉంటుంది, వేప చెట్టు ఆకు ఒకలాగ ఉంటుంది. కానీ నిజానికి వేపచెట్టు ఆకులో ఏమి ఉన్నదో, మర్రి ఆకులో కూడా అదే ఉంది. పెద్ద తేడాలేం లేదు. ఆ క్లోరోఫిలే, ఆ కార్బను, ఆ హైడ్రోజను, ఆ ఆక్సిజనే ఉంటుంది, కేవలము దాని యొక్క స్వరూపము మారింది. ఫార్మ్ అంటాం, ఆకృతి మారింది.

## వృక్షజగత్తులో జరిగే మార్పులు

- ఈ ఆకృతి మారటంతో పాటు చెట్లలో ఒక విశేషమైనటువంటి సంవేదన మనకి కనిపిస్తుంది, వైబ్రేషన్స్.



ప్రేమించేటటువంటి గుణం చెట్లకి కూడా ఉంది.
ద్వేషించేటటువంటి గుణం చెట్లకి కూడా ఉంది.

అన్నిటికంటే ముఖ్యంగా చెట్లకి ఉండేటటువంటి ఒక అద్భుతమైనటువంటి లక్షణాన్ని ఋషులు ఉపయోగించుకుంటారు.

ఆకృతి మారటంతో పాటు చెట్లలో ఒక విశేషమైనటువంటి సంవేదన మనకి కనిపిస్తుంది, వైబ్రేషన్స్.

***ఏమిటి చెట్లకి ఉండేటటువంటి అద్భుతమైనటువంటి లక్షణం?***

అది ఎప్పుడూ సూర్యుడు వైపే తిరుగుతుంది.

బోటనీలో ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయిస్తారు. ఒక మొక్కని ఒక గోళెంలో పెట్టి ఒక బాక్స్ పెట్టేస్తారు పైన. చీకటయిపోతుంది. ఎటువైపుకి నువ్వు బాక్స్‌కి కన్నం పెడితే మొక్క అటువైపే వంగుతుంది. అంటే ఎటు వెళుతుంది అన్న మాట అది? సూర్యుడు ఎటువుంటే అటువైపు వెళుతుంది. అంటే సూర్యుడ్ని అది ప్రేమిస్తుంది. ఎమోషన్. భావాలు ఏర్పడతాయి చెట్లకి.

- భావ సంవేదనలు ఎంత తీవ్రంగా ఉంటే మీరు రోగ నివారణ అంత బాగా చేయగలరు. మీరు అది గుర్తుంచుకోండి ఎప్పుడూకూడా, అందుకు ఇదంతా చెప్పేది. దాన్నే సింపతి అంటాం.

భావ సంవేదనలు ఎంత తీవ్రంగా ఉంటే మీరు రోగ నివారణ అంత బాగా చేయగలరు

గురువుగారు తన ఆత్మకథలో ఒక విచిత్రమైనటువంటి వాక్యం వ్రాసుకున్నారు. "మోక్షం అని ఏదేదో అంటూ ఉంటారు అందరూ కూడా, నేను ఎప్పుడూ మోక్షాన్ని కోరుకోలేదు. ప్రతీరోజు రాత్రి తలగడ మీద తల పెట్టి పడుకుంటే ప్రొద్దున్నే లేచేసరికి తలగడా పూర్తిగా తడిచిపోయుండేది."

***ఎందుకు తడిచిపోయి ఉండేది అంటే,***

*"ఇంత మంది ప్రజలు దుఃఖంతో ఉన్నారే ప్రపంచంలో,*
*వాళ్ళకు నేనేమైనా చేయగలనా?"*

ఆ ఆవేదన ఆయన్ని అంత గొప్పవాణ్ణి చేసింది.

ఆ ఆవేదన ఆయన్ని అంత గొప్పవాణ్ణి చేసింది

- అంచేత ఆ సంవేదన, ఆ ఆవేదన లేనటువంటి వాడు ఏమీ చేయలేడు. చెట్లల్లో ఆవేదన ఉంది.



➪ అంచేత మానవజాతికి ఎప్పుడైతే ఈ అనుభూతి, ఈ ప్రేమ అదీ తగ్గిపోయిందో, ఈ రకరకాలైనటువంటి రోగాలు వస్తున్నాయి.

➡ ఎప్పుడైతే మీరు ఆకు కూరలు తినటం మొదలెడతారో, ఆ ఆకులలో, చెట్లలో ఉన్నటువంటి ఆ ప్రేమ సంవేదనలు మీలో పెరుగుతాయి, మీకు ఆరోగ్యం వస్తుంది.

> ఆకుకూరలు తింటే అందులో ఉండే ఆ ప్రేమ సంవేదనలు మీలో పెరిగి మీకు ఆరోగ్యం వస్తుంది

***ఇప్పుడు మీరు వింటున్నారు కదా,***

బ్యాక్ టూ నేచర్.

కాయగూరలు ఎక్కువ తినండి, గడ్డి ఎంత బాగా తింటే, అంత బాగా మీ రోగ నివారణ అవుతుంది అనటానికి కారణం ఏమిటంటే,

ఎవల్యూషన్, పరిణామక్రమంలో చెట్లలో ఉన్నటువంటి ప్రేమ ఇంక ఎక్కడా ప్రపంచంలో ఉండదు. అంచేత ఈ ప్రేమకి పరాకాష్ఠ అయినటువంటి గురువులు అందరూ కూడా అడవులలోనే ఉండేవారు. ఆ చెట్ల నుంచి ఆ ప్రేమ స్వీకరించేవారు వాళ్ళు.

> పరిణామక్రమంలో చెట్లలో ఉన్నటువంటి ప్రేమ ఇంక ఎక్కడా ప్రపంచంలో ఉండదు

ఇప్పుడు మనం ఆ చెట్లని వాటిని అన్నిటిని కొట్టేసి, వాటిలో ఉన్నటువంటి ఆ ప్రేమని కూడా నాశనం చేస్తున్నాం కనుక, మళ్ళీ మనం ఏం చేయగలం? మళ్ళీ ఆ చెట్లను పెంచటం అదీ చేసుకోటానికి ప్రయత్నించాలి.

***సింపుల్‌గా గురువులు అందించేటటువంటి టెక్నిక్ ఏమిటంటే,***

ప్రతీ ఇంట్లో కూడా తులసి మొక్క ఉంచుకోవటం చాలా మంచిది.

కాని తులసి మొక్క అక్కడ పడేసి, దానిమీదే బట్టలు ఆరవేసే వాళ్ళను చాలామందిని చూశాను నేను. తులసి మొక్క ఉంటుంది అక్కడ, దాని మీద నుంచే బట్టలు పిండేసి, ఆరవేస్తూ ఉంటారు. నువ్వు ఎంత గౌరవం ఇతరులకి ఇస్తావో, అంతే గౌరవం నీకూ వస్తుంది.

> ప్రతీ ఇంట్లో కూడా తులసి మొక్క ఉంచుకోవటం చాలా మంచిది

♠ తులసికి ఇచ్చేటటువంటి ప్రాధాన్యత ఇస్తే మృత్యువును కూడా దాటేయవచ్చు. తులసి తీర్థం పూర్వకాలం అందుకు పోసేవారు.

చనిపోయేటప్పుడు తులసి పోస్తే లేచి కూర్చునేవాళ్ళు.

ఇప్పుడు పోస్తే చస్తున్నాడు.



వాడు చస్తాడు అని తెలిశాక తులసి నీళ్ళు పోస్తారు, పోస్తే గ్యారంటీ అన్నమాట, వాడు చస్తాడు. కాని యాక్చువల్‌గా తులసి తీర్థం పోస్తే లేవాలి వాడు. ప్రేమ లేదు. తులసిని ఉపయోగించుకునేటటువంటి టెక్నిక్ లేదు. కాని కనీసం మీరు ఒక గోళెంలో తులసి, ఇంకా మిగతా మొక్కల్ని పెంచండి.

***ఈ పాయింట్ అర్థమైంది కదా! కాని ఇందులో ఏం చెప్తాను నేను?***

పరమాణువులు చెట్లలోకి వెళ్ళినప్పుడు ప్రేమ సంవేదనలు అనేటటువంటి భావాన్ని విశేషంగా పొందుతాయి. ఎక్స్‌ట్రాపాయింట్.

జంతు జగత్తులోకి వెళ్ళేసరికల్లా మనస్సు యొక్క ఆవిర్భావం అవుతుంది

- అంటే ఏమిటి? ఇంటిలిజెన్స్‌తో పాటు ప్రేమ కూడా వచ్చింది.
- వృక్ష జగత్తు తరవాత జంతు జగత్తు.

  ఖనిజ జగత్తు నుంచి వృక్ష జగత్తు.
  వృక్ష జగత్తు నుంచి జంతు జగత్తు.

- జంతు జగత్తులోకి వెళ్ళేసరికల్లా మనస్సు యొక్క ఆవిర్భావం అవుతుంది.

ప్రేమ వేరు, మనస్సు వేరు.
మనస్సు ఉన్నవాడు ప్రేమించలేడు.

ప్రేమ వేరు, మనస్సు వేరు. మనస్సు ఉన్నవాడు ప్రేమించలేడు

మీకు ఆ లాజిక్ తెలుసుకదా! నేను ప్రేమిస్తే నాకు ఎంత లాభం అవుతుంది అంటే, అది ప్రేమ అవదది, బిజినెస్ అవుతుంది.

- అంచేత జంతువులుగా వచ్చేసరికల్లా బిజినెస్ స్టార్ట్ అవుతుందన్నమాట. జంతువులకి ఇంకా బిజినెస్ స్టార్ట్ కాలేదు కాని, దానియొక్క న్యూక్లియస్ స్టార్ట్ అయ్యింది.
- దాని తర్వాత మానవ శరీరధారి వస్తాడు.
  జంతువుల యొక్క పరాకాష్ఠ.

ఖనిజ, వృక్ష, జంతు జగత్తులకు మనిషి భగవంతుడు వలె మారాలి

***మానవ శరీరధారి యొక్క లక్షణం ఏమిటంటే,***

ఖనిజ, వృక్ష, జంతు జగత్తులకు
మనిషి భగవంతుడు వలె మారాలి.

ఇది జాగ్రత్తగా అండర్‌లైన్ చేసి పెట్టుకోండి. ఇది మెల్లిమెల్లిగా మీకు రాబోయేటటువంటి రోజులలో అర్థం అవుతుంది.

**జంతు జగత్తు - మానవ శరీరధారి**



✦ మానవశరీరధారి అయినటువంటి స్త్రీ అయినా, పురుషుడు అయినా మన యొక్క ఫేట్ ఏమిటంటే,

రాబోయేటటువంటి రోజులలో భగవంతుడు ఇంక ఖనిజాల గురించి, వృక్షాల గురించి, జంతువుల గురించి పట్టించుకోడు. ఎవడు చెయ్యాలి వాటికి? మనం నిర్ణయిస్తాం వాటి ఫేట్ ఏమిటో.

లక్షలాది జంతువుల్ని చంపి తలనొప్పి తగ్గించుకుని ఇంకో 20 రోగాలు తెచ్చుకుంటాం

నిర్ణయిస్తున్నాం ఇప్పుడు.
కాని చాలా చిత్ర విచిత్రంగా నిర్ణయిస్తున్నాం.

వైద్య శాస్త్రానికి మందులు కనిపెట్టటానికి జంతువుల మీద మనం పరిశోధనలు చేస్తున్నాం. భగవంతుడుకి తెలియాలి, ఎన్ని లక్షల జంతువులని మనం చంపేస్తున్నామో.

***ఎందుకు అంటే,***

మన తలనొప్పి తగ్గటానికి.

ఆ జంతువులు పడిన బాధ యొక్క మొత్తము వైబ్రేషన్స్ ఆ మందులో ఉంటుంది కదా, అది మిమ్మల్ని పీడిస్తోంది

***ఆ తలనొప్పి తగ్గించుకుని ఏం చేస్తాం?***

ఇంకో 20 రోగాలు తెచ్చుకుంటాం.

❁ కారణం అదే, నువ్వు లక్షలాది జంతువులని చంపగా తయారైనటువంటి మాత్రని వేసుకుంటే, ఆ మాత్ర నీ బాధని తగ్గిస్తే తగ్గించవచ్చు కాని, కచ్చితంగా ఆ జంతువులు పడిన బాధ యొక్క మొత్తము వైబ్రేషన్స్ ఆ మందులో ఉంటుంది కదా, అది మిమ్మల్ని పీడిస్తోంది.

అంటే మిమ్మల్ని భయపెట్టటానికి కాదు నేను చెప్పేది.

కర్మ సిద్ధాంతానుసారం ఆ రోగాలన్నీ మళ్ళీ మానవజాతి మీద తిరగబడతాయి

***ఇది ఎందుకు చెప్తున్నాను అంటే,***

అల్‌రెడీ మనిషి జంతువులమీద తన అధిపత్యాన్ని చూపించుకుంటున్నాడు. జంతువులు పాపం ఏమీ చేయలేవు, నేను ఎక్స్‌పెరిమెంట్ నీమీద చేస్తాను, నీకు కేన్సర్ పుట్టిస్తాను, నీకు ఫలానా రోగం పుట్టిస్తాను, నీకు ఫలానా రోగం పుట్టిస్తాను అని నువ్వు జంతువులు మీద ప్రయోగం చేస్తున్నావు.

***కర్మ సిద్ధాంతానుసారం ఏమౌతోంది?***

ఆ రోగాలన్నీ కూడా మళ్ళీ మానవజాతి మీద తిరగబడతాయి.

***జంతువుల మీద మానవజాతి చేస్తోన్న దుర్మార్గం - వాటి ఫలితాలు***

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

అంచేత ఈ అఖండమండలాకారం స్థితిలో ఉన్నటువంటి ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈనాడు ఒక విచిత్రమైనటువంటి మాట మనం వింటున్నాం,

ఆల్టర్‌నేటివ్ మెడిసిన్.

ఈనాడున్నటువంటి వైద్యవిధానానికి బదులుగా వేరొక వైద్యవిధానం మనం కనిపెట్టగలమా, కనిపెట్టలేమా?

ఆ వేరొక వైద్యవిధానమే యోగవిద్య.
దానికి ఇదంతా చెప్తున్నాను.

యోగులు ఉంటే డాక్టర్లు అక్కర్లేదు.
వాళ్ళే పెద్ద డాక్టర్లు.

ఈ డాక్టర్లు నయం చేయలేనటువంటి వ్యాధులన్నిటిని నయం చేసుకోవటానికి మనం యోగులు దగ్గరకే వెళుతున్నాంకదా!

వెళుతున్నాంకాని, ఆ యోగులు ఈ రోగం నయం చేస్తున్నది ఒక విశుద్ధమైనటువంటి వైజ్ఞానిక విధానాన్ని అవలంబించి నయం చేస్తున్నారు అని మనకి అర్థమవటంలేదు. అదేదో చమత్కారం అనుకుంటున్నాం మనం.

***ఎందుకు చమత్కారం అనుకుంటున్నాం?***

ఆ నాలెడ్జి మనకు లేదు కనుక.

ఇప్పుడు ఆఫ్రికన్ జంగల్స్‌లోకి వెళ్ళిపోయి మనం టార్చిలైట్ తీసుకెళ్ళి లైట్ వేశామనుకోండి, వాళ్ళు అదిరిపోతారు. ఎంచేత? వాళ్ళకి నిప్పు అంటే తెలియదు, ఎలక్ట్రిసిటీ అంటే తెలియదు, టార్చిలైట్ అంటే ఏంటో కూడా తెలియదు. చిన్న పోకెట్ టార్చిలైట్ తీసి అలా వేశామనుకోండి, వాడు కచ్చితంగా మనని ఏమంటాడు?

చాలా మాజిక్ చేస్తున్నాడు, వీడు ఏదో చెయ్యి ఇలా అన్నాడు, చెయ్యి ఇలా అనగానే లైట్ వచ్చేసింది ఏమిటో అని మిమ్మల్ని, మీరు ఒక్కళ్ళే వెళ్ళారనుకోండి, మీరు దేవదూతలు అయిపోతారు, మీరు క్రైస్టులు అయిపోతారు,



ఈనాడున్నటువంటి వైద్యవిధానానికి ఆల్టర్‌నేటివ్ వైద్యవిధానమే యోగవిద్య

యోగులు ఉంటే డాక్టర్లు అక్కర్లేదు. వాళ్ళే పెద్ద డాక్టర్లు

ఆ నాలెడ్జి మనకు లేదు కనుక చమత్కారం అనుకుంటున్నాం



మీ విగ్రహాలు అక్కడ పెట్టేస్తారు. వాళ్ళ చరిత్రలో వ్రాస్తారు, ఇన్ని మ్యాజిక్కులు చేశాడు. అలా నడుస్తున్నాడు, సింహం వచ్చింది, మనం పారిపోతాం, అతను పారిపోలేదు, చెయ్యి ఇలా అన్నాడంతే, విచిత్రమైన కాంతి వచ్చింది, సింహం పారిపోయింది.

సింహాలు అవీ వాళ్ళ దగ్గరకి రాకపోవటానికి యోగులూ చేసేది అదే. కానీ వాళ్ళు చేసినటువంటి వైజ్ఞానిక ప్రక్రియ మనకి తెలియకపోవటం వల్ల మనం ఏమనుకుంటున్నాం అంటే, అది చమత్కారం అనుకొంటున్నాం.

యోగవిద్య నేర్చుకోవటానికి ఆధారభూతమైన ప్రశ్న ఇది

ఆ విద్య నేర్చుకోవటానికి ఆధారభూతమైనటువంటి ప్రశ్న,

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజాదులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?

నువ్వు మనస్సు అధీనంలో ఉన్నావా? లేకపోతే మనస్సు నీ అధీనంలో ఉన్నదా?

***ఈ మొత్తం యోగవిద్యని ఒక సెంటెన్స్‌లో చెప్పాలి అంటే,***

నువ్వు మనస్సు అధీనంలో ఉన్నావా?

లేకపోతే మనస్సు నీ అధీనంలో ఉన్నదా? అన్నది ప్రశ్న.

***ఈ ప్రశ్నకి,***

- నువ్వు మనస్సు యొక్క అధీనంలో ఉన్నావంటే, నువ్వు యోగివి కాలేవు.
- మనస్సు నీ యొక్క అధీనంలో ఉంది అంటే, నువ్వు కచ్చితంగా యోగివి అవ్వగలవు.

మనస్సు నీ యొక్క అధీనంలో ఉంది అంటే, నువ్వు కచ్చితంగా యోగివి అవ్వగలవు

అంతే, సమస్య అది. నేను మూడు గంటలు సేపు కూర్చుని జపం చేసుకుంటాను అని కూర్చున్న తరవాత రెండు నిమిషాలు అయిన తరవాత మనస్సు లగ్నం కావటంలేదు మాస్టారు అంటే, మాస్టారు ఏమీ చెయ్యలేరు. మీరే యుద్ధం చెయ్యాలి మీ మనస్సుతో. మీరు లొంగదీసుకోవాలి.

***ఎలా లొంగదీసుకుంటారు?***

మనస్సుని డైరెక్ట్‌గా మీరేం చెయ్యలేరు కనుక, ఒక గురుచరిత్ర

పారాయణ అనో, ఒక మంత్రజపం అనో, ఒక విశేషమైనటువంటి సాధన పద్ధతి అనో ఒక టైమ్ టేబుల్ వేసుకుని, ఆ టైమ్ టేబుల్ ప్రకారం బలవంతంగా మీరు అక్కడ కూర్చోవటమే. మనస్సుకి ఇష్టం ఉందా లేదా, మూడ్ ఉందా, లేదా అనేం లేదు అక్కడ ప్రశ్న.



మనస్సుని లొంగదీయటానికి ఆ టైమ్ టేబుల్ ప్రకారం బలవంతంగా మీరు అక్కడ కూర్చోవటమే

శ్రీ ఒక గంటసేపు జపం చేస్తాం అనుకుంటే, గంటసేపు జపం చేయటమే. అరగంట సేపు ప్రాణాయామం చేస్తామంటే, అరగంట సేపు చేయటమే. ఈ 10 ఆసనాలు రోజూ వేస్తామంటే, 10 ఆసనాలు వెయ్యటమే.

"వెయ్యలేం మాస్టారు!"

మరి అమృతత్వ విద్య రాదు.

ఇది మీరు చెయ్యాల్సిందే. ఇది అర్థమవుతోందికదా! ఎందుకు చెయ్యాల్సిందే అంటే,

శ్రీ మీ శరీరము, మీ మనస్సు, మీ కోరికలు మీరు అనుకున్నట్లు ఉండాలి తప్ప, వాటికి అనుగుణ్యంగా మీరు మారకూడదు.

మీ శరీరము, మనస్సు, కోరికలు మీరు అనుకున్నట్లు ఉండాలి, వాటికి అనుగుణ్యంగా మీరు మారకూడదు

ఈ ప్రశ్న అన్నమాట,

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజాదులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?

యుద్ధం చేయటానికి ఇద్దరు జాయిన్ అయ్యారు. మామకాః పాణ్డవాశ్చైవ - నావాళ్ళు, పాండవులు. వీళ్ళిద్దరు యుద్ధం చేయటానికి యుద్ధభూమిలో రెడీ అయ్యారు. ఏం జరిగింది? అని అడుగుతున్నాడు. అర్థమయిందికదా!

ఈనాడు మనం జీవిస్తోన్నటువంటి జీవితము చర్మానికి బయట ఉన్నటువంటి జీవితము

ఈ ప్రశ్న మీరు ఎలాగ వేసుకుంటారో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

ఈనాడు మనం జీవిస్తోన్నటువంటి జీవితము చర్మానికి బయట ఉన్నటువంటి జీవితము. అంటే, ఈ చర్మం, ఈ చర్మం క్రింద నేను ఉన్నాను.

## మనస్సును లొంగదీసుకునే విధానము



ఈ చర్మం బయట నువ్వున్నావు. నువ్వంటే, బయట ప్రపంచం ఉంది. అంత వరకు అర్థమవుతోందికదా, ఈ మాట కష్టంగా ఉందా?

మన జీవితంలో మనం జీవిస్తోన్నది ఈ చర్మం బయట జీవిస్తున్నాం. చర్మం లోపల ఏముందో మనకి తెలియదు.

❋ శరీరం పైన ఉన్నటువంటి ఈ పైపూత నువ్వు కొన్ని పనులు చేయటానికి ఒక కురుక్షేత్రంగా పనిచేస్తుంది. కురు అంటే యాక్షన్.

శరీరం పైన ఉన్నటువంటి ఈ పైపూత నువ్వు కొన్ని పనులు చేయటానికి ఒక కురుక్షేత్రంగా పనిచేస్తుంది

*అంచేత మనమందరం ఎక్కడ జీవిస్తున్నాం?*

కురుక్షేత్రంలో జీవిస్తున్నాం. అంత వరకూ అందరికీ అర్థమయిందా స్పష్టంగా, కురుక్షేత్రం అంటే ఏంటో.

❋ దీని తరవాత ఇంకొక క్షేత్రం ఉంది. అదేం క్షేత్రం?
వెన్నుపూస, వెన్నుపూస మీద ఉన్నటువంటి 5 చక్రాలు,
శిరస్సులో ఉన్నటువంటి 2 చక్రాలు.

ఇంకొక క్షేత్రం వెన్నుపూస, వెన్నుపూస మీద ఉన్నటువంటి 5 చక్రాలు, శిరస్సులో ఉన్నటువంటి 2 చక్రాలు

ఇవి తెలుసుకదా మీకు అందరికీ. మూలాధారం, స్వాధిష్టానం, మణిపూరకం, అనాహతం, విశుద్ధి. ఇవి మన వెన్నుపూస మీద ఉన్నటువంటి చక్రాలు. శిరస్సులో ఉన్నటువంటి 2 చక్రాలు, అజ్ఞా చక్రము, సహస్రారము.

ఎప్పుడైతే నువ్వు నీ చర్మం బయట ఉన్నటువంటి జీవితాన్ని చూడకుండా, లోపలి వైపుకి వెళతావో, అంటే వెన్నుపూస ఆధారంగా నువ్వు జీవించటం మొదలెడతావో, అంటే, పంచ చక్రాలకి అనుగుణ్యంగా నువ్వు జీవించటం మొదలెడతావో, పంచ చక్రాలన్నా, పంచ పాండవులన్నా ఒకటే.

పంచ చక్రాలకి అనుగుణ్యంగా జీవించేవాళ్ళు పాండవులు

| | |
|---|---|
| మూలాధారం - | సహదేవుడు |
| స్వాధిష్టానం - | నకులుడు |
| మణిపూరకం - | అర్జునుడు |
| అనాహతం - | భీముడు |
| విశుద్ధి - | ధర్మరాజు |

ఈ వెన్నుపూస మీద ఉన్నటువంటి ఈ 5 చక్రాలలో ఉన్నటువంటి వాళ్ళు సవ్యమైనటువంటి జీవితం, పాండవులులాగ జీవిస్తారు. కురుక్షేత్రంలో ఉన్నవాళ్ళు దుర్యోధనుడు, వాళ్ళ 100 తమ్ముళ్ళులాగ జీవిస్తారు.

**కురుక్షేత్రం - పంచ చక్రాలు**

- ఇప్పుడు నువ్వు ఈ 5 చక్రాలు మీద జీవిస్తావా?

  లేకపోతే శరీరానికి అనుగుణ్యంగా జీవిస్తావా? శారీరక సుఖాలకి అనుగుణ్యమైనటువంటి జీవితం జీవిస్తావా? అన్నది ప్రశ్న.



- అంచేత ప్రతీరోజు రాత్రి నువ్వు పడుకునేటప్పుడు మళ్ళీ నెక్స్‌ట్ జూన్ పౌర్ణమి వరకు ఈ ప్రశ్నకు మీరు జవాబు ఇచ్చుకుంటూవుంటే, మీరు లైన్‌లో పడిపోతారు.

  ఇవాళ నేను కౌరవులు వలె జీవించానా?
  పాండవులు వలె జీవించానా?

ఇవాళ నేను కౌరవులు వలె జీవించానా? పాండవులు వలె జీవించానా?

***కౌరవులు వలె అంటే ఏమిటి?***

కోరికలకు బానిసలు కావటం.

"ఇవాళ ఉపవాసం ఉంటాను!" నీరసం వచ్చేసింది, తినేస్తావు. కౌరవుడివి అయిపోయావు.

నీరసం వచ్చినా నేను తినలేదు, పాండవులం అయిపోయాం.

కౌరవులు వలె జీవించటం అంటే కోరికలకు బానిసలు కావటం

తేడా అర్థమవుతోందా, ఎలా జవాబు ఇచ్చుకోవాలో? రోజూ ఏదో టైమ్ టేబుల్ వేసుకుంటారు, "5 మాలలు గాయత్రీ చేస్తాను!" 5 మాలలూ గాయత్రీ చేశాను, పాండవులు. 4 మాలల 107 మంత్రాలు చేసి, 108 వ మంత్రం ఆపేసినా నువ్వు కౌరవుల వంశంలోకి చెందిపోతావు. తేడా అర్థమవుతోందా ఈ ప్రశ్నకు ఎలా జవాబిచ్చుకోవాలో మీరు.

- ఆనెస్ట్‌గా కనుక మీరు దీనికి జవాబిచ్చుకోగలిగితే, దీని తరవాత వేరొక స్థితి వస్తుంది. ఆజ్ఞా చక్రము, సహస్రారము మధ్య జీవించటం.

  దానిని ఇప్పుడు నేను మాట్లాడను.

తరవాత వేరొక స్థితి వస్తుంది. ఆజ్ఞా చక్రము, సహస్రారము మధ్య జీవించటం అది కృష్ణ స్థితి

***ఎంచేతంటే,***

అది కృష్ణ స్థితి. అది ద్రష్టగా ఉంటుందంతే. వీళ్ళిద్దరూ కొట్టుకుంటూ వుంటారు, ఆజ్ఞాచక్రం చూస్తూవుంటుంది. నువ్వు ఏం చేస్తున్నావో చూస్తూ వుంటుంది. అంచేత దాని గురించి నేను ఇప్పుడు వెళ్ళదల్చుకోలేదుకాని, ఈ శ్లోకాన్ని మాత్రం మీరు మనస్సులో ప్రతీరోజు గుర్తుంచుకోండి. ఏంటా శ్లోకము?

***ఈ రోజు ఏ విధంగా జీవించాను?***



ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజాదులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?

మీరు వెన్నుపూస మీద జీవిస్తున్నారా? చర్మం మీద జీవిస్తున్నారా?

ప్రతీ రోజూ మీరు చూసుకోండి.

మీరు వెన్నుపూస మీద జీవిస్తున్నారా?
చర్మం మీద జీవిస్తున్నారా?

క్లియర్‌గా ఉందికదా!

దీన్ని అర్థం చేసుకున్న తరవాత ఇంక మనం ఈ అమృతత్వ విద్య ప్రాప్తికి కావలసినటువంటి సాధనలోకి వెళదాం. కొంచెం సాధనాత్మకంగా మనం, మానసికస్థితి మారితే చాలు అని నేను చెప్పాను. దానికి భగవద్గీతలో కొన్ని శ్లోకాలు ఉన్నాయి. ఆ శ్లోకాలు నేను చాలా, చాలా సార్లు చెప్పాను. కానీ ఈసారి నుంచి మీరు ఏం చేసుకోవాలి అంటే, ఆ శ్లోకాలు ప్రతీ రోజు మీరు అనుకుని, ఆ మానసికస్థితి తెచ్చుకోవటానికి ప్రయత్నం చెయ్యాలి.

చక్రాలు మీద జీవించటం అంటే, మీరు ఏది అనుకున్నారో అది చేయటం

***అంచేత మొదటిది ఏమిటి,***

ప్రతి రోజు, డైరీలో ఈ శ్లోకం వ్రాసుకుంటారు. వెన్నుపూస మీద మీరు జీవిస్తున్నారా, లేకపోతే చర్మం మీద మీరు జీవిస్తున్నారా?

***చర్మం మీద జీవించటం అంటే ఏమిటి?***

కోరికలకి బానిసలు అయిపోవటం, మనస్సుకి లొంగిపోవటం.

ఆధ్యాత్మిక జగత్తులో చాలా ప్రముఖమైన నియమం ఏమిటంటే, ప్రతీ రోజూ ఒకేలాగ జీవించటం

***చక్రాలు మీద జీవించటం అంటే,***

మీరు ఏది అనుకున్నారో అది చేయటం.

శ్రీ అన్నిటికంటే, ఆధ్యాత్మిక జగత్తులో చాలా ప్రముఖమైనటువంటి నియమం ఏమిటి అంటే,

ప్రతీ రోజూ ఒకేలాగ జీవించటం.

ఛేంజ్ ఉండకూడదు. అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

- మీరు గురువులు చేసిన మ్యాజిక్కులు, చనిపోయిన వాళ్ళని బ్రతికించాలి అనుకుంటే, మీ జీవితం ఎప్పుడూ ఒకేలాగ ఉండాలి. మారకూడదు.



సూర్యుడు ఎలాగయితే ప్రతి రోజు ఉదయిస్తాడో, ప్రతి రోజు అస్తమిస్తాడో, మీ జీవితం కూడా అలాగే ఉండాలి. సూర్యుడు ఎలాగయితే ఒకే టైమ్‌కి తన దినచర్యను వ్యవస్థీకృతం చేసుకుంటాడో, మీ దినచర్య కూడ అలాగే వ్యవస్థీకృతం అయిపోవాలి.

సూర్యుడులాగ మీ దినచర్య కూడ వ్యవస్థీకృతం అయిపోవాలి

- ☹ మీరు ఎంత కరెక్ట్‌గా అలా జీవించగలగాలి అంటే, మిమ్మల్ని చూసి మీ ఇంట్లో వాళ్ళు, మీ ప్రక్కింటివాళ్ళు వాళ్ళ గడియారాలు సరిచేసుకో గలగాలి.
- ☺ కానీ దయచేసి మీ ఇంట్లో వాళ్ళని మీలాగ జీవించమని అడగకండి. సూర్యుడు ఒక్కడే సృష్టికి. రెండో సూర్యుడు వస్తే చాలా కొంపలు అంటుకుపోతాయి. అలాగ మీ ఇంట్లో రెండో సూర్యుడ్ని తీసుకురాకండి. మీరు అలాగ జీవించండి.

కానీ వాళ్ళు కూడా అలాగ జీవిస్తామంటే, అడ్డు తగలకండి. "మాస్టారు చెప్పారు, రెండో సూర్యుడు రాకూడదు!" ఉదాహరణ ఇచ్చాను అంతే.

దయచేసి మీ ఇంట్లో వాళ్ళని మీలాగ జీవించమని అడగకండి.

### అంటే ఏమిటి ఇక్కడ మీరు నేర్చుకోవలసింది?

మీరు మీ ఇష్టం వచ్చినట్లు జీవించటానికి ఎలా అర్హత ఉన్నదో, అందరికీ వాళ్ళ ఇష్టానుసారం జీవించటానికి అర్హత ఉంది. సూర్యుడు ప్రతీ రోజు ఉదయిస్తాడు, ప్రతీ రోజూ అస్తమిస్తాడు. కానీ ప్రపంచంలో అందర్నీ నాలాగ జీవించు అని మాత్రం చెప్పడు. కానీ మనం జీవించి ఉండటానికి కారణం ఏమిటి అంటే, సూర్యుడే. సూర్యుడే లేకపోతే మనం జీవించి ఉండలేం. కదా!

అందరికీ వాళ్ళ ఇష్టానుసారం జీవించటానికి అర్హత ఉంది

- శ్రీ అంచేత ఆ రెగ్యులారిటీ, ఒకే టైమ్‌కి ఒకే చోట జపం చేసుకోవటం. ఒకే టైమ్‌కి ఒకే చోట ఆహారం తీసుకోవటం. సామూహికంగా, వీలయితే. వీలుకాకపోతే నో ప్రోబ్లెమ్! బలవంతం ఏం లేదు ఎక్కడా కూడా.
- శ్రీ ఈ నియమాలు చాలా సార్లు నేను చెప్పాను. కానీ, ఈసారి నేను చెప్తో న్నటువంటి నియమాలు మీరు చాలా సీరియస్‌గా పాటించండి.

**యోగవిద్యకు ప్రాథమిక నియమం వ్యవస్థీకృత జీవితం**



**ఎంచేత?**

నెక్స్ట్ జూన్‌కి ఇది సీరియస్‌గా పాటించిన వాళ్ళకే క్లాస్‌లుంటాయి. మిగతావాళ్ళు తెల్లబోయి చూస్తూ ఉండాల్సొస్తుంది, అంతకంటే ఏం ఉండదు.

**ఎంచేతంటే,**

ఒక సంవత్సరం పాటు ఇది చేయగలిగిన వాళ్ళు ఎంత ముందుకి వెళ్ళిపోతారో మీకే తెలుసుకదా! రోజుకి ఒక పేజీ చదివినా ఒక సంవత్సరంలో 365 పేజీలు పూర్తవుతాయి.

రోజుకి ఒక పేజీ చదివినా ఒక సంవత్సరంలో 365 పేజీలు పూర్తవుతాయి

- అంచేత రెగ్యులారిటీ. ప్రతీరోజు ఒకే టైమ్‌కి ఆహారం తీసుకోవటం. ప్రతీరోజు ఒకే టైమ్‌కి మంత్రంకాని, జపంకాని, సాధనకాని, స్వాధ్యాయం కాని చేసుకోవటం. ప్రతీరోజు ఒకే టైమ్‌కి పడుకోవటం,ఒకే టైమ్‌కి నిద్ర లేవటం. ఇది మాత్రం మీరు కచ్చితంగా పాటించి తీరాల్సిందే.

ఈ చక్రీయక్రమం ఎంత ఇంపార్టెంటో సృష్టిని చూస్తే తెలుస్తుంది మీకు. సృష్టిలో ప్రతీదీ ఇదే చక్రానికి అనుగుణ్యంగా తిరుగుతూవుంటుందికదా!

మనిషి తప్ప మిగతా అన్ని జీవ జంతువులు కూడా సూర్యుడు ద్వారానే కంట్రోల్ అవుతాయి

- ఒక మనిషి తప్ప మిగతా అన్ని జీవ జంతువులు కూడా సూర్యుడు ద్వారానే కంట్రోల్ అవుతాయి. పక్షులు లేవటం కాని, పక్షులు వెనక్కి తిరిగి గూటికి చేరుకోవడం కాని, అడవిలో జంతువులు ప్రవర్తించే తీరు కాని, ఇవంతా కూడా సూర్యుడుమీద ఆధారపడి ఉంటాయి.

ఒక మనిషి యొక్క జీవితమే సూర్యుడు మీద ఆధారపడి ఉండదు.

- మీరు మీ జీవితాన్ని సూర్యుడు మీద ఆధారపడేటట్టు చేసుకోవాలి. ఈ నియమం అర్థమైందికదా!

మీ జీవితాన్ని సూర్యుడు మీద ఆధారపడేటట్టు చేసుకోవాలి

మీ జీవితము పూర్తిగా ఒక రొటీన్‌లో పడిపోవాలి. ఒక రొటీన్‌లో పడిపోవటంలో కామన్‌సెన్స్‌ని మీరు ఉపయోగించుకోవచ్చు. ప్రతీరోజు ఒకే పుస్తకం చదవక్కర్లేదు. కాలేజ్‌లోలాగే. 10 టు 4 కాలేజ్‌లో ఉంటాం కాని, ప్రతీరోజు అదే లెక్చరర్ అదే పాఠం చెప్పడు. టైమ్ టేబుల్ మారిపోతూ ఉంటుంది, సబ్జెక్ట్‌లు మారిపోతూ ఉంటాయి. కాని టైమింగ్స్ మారవు. అర్థమైంది కదా! అంచేత ఎవరి టైమ్ టేబుల్ వాళ్ళదే. కాని వాళ్ళ టైమ్ టేబుల్ మారదు. ఇందులో అనుమానం ఏం లేదు కదా! క్లియర్‌గా ఉంది కదా!

**జీవితము పూర్తిగా ఒక రొటీన్‌లో పడిపోవాలి**

***మూడవది, చాలా ముఖ్యమైనది మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే,***



శ్రీ ఊపిరి పీల్చుకునే విధానం మీరు పూర్తిగా మార్చుకోవాలి.

- మనలో ఉన్నటువంటి 90% డిసీజెస్ మీరు ఊపిరి పీల్చుకోవటం మార్చుకుంటే పోతాయి. చాలా భయంకరమైనటువంటి వ్యాధులు కూడా ఊపిరి మార్చుకుంటే పోతాయి.

దానికి ప్రాణాయామం అని నేను పేరు పెట్టటం లేదు, దాన్ని పూర్తి శ్వాస, దీర్ఘ శ్వాస అనుకోవచ్చు. అది మీరు నేర్చుకోండి.

మనలో ఉన్నటువంటి 90% డిసీజెస్ మీరు ఊపిరి పీల్చుకోవటం మార్చుకుంటే పోతాయి

***దీర్ఘ శ్వాస అంటే అర్థం ఏమిటి?***

ఊపిరి పీలుస్తోన్నప్పుడు కడుపు బయటకి రావాలి, గాలి వదుల్తోన్నప్పుడు కడుపు లోపలకి వెళ్ళిపోవాలి. అది మీరు నిరంతరం ప్రాక్టీస్ చేసుకోండి.

- జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఒబెసిటీ, లావు తగ్గుతుంది. ఫిజికల్ లాభాలు చెప్తున్నాను. అసలు దాని కోసం ఇది చేయకూడదు. కానీ, దాని కోసం అయినా చేసుకోండి అని చెప్తున్నాను. ఇంతకంటే పెద్ద పెద్ద లాభాలు ఉంటాయి.

ఫిజికల్ లాభాలు చెప్తున్నాను. అసలు వాటి కోసం చేయకూడదు. ఇంతకంటే పెద్ద పెద్ద లాభాలు ఉంటాయి.

***అన్నిటి కంటే పెద్ద లాభం ఏమిటి అంటే,***

మనస్సు నిలకడ అయిపోతుంది. స్థిరం వచ్చేస్తుంది మనస్సుకి. అది పెద్ద లాభం అసలు. ఇవంతా మామూలు లాభాలు, చిన్న చిన్న లాభాలు.

అంచేత శ్వాసలో ఏ విధమైన మార్పు రావాలి అని చెప్పాను? దీర్ఘ శ్వాస, ఎప్పుడూ, నిరంతరం. అది కొంచెం మీరు ప్రాక్టీస్ చేసుకుంటే వచ్చేస్తుంది. ఇదంతా చేస్తోన్న తరవాత 3 సమూహాలుగా ఏర్పడమన్నాను నేను మిమ్మల్ని.

గాయత్రీ సమూహము
లలితా సమూహము
భాగవత సమూహము

గాయత్రీ సమూహము
లలితా సమూహము
భాగవత సమూహము

- ఈ మూడూ కూడా ఒకే విద్య యొక్క వేరు వేరు రూపాలు. అది గుర్తుంచుకోండి. పైకి వేరు వేరుగా కనిపిస్తున్నాయికాని, వేరు వేరు సమూహాలుగా మీరు వేరు వేరు మంత్రాలను అనుష్ఠానం చెయ్యొచ్చు కాని, మీకు వచ్చేటటువంటి ఫలితాలు మాత్రము ఒకటే అవుతాయి.



- గాయత్రీ సమూహములో మీరు దేని మీద నిష్ణాతులు అవ్వాలని చెప్పాను నేను, గాయత్రీ మహా మంత్రం మీద నిష్ణాతులు అవ్వాలి.
- లలితా సమూహంలో శ్రీచక్ర ఉపాసన, లలితా సహస్రనామం, సౌందర్య లహరి మీద నిష్ణాతులు అవ్వాలి మీరు.
- గురు పరంపరలో, గురు చరిత్ర, ముఖ్యంగా భాగవతం మీద మీరు నిష్ణాతులు అవ్వాలి.

గాయత్రీ మహా మంత్రం
శ్రీచక్ర ఉపాసన
భాగవతం
పతంజలి యోగసూత్రాలు

- ఇదంతా కాకుండా మీలో దమ్మున్న వాళ్ళు ఒకటి ఎక్స్ట్రా కలుపుకోవచ్చు అని చెప్పాను నేను. పతంజలి యోగసూత్రాలు ఈ ముగ్గురూ కలుపు కోవచ్చు. చెయ్యాలనుకుంటే. లేకపోతే బలవంతం ఏం లేదు.

అంత వరకు అర్థమయిందికదా!

అంచేత చెప్పినటువంటి పాయింట్స్ చాలా జాగ్రత్తగా గుర్తుంచు కోండి. ఇది ఆచరణలోకి రావాలి. విని వెళ్ళిపోతే లాభం ఉండదు.

ఇది ఆచరణలోకి వస్తే
ఏం వస్తుందని చెప్పాను?
మాగ్జిమమ్ మీరు
మృత్యువుని
దాటేయగలరు

***కానీ ఇది ఆచరణలోకి వస్తే ఏం వస్తుందని చెప్పాను?***

మాగ్జిమమ్ మీరు మృత్యువుని దాటేయగలరు.

***మినిమమ్ ఏమిటంటే,***

మీరు, మీ కుటుంబము సుఖంగా ఉంటారు.

ఇది చాలు కదా! మీరు మీ కుటుంబము సుఖంగా ఉండేది మినిమమ్ అది. మాగ్జిమమ్ ఏమిటి, చనిపోయిన వాళ్ళని బ్రతికించటం, మీరు మృత్యువుని దాటేయవచ్చు. అందుకు ఇది చెయ్యండి.

మొత్తము సాధన
ప్రతీ రోజు రాత్రి పడుకునే
ముందు వేసుకునే
ఆ ప్రశ్న మీద ఆధారపడి
ఉంటుంది

అంచేత మొత్తము సాధన, ప్రతీ రోజు రాత్రి పడుకునే ముందు వేసుకునే ఆ ప్రశ్న మీద ఆధారపడి ఉంటుంది.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజా దులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?

***మూడు సమూహాలు***



ఎప్పుడైతే మీ మనస్సులు మీ వెన్నుపూస మీదకి వెళతాయో, బ్రహ్మ దండం పేరు విన్నారుకదా మీరు. విశ్వామిత్రుడు, వశిష్ఠుడు యుద్ధం చేసేసు కుంటూ ఉంటే, విశ్వామిత్రుడు తనకున్నటువంటి అస్త్ర జ్ఞానాన్ని, శస్త్ర జ్ఞానాన్ని చూపించేస్తూవుంటే, వశిష్ఠుడు దగ్గర ఏముంది? బ్రహ్మదండం ఉంది అంతే. ఈ అస్త్ర, శస్త్రాలన్నీ ఏమైపోయాయి? బ్రహ్మదండంలోకి వెళ్ళిపోయాయి.

- ❄ బ్రహ్మదండం అంటే వెన్నుపూసే. కర్రముక్క కాదు. కర్రముక్కలో ఏమీ లీనం అవ్వవు. నిప్పు పెట్టినా కాలిపోతుంది అది.

బ్రహ్మదండం అంటే వెన్నుపూసే. కర్రముక్క కాదు.

- ⊕ ఆ వెన్నుపూస మీద జీవించటం నేర్చుకునే వాడికి రోగాలు రావు. అసలు వాడికి రోగాలు రావు. ఒకవేళ రోగాలు వచ్చినా, ఆ రోగాలు పోతాయి.
- ⊕ వాడు ఇంకొంచెం ముందుకు వెళ్ళగలిగితే, వాడి ప్రక్కనున్నటువంటి వాడి రోగాలను నయం చేయగలడు.
- ⊕ ఇంకాస్త ముందుకు వెళితే, మృత్యువుని దాటగలడు.

అంచేత వెన్నుపూస చాలా ఇంపార్టెంట్. వీరబ్రహ్మంగారి చరిత్రలో దానికి ఎంత ఇంపార్టెన్స్ ఇచ్చాడో చూపిస్తాడుకదా!

వెన్నుపూస మీద జీవించటం నేర్చుకునే వాడికి రోగాలు రావు

- ✦ రాబోయేటటువంటి రోజుల్లో "పంచములు" రాజ్యమేలతారు అని చెప్పటంలో వీరబ్రహ్మంగారి భాష మనకి అర్థంకావట్లేదు.

మామూలుగా వ్యక్తి నాలుగు ఆశ్రమాల్లో ఉంటాడు. శూద్ర, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ. ఇది వేదాలలో, ఉపనిషత్తులలో, హిందూ మతంలో ఉన్నటువంటి వర్ణాశ్రమ వ్యవస్థ గురించి నేను మాట్లాడటం లేదు. మనుష్యుల్లో నాలుగు రకాలైనటువంటి మనుష్యులే ఉంటారు.

"పంచములు" రాజ్యమేలతారు అని చెప్పటంలో వీరబ్రహ్మంగారి భాష మనకి అర్థంకాలేదు

- ⊕ ఒకడేమిటి, జ్ఞానవంతుడు అవుతాడు, ఆ జ్ఞానాన్ని ఇతరులకి చెప్తాడు. టీచర్.
- ⊕ ఇంకొకడేమిటి, రక్షిస్తూ ఉంటాడు. పొలిటీషియన్. వాడికి జ్ఞానం ఉండొచ్చు, జ్ఞానం ఉండకపోవచ్చు. కానీ వాడు ఒక పది మందిని చేకూర్చుకుని వాళ్ళను రక్షిస్తూవుంటాడు, వాళ్ళ ద్వారా ఇతరులని రక్షిస్తూ వుంటాడు. రక్షణ, క్షత్రియ.



- ఇంకొంత మంది ఏం చేస్తారు? వినిమయం, ఎక్ఛేంజ్. కామర్స్, వైశ్య.
- ఇంకొంత మంది ఏం చేస్తారు? ఈ ముగ్గురికి ఊడిగం చేస్తూవుంటారు, వీళ్ళు చెప్పిన పని చేస్తూవుంటారు.
- ఐదవ రకమైన మనిషి ఎవడైనా ఉన్నాడా? ఉంటాడా ఎక్కడైనా అసలు, ఆలోచించండి. నాలుగు రకాల మనుష్యులు కాకుండా, ఐదవ రకమైన టువంటి మనిషి ఎవడైనా ఉన్నాడా?

నాలుగు రకాల మనుష్యులు కాకుండా, ఐదవ రకమైన మనిషి ఎవడంటే, యోగి

***ఎవడు వాడు?***

యోగి.

- అంచేత రాబోయేటటువంటి కాలంలో యోగులు రాజ్యమేలతారు అని ఆయన చెప్తే, మన భ్రష్టుపట్టిన రకరకాలైన బుద్ధితో రకరకాలుగా చెప్తాం.

***ఎంచేతంటే,***

ఆ యోగులు యొక్క భావం మనకు అర్థంకాదు. యోగులు యొక్క ఆలోచించే విధానం మనకు అర్థంకాదు.

రాబోయేటటువంటి కాలంలో యోగులు రాజ్యమేలతారు

కానీ వాళ్ళే శాసిస్తున్నారు ఇప్పుడు. పొలిటీషియన్స్ చేయలేని పని సత్యసాయి చేసి చూపించాడు కదా! శిరిడీసాయి టెంపుల్‌లో ఆయన్ని మనం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక అనే కదా అంటున్నాం. ఆయనేగా శాసిస్తోన్నది! ఆ శాసన కోసమే దెబ్బలాట ఇప్పుడు. క్రిస్టియన్సా, ముస్లిమ్సా!

- అర్థమవుతోందా, యోగికులం. ఆ యోగికులం ఎలా బయటకి వస్తోందో అన్నది మీరు గమనించుకుంటే, మీకు చాలా ఆశ్చర్యం వేస్తుంది.

సర్వనాశనం వైపుకి మనం వెళ్ళటం లేదు. చాలా అద్భుతమైన రోజులు వైపుకి వెళుతున్నాం మనం

మనకి గమనించే దృష్టిలేదు. మనం ఏమనుకుంటాం అంటే,

*సర్వనాశనం వైపు వెళుతున్నామని.*

ఏమీ సర్వనాశనం వైపుకి మనం వెళ్ళటం లేదు.

చాలా అద్భుతమైనటువంటి రోజులు వైపుకి వెళుతున్నాం మనం.

రెండు నిమిషాలు అలా బయటకి వెళ్ళొస్తాను నేను. ఈ లోపల మీరు డీప్ బ్రీతింగ్ ప్రాక్టీస్ చెయ్యండి.

స్వస్తి



# అమృతత్వ విద్య - శ్వాస

(14.6.03 రాత్రి ఇచ్చిన ఉపన్యాసము)

**తమాషా ఏమిటి ఈ శ్వాసది,**

మీరు సుఖంగా ఉన్నా, కష్టాల్లో ఉన్నా, ఆనందంగా ఉన్నా, తటస్థంగా ఉన్నా, ఆడుతోన్నా, పాడుతోన్నా, మీరు ఏది చేస్తోన్నా, ఆగకుండా నిరంతరము మీలో జరిగేటటువంటి ప్రక్రియ శ్వాస.

అనన్యాశ్చింతయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం (భ.గీ. 9-22)

ఎవరు ఇతర భావములు లేనివారై నన్నుగూర్చి చింతించుచు ఎడతెగక ధ్యానించుచున్నారో, ఎల్లప్పుడు నాయందే నిష్ఠగల్గియుండు అట్టివారియొక్క యోగ క్షేమములను నేను వహించుచున్నాను.

మీ యొక్క యోగము, క్షేమము, ఇందాక చెప్పుకున్నాంకదా, మీరు మృత్యువుని దాటగలరు, మీకు ఏం కావాలనుకుంటే అలాంటి పరిస్థితులు మీరు సృష్టించుకోగలరు.

**ఎప్పుడు అంటే,**

నిరంతరము మీలో జరిగేటటువంటి ఈ శ్వాస మీకు గమనంలో ఉంటే.

పానీయంబులు త్రాగుచున్, గుడుచుచున్, భాషించుచున్
హాసలీలా నిద్రాదులు సేయుచున్, దిరుగుచున్ లక్షించుచున్
సంతత శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృత స్వాదసం
ధానుండై మఱచెన్ సురారి సుతుడేత ద్విశ్వమున్ భూవరా

**ఈ శ్వాస మీద దృష్టి మీకు ఎంతలాగ పడాలి అంటే,**

మఱచెన్ సురారి సుతుడేత ద్విశ్వమున్. మీరు ఆ స్థితికి వెళ్ళగలగాలి.



ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

శ్వాస యొక్క ప్రాముఖ్యతను మీరు అర్థం చేసుకోండి. ఈ శ్వాస అనే ఒక్కటే ఒక విచిత్రమైనటువంటి శక్తి మన శరీరంలో పనిచేస్తూవుంటుంది. అది ఎలా పనిచేస్తోంది అన్నది తెలుసుకాని, ఎందుకు అలా పనిచేస్తోంది అన్నది సైంటిస్ట్‌లకీ తెలియదు. ఏ సైంటిస్ట్‌కీ తెలియదు.

శ్వాస అనే ఒక్కటే ఒక విచిత్రమైనటువంటి శక్తి మన శరీరంలో పనిచేస్తూవుంటుంది

**ఏమిటి జరిగే ప్రక్రియ?**

గాలి మనం వదిలేస్తాం, గాలి లోపలికి వెళుతూవుంటుంది.

పుట్టిన దగ్గర్నుంచి మనం బ్రతికివున్నటువంటి చివరి క్షణం వరకు అహర్నిశము రెగ్యులర్‌గా జరిగేటటువంటి ప్రక్రియ ఈ శ్వాస.

**తమాషా ఏమిటి ఈ శ్వాసది,**

మీరు సుఖంగా ఉన్నా, కష్టాల్లో ఉన్నా, ఆనందంగా ఉన్నా, తటస్థంగా ఉన్నా, ఆడుతోన్నా, పాడుతోన్నా, మీరు ఏది చేస్తోన్నా, ఆగకుండా నిరంతరము మీలో జరిగేటటువంటి ప్రక్రియ శ్వాస.

మీరు సుఖంగా ఉన్నా, కష్టాల్లో ఉన్నా, ఏది చేస్తోన్నా, ఆగకుండా నిరంతరము మీలో జరిగే ప్రక్రియ శ్వాస

అనన్యాశ్చింతయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం (భ.గీ. 9-22)

ఎవరు ఇతర భావములు లేనివారై నన్నుగూర్చి చింతించుచు ఎడతెగక ధ్యానించుచున్నారో, ఎల్లప్పుడు నాయందే నిష్ఠగల్గియుండు అట్టివారియొక్క యోగ క్షేమములను నేను వహించుచున్నాను.

**మనలో ఉన్న ఒక విచిత్రమైన శక్తి శ్వాస**

మీ యొక్క యోగము, క్షేమము, ఇందాక చెప్పుకున్నాంకదా, మీరు మృత్యువుని దాటగలరు, మీకు ఏం కావాలనుకుంటే అలాంటి పరిస్థితులు మీరు సృష్టించుకోగలరు.



**ఎప్పుడు అంటే,**

నిరంతరము మీలో జరిగేటటువంటి ఈ శ్వాస మీకు గమనంలో ఉంటే.

పానీయంబులు త్రాగుచున్, గుడుచుచున్, భాషించుచున్
హాసలీలా నిద్రాదులు సేయుచున్, దిరుగుచున్ లక్షించుచున్
సంతత శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృత స్వాదసం
ధానుండై మఱచెన్ సురారి సుతుడేత ద్విశ్వమున్ భూవరా
(భాగవతం)

శ్వాస మీకు గమనంలో ఉంటే, మీకు ఏం కావాలనుకుంటే అలాంటి పరిస్థితులు మీరు సృష్టించుకోగలరు

**ఈ శ్వాస మీద దృష్టి మీకు ఎంతలాగ పడాలి అంటే,**

మఱచెన్ సురారి సుతుడేత ద్విశ్వమున్. మీరు ఆ స్థితికి వెళ్ళగలగాలి. శ్వాస మీద దృష్టి ఎంత రసాన్ని కలగజేస్తుందో మీకు తెలియదు.

శ్వాస మీద దృష్టి ఎంత రసాన్ని కలగజేస్తుందో మీకు తెలియదు

మనకి ఉండేటటువంటి అనేక రసాలలో, నవరసాలు గురించి నేను మాట్లాడటం లేదు. జీవితంలో ఉండేటటువంటి ఆస్వాదనలు గురించి మాట్లాడుతున్నాను నేను. మనకి ఉండేటటువంటి అనేక రసాలలో చాలా తీవ్రమైనటువంటి రుచి జీవించటం మీద ఉంది.

❋ ఎవడికీ చచ్చిపోవాలని ఉండదు. ఎంత పెద్ద రోగం వచ్చినా వాడు బాధపడుతూ ఉంటాడుకాని, శ్వాస వదులుకోవటానికి ఇష్టపడడు.

అంటే, అసలు మీకు అర్థమవుతోందా శ్వాసలో ఎంత రుచి ఉందో? ఆ రుచి మనకి అర్థమవటం లేదు. ఆ రుచి వస్తే, మఱచెన్ సురారి సుతుడేత ద్విశ్వమున్. లలిత అంటే అదే, ఆ శ్వాసే.

❂ ఆ శ్వాస లోపలికి, బయటకి వెళుతోన్నప్పుడు మీ శరీరంలో జరిగేటటువంటి అనేక రకాలైనటువంటి యుద్ధాలు భండాసురవధ రూపంలో వ్యాసుడు మనకి స్పష్టంగా చెప్తాడు.

శ్వాస వల్ల శరీరంలో జరిగే అనేక రకాలైన యుద్ధాలను భండాసుర వధ రూపంలో వ్యాసుడు మనకి స్పష్టంగా చెప్తాడు

అది ఈ రోజు నేను మీకు చెప్పలేనుకాని, ఆ క్లూ మీకు అర్థమయితే, మొత్తము తాళం చెవి ఎక్కడ ఉంది అంటే, శ్వాస మీద ఉంది.



***ఈ శ్వాస ఎలా నడుస్తోంది అన్న దానికి సైంటిస్టులు ఏం చెప్తారంటే,***

మన ఈ రిబ్స్, అంటే ప్రక్కటెముకలు క్రిందన డయాఫ్రామ్ అని ఒక మజిల్ ఉంది. ఆ మజిల్ పైకి క్రిందకీ వెళుతూవుంటే, శ్వాస పైకీ క్రిందకీ వెళుతూవుంటుంది.

శ్వాసకు కారణమైన డయాఫ్రామ్ అనే మజిల్ గరుత్మంతుడు ఎలా ఎగురుతాడో, అలా ఎగురుతూ ఉంటుంది

- ఈ మజిల్ క్రిందకి వెళితే వాక్యూమ్ క్రియేట్ అవుతుంది, గాలి లోపలికి "సో" అని వెళుతుంది. ఆ మజిల్ పైకి వస్తుంది, గాలి బయటకి (హం) వస్తుంది. దాన్నే హంస (సోహం) అన్నారు.
- గరుత్మంతుడు ఎలా ఎగురుతాడో, అలా ఎగురుతూ ఉంటుంది ఈ మజిల్. అంచేత చాలా మంది ఆధ్యాత్మికవేత్తలు ఈ మజిల్‌కి ఆధ్యాత్మిక మజిల్ అని పేరు పెట్టారు, స్పిరిట్యువల్ మజిల్.

అంచేత మీరు శ్వాస పీల్చుకునేటప్పుడు ఈ మజిల్ కదలాలి.

***ఈ మజిల్ ఎప్పుడు కదులుతుంది?***

గాలిని మీరు లోపలికి పీల్చుకుంటున్నప్పుడు కడుపు బయటకి రావాలి. గాలి వదుల్తోన్నప్పుడు కడుపు లోపలికి వెళ్ళాలి

గాలి మీరు లోపలికి పీల్చుకుంటున్నప్పుడు కడుపు బయటకి రావాలి. గాలి వదుల్తోన్నప్పుడు కడుపు లోపలికి వెళ్ళాలి. కొంచెం మీరు ప్రాక్టీస్ చేస్తే, ఐదారు రోజుల్లో అది మీ సహజ శ్వాస అయిపోతుంది.

***అది సహజ శ్వాసే అని మనం ఎందుకు చెప్పవచ్చు అంటే,***

పిల్లలు అలాగే గాలి పీలుస్తారు. చిన్న పిల్లలు గాలి పీలుస్తున్నప్పుడు, పడుకున్నప్పుడు చూడండి, వాడి లంగ్స్ పైకి క్రిందకీ వెళ్ళవు. పొట్ట పైకి క్రిందకి వెళుతుంది.

సహజ శ్వాస మీకు వస్తేనే ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశం ఉంటుంది

- ఆ శ్వాస కనుక మీకు వచ్చేస్తే ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశం ఉంటుంది అని చెప్పటానికి చిన్న పిల్లల వలె, బాలల వలె అవ్వాలి అంటారు. ఈ లలితా సహస్రనామంలో కూడా మొట్టమొదట బాల మంత్రమే ఇస్తాం.

***మనకి వచ్చిన పెద్ద గొప్పతనం ఏమిటంటే,***

మంత్రాన్ని పట్టుకుంటాం తప్ప, మంత్రాన్ని మననం చెయ్యం మనం.

బట్టీ కొట్టుకుని పరీక్ష పాసయిపోతే, పరీక్షయితే పాసవుతావుకాని, నిత్య జీవితంలో దాన్ని ఉపయోగించుకోలేవు. మనం చేసే తప్పు అది.



మంత్రము అన్నది మననాత్ త్రాయతే ఇతి మంత్రః. దాన్ని మననం చెయ్యాలి మీరు. మీరు ఎంత మననం చేస్తే, అంత అందులోంచి రసం ఊరుతుంది, మంత్రం నుంచి. మరి మంత్రాన్ని మనం మననం చెయ్యం. మంత్రం జపం చేస్తాం.

- జపం చెయ్యండి. చెయ్యొద్దు అనటం లేదు. అది లేకపోతే అసలే లేదు. మొదటికే మోసం వచ్చేస్తుంది.

అంచేత "మాస్టారు చెప్పారు, మంత్రాన్ని మననం చేసుకోమన్నారు, అంచేత నేను మంత్రం చెయ్యను" అనకండి. మంత్రమే లేకపోతే నువ్వు దేని మీద మననం చేస్తావు? మంత్రం మీద మననం చెయ్యమంటున్నాను నేను.

మంత్రాన్ని మీరు ఎంత మననం చేస్తే, అంత అందులోంచి రసం ఊరుతుంది

అంచేత లలితా సహస్రనామాలు అవీ చేస్తున్నప్పుడు మొట్టమొదట మనకి ఇచ్చేటటువంటి బాలా మంత్రం ఇదే.

- మీ శ్వాస బాలురవలె నిర్దోషంగా ఉండాలి, నెంబర్ వన్.
- రెండవది, మీ మానసికస్థితి కూడా పిల్లల్లాగే ఉండాలి.

మీ శ్వాస బాలురవలె నిర్దోషంగా ఉండాలి. మీ మానసికస్థితి కూడా పిల్లల్లాగే ఉండాలి

**పిల్లల్లాగే ఉండటం అంటే ఏమిటి?**

నిష్కపటంగా ఉండాలి, కోపం ఉండదు, ద్వేషం ఉండదు. ఇప్పుడు ఎవడో ఏదో ఒక చిన్న మాట అన్నాడని జీవితాంతం మొహం చూడని వాళ్ళను నేను చాలా మందిని చూశాను. వాళ్ళు చాలా గొప్పగా దాని మీద సినిమాలు తీసేస్తారు. సినిమాలు తీశారు కనుక అలాగ ఉండాలి అనుకుంటాం మనం.

ఆ పూటకి ఆ పూటే,
ఆ క్షణానికి ఆ క్షణమే.

ఆ పూటకి ఆ పూటే,
ఆ క్షణానికి ఆ క్షణమే

**దానికే గురువుగారు ఒక ఫార్ములా ఇచ్చారు,**

హర్ దిన్ నయా జన్మ్, హర్ రాత్ నయీ మౌత్. ప్రతీ రోజూ చనిపోతూవుండటమే, ప్రతీ రోజూ నిద్రలేస్తూవుండటమే.

**నేను ఇంకొకటి చెప్తున్నాను మీకు,**

ఇప్పుడు నేను చెప్పే ఫార్ములాలు చాలా సింపులే ఇవి. మీలో ఎంత మంది దాన్ని ఉపయోగించుకుంటారు, ఎలా ఉపయోగించుకుంటారు అన్నది



నేను చెప్పలేనుకాని, మీరు దీన్ని కరెక్ట్‌గా ఉపయోగించుకుంటే,

ఇవాళ మీరు ఇక్కడ పడుకుని రేపు లండన్‌లో లేవవచ్చు.

***ఎలా లేవవచ్చు?***

లండన్‌లో 50 ఏళ్ళ బట్టి జీవిస్తున్నట్టు, అక్కడ ఒక పెద్ద కంపెనీకి మీరు ప్రెసిడెంట్ అయినట్టు, అనే మానసిక స్థితిలో లేవొచ్చు.

ఇవాళ మీరు ఇక్కడ పడుకుని రేపు లండన్‌లో లేవవచ్చు

నవ్వటానికి నేను చెప్పటం లేదు.
కృష్ణుడు చేసి చూపించాడు.

⇨ కృష్ణం వందే జగద్గురుం అని ఎందుకు చెప్తున్నాం అంటే, ఇప్పుడు మనం మాట్లాడుకునేటటువంటి విషయాలు కచ్చితంగా రాబోయేటటు వంటి రోజుల్లో యూనివర్సిటీలలో చెప్పబడతాయి.

చెప్పబడాలి. చెప్పబడకపోతే ఇలాగే ఏడుస్తాం. పనికిరాని దద్దమ్మలలాగ, రోగగ్రస్తులమై, జీవించటం చేతకాని వాళ్ళలాగ ఏడుస్తూ జీవిస్తాం.

తెలిస్తే ఆనందంగా జీవిస్తాం.

ఆనందమే అందరికీ కావాలి కనుక, ఇవాళ కాకపోతే, రేపైనా ఈ విద్య గ్యారంటీగా యూనివర్సిటీలో వస్తుంది

➡ అంచేత ఆనందమే అందరికీ కావాలి కనుక, ఇవాళ కాకపోతే, రేపైనా ఈ విద్య గ్యారంటీగా యూనివర్సిటీలో వస్తుంది.

బ్రహ్మదేవుడికి ఆశ్చర్యం వేసిందిట.

***ఎందుకు ఆశ్చర్యం వేసింది అంటే,***

కృష్ణుడు యొక్క శరీరాన్ని బ్రహ్మ నిర్మించలేదు.

సృష్టిలో అన్ని శరీరాలు బ్రహ్మేకదా నిర్మించేది.

కృష్ణుడు యొక్క శరీరము అప్రాకృతికమైనటువంటి శరీరము.

కృష్ణుడు యొక్క శరీరము అప్రాకృతికమైనటువంటి శరీరము

అందుకే లలితా సహస్రనామానికి కృష్ణుడికి చాలా దగ్గర సంబంధం ఉంది. లలిత యొక్క పురుషరూపమే కృష్ణుడు అని చెప్తూవుంటారు మహాత్ములు. లలిత అంటే ఏమని చెప్పాను?

యోగవిద్య యొక్క పరాకాష్ట.
యోగవిద్య లలితా సహస్రనామాన్ని దాటి లేదు.



అంచేత ఈ కృష్ణుడ్ని చూశాక నిజంగా ఈయన ఇంత గొప్పవాడేనా? లేకపోతే ఏదైనా ఇంద్రజాల, మహేంద్రజాలాలు చేస్తున్నాడా అని చెప్పి ఏం చేశాడు, చిన్నవాడు అప్పుడు కృష్ణుడు. ఆరేళ్ళవాడో, ఏడేళ్ళవాడో అంతే.

***అంచేత బ్రహ్మ ఏం చేశాడు,***

ఆ ఆవుల్ని, ఆవుల దూడల్ని, ఆ గోప బాలకుల్ని, శ్రీకృష్ణుడుతో పాటు వచ్చిన వాళ్ళనందరినీ ఒక గుహలో దాచేశాడు.

ఒక సంవత్సరం పాటు తను ఒక్కడు అన్ని రూపాల్లోనూ జీవించాడు

సరే, శ్రీకృష్ణుడుకి అర్థమయిపోయింది ఏం జరిగిందో. ఏం లేదు సాయంత్రం మామూలుగా అందరూ ఇంటికొచ్చేశారు, అందర్నీ సృష్టించేశాడు. ఎవ్వరికీ తేడా తెలియలేదు, ఒక సంవత్సరం జరిగిపోయింది.

ఒక సంవత్సరం జరిగిపోయాక, ఏం జరుగుతోందో చూద్దాం, కృష్ణుడి ఇంద్రజాలం అంతా ఇప్పుడు తెలిసిపోయి ఉంటుంది, చితక్కొట్టేసుంటూరు అందరు అంటే, ఏం ఉంది, ఏం లేదు. ఏం చేశాడు నేను దాచినటువంటి ఆవుల్ని, గోపబాలకుల్ని అని చూస్తే, కేరెక్టర్స్‌తో సహా అందర్నీ సృష్టించేశాడు. తల్లి, జంతువులు పిల్లల్ని గుర్తుపట్టగలవు. తల్లితండ్రులు వాళ్ళ పిల్లల్ని గుర్తుపట్టగలరుకదా, గొంతుక మారినా, స్టయిల్ మారినా, ఏం మారినా. ఒక సంవత్సరం పాటు తను ఒక్కడు అన్ని రూపాల్లోనూ జీవించాడు.

ఇవాళ ఇక్కడ నిద్రపోయి, రేపు అమెరికాలో చాలా హాయిగా మీరు లేచి జీవించవచ్చు, అసంభవం ఏం కాదది

- మరి మీరు ఇవాళ ఇక్కడ నిద్ర పోయి, రేపు అమెరికాలో చాలా హాయిగా మీరు లేచి జీవించవచ్చు, అసంభవం ఏం కాదది. అలా చేసిన ఇద్దరు, ముగ్గురు నాకు తెలుసు. జరుగుతూవుంటాయి అలాంటివి. కానీ ఆ జరుగుతోన్నవి ఇంకా కృష్ణుడు లెవెల్‌లో జరగటం లేదు కాని, అదొక వైజ్ఞానికమైనటువంటి పద్ధతి.
- మీరు శ్వాసను కనుక కరెక్ట్‌గా నేను ఇప్పుడు చెప్పిన విధానంలో మీరు తెచ్చుకుంటే చాలు. అవి కరెక్ట్‌గా వచ్చేస్తాయి మీకు. పెద్ద కాలం కూడా ఎక్కువ పట్టకూడదు.

కచ్చితంగా మీరు ఇది వరకటి జన్మల్లో వీటిని ప్రాక్టీస్ చేసుంటారు.

***ఎంచేతంటే,***

ఇప్పుడు ఈ మాటలు వింటోన్నటువంటి వాళ్ళందరూ కూడా నా ఉద్దేశ్యం ఏమిటంటే, కచ్చితంగా మీరు ఇది వరకటి జన్మల్లో వీటిని ప్రాక్టీస్



చేసుంటారు. లేకపోతే ఏమిటో బోర్ కొట్టిస్తున్నాడు, ఏమిటో చెప్తాడు, ఇక్కడ పడుకుని అమెరికాలో లేస్తాట్ట అని మీరు అనుకోవటం లేదు. ఇప్పుడు నేను అన్నాక అనుకుంటారేమో, అది వేరే విషయం.

**ఇంకా ఏం చేశాడు?**

జరాసంధుడు మధురను ముట్టడి చేశాడు. "కంసుడ్ని చంపేశాడు కనుక, బలరామ కృష్ణుల్ని నాకు అప్పజెప్పేయండి, మిమ్మల్ని వదిలేస్తాను" అన్నాడు. సరే కృష్ణుడు, బలరాముడు మధురలో ఉన్నవాళ్ళతో "ఎందుకయ్యా మీరు చస్తారు అనవసరంగా. ఇచ్చేసేయండి మమ్మల్ని వాళ్ళకి" అన్నారు.

రాత్రికి రాత్రి ద్వారకలాంటి ఒక నగరమే నిర్మించబడింది

"మేము ఇవ్వము. పోతే మీతో పాటు చచ్చిపోతాం" అన్నారు వాళ్ళు.

సరే, మయుడ్ని పిలిచాడు. "ఒక పని చేయవయ్యా! వీళ్ళు వినేటట్టు లేరు. ద్వారక ఒకటి నిర్మించేయ్!"

మధుర ఎక్కడ, ద్వారక ఎక్కడ? ఐడియా ఉందా? మధుర ఉత్తర ప్రదేశ్‌లో ఢిల్లీ దగ్గర ఉంది. ద్వారక సోమనాథ్, గుజరాత్‌లో ఉంది. అక్కడ నిర్మించేసేయ్ అన్నాడు. మయుడికి ఎంత సేపు, నిర్మించేశాడు. సిటీ. నిర్మించాక చిన్న కోరిక కోరాడు. "ఇక్కడున్న వాళ్ళనందర్నీ అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేసేయ్" అన్నాడు.

మధురను మర్చిపోయి తరతరాలుగా ద్వారకలోనే జీవిస్తున్నామనే ఫీలింగ్‌తో వాళ్ళు జీవించారు

**ఎలా ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి?**

వాళ్ళు తరతరాలుగా అక్కడే జీవిస్తున్నట్టు అనుభూతి చెందాలి. మధుర నుంచి ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగిందని కాదు, అక్కడకి వీళ్ళు వెళ్ళిపోయాక, మధురని మర్చిపోవాలి వాళ్ళు. వాళ్ళకేమనిపించాలి? ద్వారకలోనే మేము తరతరాలుగా ఉంటున్నాం అనే ఫీలింగ్ వాళ్ళకి రావాలి అన్నాడు. "రైట్" అన్నాడు.

మీరు మనస్సును మార్చుకోగలిగితే ఊరినే కాదు, ప్రపంచాన్నే మార్చేసుకోవచ్చు

❋ మనస్సు మీరు మార్చుకోగలిగితే ఏదైనా చెయ్యొచ్చు.
ఊరినే కాదు, ప్రపంచాన్నే మార్చేసుకోవచ్చు.
మీకు ఆ ట్రిక్ అర్థం కావటం లేదు, మనస్సులు మారటం లేదు.

**మళ్ళా ఏమంటారు?**

నాకు డయాబెటిస్ ఉంది, మాస్టారు మనస్సు మార్చుకుంటే తగ్గి

పోతుంది అని మళ్ళా రెండో రోజు ప్రొద్దున్నే లేచి టెస్ట్ చేయించుకుంటారు. గ్యారంటీగా ఉంటుంది.



సంకల్పం! కొంచెం మీకు ఆ ట్రిక్ అర్థమయిపోతే, ఇప్పుడే చేసేసుకోవచ్చు. అందుకే దీన్ని మాయ అనేది ఎందుకంటే,

ఇది మాయ మాత్రం కాదుకాని,
మీరు మాయలాగ దీన్ని ఉపయోగించుకోవచ్చు.

ఇది మాయ మాత్రం కాదుకాని, మీరు మాయలాగ దీన్ని ఉపయోగించుకోవచ్చు

శ్రీ తేడా అర్థం చేసుకోండి ఏం చెప్తున్నానో.

ఇది మాయ మాత్రం కాదు.
సృష్టి ఉంది. మీరు సృష్టించింది కాదు ఈ సృష్టి.
బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కలిసి చేసేటటువంటి అద్భుతమైన సృష్టి,

ఇది మాయ ఎందుకవుతుంది?

కాని, మీరు మాయలాగ దీన్ని ఉపయోగించుకోవచ్చు.

ఆ మాయలాగ ఉపయోగించుకోవటానికి ఈ యోగవిద్యను మనం నేర్చుకుంటున్నాం. యోగవిద్యకి పరాకాష్ట అయిన లలితా సహస్రనామ స్తోత్రంలో $182\frac{1}{2}$ శ్లోకాలు ఉన్నాయి. ఆ $182\frac{1}{2}$ శ్లోకాలలో ఆయువుపట్టు అయినటువంటి ఒక శ్లోకం ఉంది. దాన్ని మనం పారాయణ చేసుకుందాం.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కలిసి చేసే ఈ అద్భుతమైన సృష్టి మాయ ఎందుకవుతుంది?

రాజరాజార్చితా రాజ్ఞీ రమ్యా రాజీవలోచనా
రంజనీ రమణీ రస్యా రణత్కింకిణిమేఖలా

స్వస్తి.



# అమృతత్వ విద్య - దీక్ష

(15.6.03 ఉదయం ఇచ్చిన ఉపన్యాసము)

***ఇంజనీరింగ్‌లో జాయినయ్యాడు అంటే,***

గ్యారంటీగా వాడు ఇంజనీర్ అవుతాడు. ఇప్పుడు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి. ఫెయిలయిపోయినా పర్వాలేదు, వాడికి ఆ దీక్ష ఉంటే, పట్టుదల ఉంటే, దాన్ని వాడు పూర్తిచేసి ఇంజనీర్ అవుతాడు.

***అంచేత ఇప్పుడు మీరు ఈ అమృతత్వ విద్య యొక్క దీక్ష తీసుకుంటే,***

కచ్చితంగా మీకు అమృతత్వం రావాలి. వచ్చితీరాలి.
ఒక రోజులో మాత్రం రాదు.

***ఎందుకు ఒక రోజులో రాదు?***

ఇంజనీర్‌లాగ ఆలోచించాలి అంటే, మీరు కనీసం ఒక ఐదారు సంవత్సరాల పాటు రాత్రీ పగలు ఆ ఆలోచనా విధానం మీదే ఉండాలి. అంటే, దానికి సంబంధించిన పుస్తకాలు చదవాలి, అవి మీకు ఎంత వంట బట్టాయో అని తెలిపే పరీక్షలు వ్రాసుకుంటూవుండాలి. అంచేత ఈ రోజు నుంచి ప్రతీ రోజు రాత్రి ఒక క్వశ్చన్ పేపర్ మీకు వస్తూవుంటుంది.

శ్రీ ఈ రోజు మీరు చేయవలసినది చేశారా? చేయదలచినది చేశారా?

➡ ప్రతీరోజు రాత్రి ఈ ప్రశ్న వేసుకుంటూ, నిజంగా మనస్ఫూర్తిగా ప్రయత్నం చేస్తూవుంటే, కచ్చితంగా ఒక సంవత్సరం లోపల మీరు మారిపోతారు.

దాన్ని దీక్ష అంటాం.

***దీక్షగా చేయటం అంటే ఏమిటంటే,***

పట్టుదలగా చేయటం అని అర్థం.
అదే దీక్ష ఇవ్వటం అంటే.

❋✤❋



ఓం .............. ఓం .............. ఓం ..............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

ఇక్కడ సమావేశమైనటువంటి మనము శ్రీకృష్ణుడు జీవితంలో జరిగినటువంటి ఒక చిన్న సంఘటన గుర్తుచేసుకుని మొదలెడదాం. అలా అవ్వాలి మనం కూడా.

మహాత్ముల జీవిత చరిత్రలు, పెద్ద వాళ్ళ జీవిత చరిత్రలు ఎందుకు మనం చదువుతాం అంటే, మనం అలా అవ్వాలని. వాళ్ళు చాలా గొప్పవాళ్ళు, వాళ్ళు కారణ జన్ములు, మనం అలా అవ్వలేము అనుకోవటానికి కాదు. మనం అలా అవ్వలేనప్పుడు వాళ్ళ పుట్టుక వేస్ట్. అంతేగా! గురువు దగ్గరకి వెళ్ళేక నీకు ఆ గురువు యొక్క చేతనత్వంతో సంబంధం ఏర్పడాలి.

గురువు దగ్గరకి వెళ్ళేక నీకు ఆ గురువు యొక్క చేతనత్వంతో సంబంధం ఏర్పడాలి

***గురువు యొక్క చేతనత్వంతో సంబంధం ఏర్పడటం అంటే ఏమిటి?***

మీరు కూడా గురువులాగ ప్రవర్తించటం.

64 రోజులలో 64 విద్యలూ నేర్చుకుంటాడు శ్రీకృష్ణుడు.

***ఆ నేర్చుకునేటటువంటి సామర్థ్యం ఎందుకొచ్చింది అంటే శ్రీకృష్ణుడికి,***

అప్పుడు సంస్కారాలు అని ఒక అద్భుతమైనటువంటి మనస్సుని మార్చే ప్రక్రియలు జరుగుతూవుండేవి భారతదేశంలో. ఇప్పుడూ సంస్కారాలు ఉన్నాయి. కానీ, ఆ సంస్కారాలను మనం ఉపయోగించుకోవటం లేదు. దీక్షా సంస్కారం గురించి చెప్తూ, చెప్తున్నాను నేను.

సంస్కారాలు అని ఒక అద్భుతమైన మనస్సుని మార్చే ప్రక్రియలు జరుగుతూవుండేవి భారతదేశంలో

## *సంస్కార ప్రక్రియలు*



ఇప్పుడు మీరు దీక్ష తీసుకోబోతున్నారు, లలితా సాధన యొక్క దీక్ష. కానీ లలితా సాధన యొక్క దీక్ష అంటే, మళ్లా అదేదో క్రొత్త విద్య అనుకోకండి.

కెమిస్ట్రీలో రకరకాల భాగాలు ఉంటాయి. కెమిస్ట్రీ ఉదాహరణే ఎప్పుడూ ఎందుకిస్తారు మాస్టారు అంటే, నాకు వచ్చిన సబ్జక్ట్ అదే కనుక. దాన్ని మీరు దేనికైనా ఉపయోగించుకోవచ్చు. ఫిజికల్ కెమిస్ట్రీ అని, ఆర్గానిక్ కెమిస్ట్రీ అని, ఇప్పుడు బయో కెమిస్ట్రీ అని, ఇది వరకు బయో కెమిస్ట్రీ లేదు ప్రపంచంలో. గత 5, 6 సంవత్సరాలుగానే బయో కెమిస్ట్రీ వచ్చింది. అంటే ఏమిటి? అంతా కెమిస్ట్రీయే. మీరు చూసేటటువంటి దృష్టికోణం మారితే, ఆ కెమిస్ట్రీని ఇంకోలాగ చూస్తారు మీరు. కానీ విషయం మాత్రం కెమిస్ట్రీయే.

ఇంకొక క్రొత్త ధర్మం ఏదైనా ప్రపంచంలోకి వస్తే, అది కూడా ఇప్పుడు తీసుకునే ఈ దీక్షలోకే వస్తుంది

- అలాగే లలిత అన్నా, గాయత్రీ అన్నా, భాగవతం అన్నా, ఈ మూడింటి మీదే మనం కాన్సన్‌ట్రేట్ చేసుకుంటున్నాం. కానీ, ఇంకో క్రొత్త ధర్మం ఏదైనా ప్రపంచంలోకి వస్తే, అది కూడా ఈ దీక్షలోకే వస్తుంది. అది అర్థం చేసుకోండి.

ఈ విద్య నేర్చుకోవటానికి మీకు ఊపిరి పీల్చుకోవటం వస్తే చాలు

***ఈ దీక్ష తీసుకునే హక్కు మీకు ఎందుకు ఉంది అంటే,***

మీరు ఊపిరి పీల్చుకుంటున్నారు కనుక. అంచేత మొత్తము జీవించే టటువంటి ఈ కళ, శ్వాస మీద ఆధారపడి ఉంది. ఎంచేత? బ్రతికున్నవాడు ఊపిరి పీల్చుకుంటాడు కనుక.

***అంచేత ఈ విద్య నేర్చుకోవటానికి మీకు ఏం చదువులు కావాలి?***

ఊపిరి పీల్చుకోవటం వస్తే చాలు.

ఊపిరి పీల్చుకోవటంలో 84 ముఖ్యమైనటువంటి రకాలు ఉన్నాయి

- ఆ ఊపిరి పీల్చుకోవటంలో 84 ముఖ్యమైనటువంటి రకాలు ఉన్నాయని, ఇంకా మాట్లాడితే, 84 లక్షల రకాలు ఉన్నాయని శాస్త్రాలు మనకి చెప్తున్నాయి.

***శాస్త్రాలు అంటే ఏమిటి?***

శ్వాసను అస్త్రముగా మీరు ప్రయోగించగలిగితే శాస్త్రము అవుతుంది. చెప్పింది మళ్ళీ మళ్ళీ అర్థం చేసుకోండి మీరు. శ్వాసను మీరు ఒక అస్త్రముగా ఉపయోగించుకోగలిగితే, ప్రయోగించుకోగలిగితే అది శాస్త్రము అవుతుంది. అది నేర్పకుండా మీరు ఎన్ని పురాణాలు చదివినా, ఎన్ని భగవద్గీతలు చదివినా,

***శ్వాసను అస్త్రముగా ప్రయోగించగలిగితే శాస్త్రము అవుతుంది***

ఎన్ని లలితా సహస్రనామాలు చదివినా, అనుకున్నంత లాభాలు పొందలేరు మీరు. వేస్ట్ కాదది.

ఇన్నాళ్ళ బట్టి, శ్రీకృష్ణుడు నిర్యాణం అయిన తరవాత ఈనాటి వరకు ఆ లలితా సహస్రనామం కాని, గాయత్రీ మంత్రంకాని, యజ్ఞవిధానాలు కాని, అవంతా కూడా కొంత మంది వ్యక్తుల సమూహం కాపాడుకుంటూ వచ్చింది కనుక ఈనాడు వాటిని మనం ఉపయోగించుకోగలుగుతున్నాం. అంతేకదా! అంచేత మీరు చేస్తోన్న సాధనలు ఏమీ తప్పుకాదు. అది చేశారు కనుకే ఈనాడు మనం ఇక్కడ కూర్చోగలిగాం.



శ్రీకృష్ణ నిర్యాణం నుంచి ఈనాటి వరకు ఈ విధానాలను కొంతమంది వ్యక్తుల సమూహం కాపాడుకుంటూ వచ్చింది

- కానీ, ఇక్కడ కూర్చున్నటువంటి మీ మీద ఓ అద్భుతమైనటువంటి బాధ్యత ఉంది. ఏమిటి ఆ బాధ్యత అంటే,

  ముందు మీరు దీనిని సవ్యముగా అర్థము చేసుకుని,
  మీ జీవితాలలో ఆ మార్పుని ప్రవేశింప పెట్టుకుని,
  ఆ మార్పుని ఇతరులకి చెప్పగలగాలి.

- ఇది తెలుసున్నటువంటి వాళ్ళకి ఉద్యోగాలు అక్కర్లేదు, ప్రపంచంలో ఏదీ అక్కర్లేదు వాళ్ళకి.

మీ జీవితాలలో ఆ మార్పుని ప్రవేశింప పెట్టుకుని, ఆ మార్పుని ఇతరులకి చెప్పగలగాలి

***ఎంచేత?***

హరిద్వార్‌కి నేను వెళ్ళినప్పుడు ఋషీకేశ్‌కి కొంచెం పైన ఒక అడివి క్షేత్రం ఉంది. అక్కడొక మర్రిచెట్టు ఉంది. ఆ మర్రిచెట్టుకి ఒక సంచి తగిలించి ఉండేది. ఇప్పుడు లేదది.

***ఆ సంచీ ఎందుకు ఉంది అంటే,***

ఒకనాడు, ఒక 700 సంవత్సరాల క్రిందట ఒక బాబాజీ, ఒక అవధూత ఆ చెట్టు క్రింద తీవ్రంగా గాయపడి పడివున్నాడు. పడివుంటే, ఆ దగ్గరలో ఉన్నటువంటి కోయజాతి వాళ్ళు ఆయన్ని సంరక్షణ చేసి మళ్ళీ నయం చేశారు.

ఇది తెలుసున్నటువంటి వాళ్ళకి ఉద్యోగాలు అక్కర్లేదు

నయం చేస్తే ఆయన చూసింది ఏమిటి అంటే, వాళ్ళకి ఆహారం సమస్యగా ఉంది. ఎక్కడికో వెళ్ళాల్సి వచ్చేది. అప్పుడు హరిద్వార్, ఋషీకేశ్ ఇంత డెవలప్ అయివుండేవి కాదు. అంచేత ఆయన ఏమన్నాడు అంటే, "పిచ్చివాళ్ళలారా! మీరేం గాబరా పడకండి, నాకు ఇలాగ మీరు సహాయం



చేశారు కనుక, ఇక్కడొక సంచీ పెడుతున్నాను నేను, మీకు ఏది కావాలంటే అది ఆ సంచీలో చెయ్యి పెట్టి తీసుకోండి" అన్నాడు.

ఏది కావాలంటే అది. అంచేత అప్పట్నుంచి ఆ ఊరి వాళ్ళు ఎక్కడికీ వెళ్ళలేదు. ఆకలేస్తోంది, వాళ్ళకి ఏం కావాలంటే అది. ఫలానా వాడికి ఏదో రోగం ఉంది, వాడికి తగిన మందు కావాలి, సంచిలో చెయ్యి పెట్టుకోవటం, తీసుకోవటం. మొన్న మొన్నటి వరకూ కూడా ఉందది.

మీకు అన్నీ కావాలి. పాపం ఆ కోయజాతి వాళ్ళు అవసరమైనదే అడిగేవారు

☹ దాని తరవాత మనం వెళ్ళాం, మనం వెళ్ళాక ఆ సంచీ ....

***ఎంచేత?***

మీకు అవసరమైనదీ, అనవసరమైనదీ తెలియదు. అన్నీ కావాలి. పాపం ఆ కోయజాతి వాళ్ళకి అవసరమైనదే అడిగేవారు వాళ్ళు. ఆకలేస్తేనే చెయ్యి పెట్టి తీసుకోవటం. ఏది కావాలంటే అది దొరుకుతుందికదా, నిలవ వుంచుకోవచ్చని తీసుకువెళ్ళి ఇంట్లో దాచుకోవటం, అదీ వాళ్ళు చేయలేదు.

ఒక సంచీ తగిలించి మీ అన్ని కోరికలూ తీర్చగలిగే బాబాలు ఈ కాలంలోనే ఉన్నారు

❄ అలాంటి సంచీ ఒకటి తగిలిస్తేనే మీకు కావలసినవన్నీ దొరికిపోతూ ఉండేటటువంటి బాబాలు ఈ కాలంలోనే ఉంటే, మరి ఆ కాలంలో ఎలాంటి వాళ్ళు ఉండేవారు?

ఆ స్థితికి మీరు ఎదగాలి. ఆ మానసికస్థితి మీరు తెచ్చుకోవాలి.

✪ ఏది అవసరమో, అది మాత్రమే మేము తీసుకుంటాం తప్ప, అనవసరమైనది ఏమీ అడగము అని మీరు కనుక, ఆ మానసికస్థితి తెచ్చుకోగలిగితే, ఇవన్నీ పనిచెయ్యటం మొదలెడతాయి.

అనవసరమైనది ఏమీ అడగము అనే మానసిక స్థితి తెచ్చుకోగలిగితే, ఇవన్నీ పనిచెయ్యటం మొదలెడతాయి

***తప్పు ఎక్కడ జరుగుతోంది అంటే,***

- ప్రక్కింటి వాడి ఇంట్లో టీవీ ఉంది కనుక, మేమూ టీవీ కొనుక్కోవాలి.
- ప్రక్కింటి వాడి ఇంట్లో ఫ్రిజ్ ఉంది కనుక, మేమూ ఫ్రిజ్ కొనుక్కుంటాం.
- ప్రక్కింటి వాడు ఒక అంతస్తు వేశాడు కనుక, నేనూ ఒక అంతస్తు వేసుకుంటాను.

అంతస్తు వేసుకున్నాక నాకు ఫోన్లు వస్తాయి. "కరెక్ట్‌గా అద్దె చెల్లించే వాడు, ఇల్లుని పాడు చేయనివాడికి మాత్రమే మేము అద్దెకిస్తాం సార్! అలాంటి వాడు ఎవడున్నాడో మీరు వెతికి పట్టుకోండి" అని.

***అవసరమైనవి మాత్రమే కోరుకుంటే అన్ని కోరికలూ తీరతాయి***



☺ మీ ఇల్లు అద్దెకివ్వటానికి నేనెందుకు వెతికి పట్టుకోవాలో నాకు ఇంత వరకు అర్థం కాలేదు. కట్టుకున్నది నువ్వు. నేనేం కట్టుకోమనలేదు. అనవసరంగా నువ్వు ఇల్లు కట్టుకున్నావు. కట్టుకున్న తరవాత ఆ ఇల్లుని రక్షించాల్సిన బాధ్యత ఎవరిది అంటే, గురువుది.

గురువు ఏమన్నా పిల్చినాడా?

నవ్వుకుని ఊరుకుంటాడు అంతే.

అవసరమైనది ఏదో, అనవసరమైనది ఏదో నిర్ణయించుకునే స్థితిలో మనుష్యులు లేరు

ఇప్పుడు చిన్నపిల్లలు ఏదో గొంతెమ్మ కోరికలు కోరితే, తల్లి, తండ్రి ఏం చేస్తారు, అనవసరం అనిపిస్తే? ఊహూ అంటే ఏడుపు మొదలెడతారు.

అంచేత "రైట్, రైట్" అంటూ వుండటమే.

రైట్ రైట్‌లే !

ఎదిగిన తరవాత మీకే అర్థమవ్వాలి, ఏది కరెక్టో, ఏది కరెక్ట్ కాదో.

***అంతే మాస్టారు, కోరికలు కోరుకోవటం తప్పా?***

కోరికలు కోరుకోవటం తప్పని ఎవడూ అనలేదు.

అనవసరమైనది కోరుకుంటున్నారు, అవసరమైనది కోరుకోవటంలేదు

ఆకలేస్తే ఆహారం తినాలని, చలి వేస్తే కప్పుకోవాలని ఉంటే, దానికి ఏ గురువూ వద్దనడు. అవసరమైనది ఏదో, అనవసరమైనది ఏదో నిర్ణయించు కునేటటువంటి స్థితిలో మనుష్యులు లేరు.

***ఈనాడు మనుష్యుల జీవితం ఎలా ఉంది?***

అనవసరమైనది కోరుకుంటున్నారు,
అవసరమైనది కోరుకోవటంలేదు.

❀ కష్టాలన్నీ అందువల్ల వస్తున్నాయి తప్ప, భగవంతుడు వల్ల ఏమీ రావటం లేదు. భగవంతుడు వల్ల రోగాలు రావటం లేదు, భగవంతుడు వల్ల మీకు సమస్యలూ రావటం లేదు.

సమస్యలన్నీ మనం తెచ్చిపెట్టుకున్నవి. మనం ఏర్పరచుకున్నవి

సమస్యలన్నీ మనం తెచ్చిపెట్టుకున్నవి. మనం ఏర్పరచుకున్నవి.

ఇది పాకిస్థాను, ఇది ఇండియా అని ఎవరన్నారు? మనం అను కున్నాం. మనం అనుకున్న తరవాత కొట్టుకుచస్తున్నాం ఇప్పుడు. కొట్టుకుచస్తూ, ఎక్కడో ఎవడో అమెరికాలో కూర్చున్నటువంటి వాడిని ఏమంటున్నాం అంటే,

***సమస్యలకు కారణం మన అవివేకమే***



బాబూ నువ్వు మధ్యవర్తిత్వం వహించు అని. అంతా బాగానే ఉంది, కానీ ఇందులో భగవంతుడి తప్పేంటో నాకు అర్థం కాలేదు. "యుద్ధంలో చచ్చి పోయారండి మావాళ్ళు! భగవంతుడు హృదయహీనుడు."

అసలు గీత ఎవడు గీసుకోమన్నాడు?
గీసుకున్న తరవాత ఎందుకు కొట్టుకోవటం?

ఆలోచనా విధానాన్ని కనుక మీరు మార్చేసుకుంటే, అసలు మీకు మృత్యువు రాదు

అర్థమవుతోందా ఏం చెప్తున్నానో.

ఇది మన తప్పుల వల్ల మనకి రోగాలు వస్తున్నాయి. మన ఆలోచనా విధానంలో ఉన్నటువంటి తప్పు ఇది. ఆ ఆలోచనా విధానాన్ని కనుక మీరు మార్చేసుకుంటే, అసలు మీకు మృత్యువు రాదు. అది చెప్తూ, శ్రీకృష్ణుడు గురించి చెప్తూ, ఇదంతా చెప్తున్నాను. మీరు అది గుర్తుంచుకోండి.

❋ సంస్కారాలు శ్రీకృష్ణుడు యొక్క జీవితంలో చాలా ప్రముఖపాత్ర వహిస్తాయి. ఆ సంస్కారాలను మనం మళ్ళీ తిరిగి పునర్జీవింపచేసుకోవాలి. అంటే ఏమిటి? మనం సంస్కరింపబడాలి.

ఆ సంస్కారాలను మనం మళ్ళీ తిరిగి పునర్జీవింప చేసుకోవాలి

***విద్యారంభ సంస్కారం అని చెప్పటంలో ఉద్దేశ్యం ఏమిటి?***

విద్య ఎందుకు నేర్చుకుంటున్నామో తెలుసుకుని చేసుకోవాలి.

***ఇప్పుడు విద్యారంభ సంస్కారం అనగానే ఏం చేసుకుంటాం?***

పలకా, బలపం తీసుకొచ్చి "మాస్టారు, మీరు దిద్దించేయండి!" దిద్దించేస్తాం. దిద్దించేశాక, దాన్ని ఆ విధంగానే ఎలా చదువుకోవాలి, ఏం చెయ్యాలి అనేటటువంటి సంస్కారం మాత్రం ఏర్పరచుకోవటం లేదు మనం. అయిపోయింది అంతే. విద్యారంభ సంస్కారం అంటే ఏమిటంటే, పలకా బలపం తీసుకొచ్చాం, ఒక పువ్వుని తీసుకొచ్చాం. అందులో రంగు రంగుల పువ్వులు తీసుకొస్తాం.

ఆ సంస్కారం యొక్క ప్రభావం మన జీవితం మీద రావాలి

❋ మాస్టారు తెల్లటి బట్టలు వేసుకుంటే, ఆ రంగురంగుల పువ్వులు ఆయన మెడలో వేస్తాం. తరవాత తెల్ల బట్టలు ఖరాబ్ అయిపోతే, ఆ తెల్లబట్టల మీద రంగు అంటుకుంటే పూలతో "ఆయన ఖర్మ, మేమేం చేస్తాం!"

వద్దంటం లేదు అవంతా నేను. మీరు అదే సంస్కారం అనుకొంటున్నారుకాని, ఆ సంస్కారం యొక్క ప్రభావం మన జీవితం మీద రావాలి.



**ఇక్కడ సంస్కారం గురించి నేను చెప్తానెందుకు అంటే,**

అది అర్థమయితేనే ఇవాళ నేను ఇచ్చేటటువంటి దీక్ష అర్థమవుతుంది.

- లేకపోతే దీక్షలు తీసేసుకుంటారుకాని, సంస్కరింపబడరు మీరు. సంస్కరింపబడరు కనుక, ఆ ఫలితాలు రావు.

- ఒకే ఒక సంస్కారము ఇప్పటికీ భారతదేశములో సవ్యంగా ఉంది. అది కూడా నాశనం అయిపోతోంది. మిగతా సంస్కారాలు అసలు ఎప్పుడో పోయాయి.

ఒకే ఒక సంస్కారము ఇప్పటికీ భారతదేశములో సవ్యంగా ఉంది. అది కూడా నాశనం అయిపోతోంది

భవిష్య పురాణంలో 48 సంస్కారాలు గురించి చెప్తాడు. చివరికి అది తగ్గి 32 సంస్కారాలు అయ్యాయి. లలితా సహస్రనామాలలో ద్విజపంక్తి ద్వయోజ్జ్వలా అని ఒక నామం వస్తుంది.

**ద్విజపంక్తి ద్వయోజ్జ్వలా అంటే,**

32 రకాలుగా మీరు సంస్కరింపబడాలి. 32 సార్లు మళ్ళీ మళ్ళీ పుట్టాలి మీరు. ఎందుకంటే, లలితా సహస్రనామంలో 32 మంత్రాల సాధన గురించి ఉంది.

32 రకాలుగా మీరు సంస్కరింపబడాలి. 32 సార్లు మళ్ళీ మళ్ళీ పుట్టాలి మీరు

- సంస్కృతంలో ఉన్నటువంటి 51 అక్షరాలలో 32 ని మాత్రమే సంస్కరింపబడటానికి వీలుగా ఉన్న అక్షరాలు అని ఋషులు తేల్చారు. మిగతా అక్షరాలు సంస్కరింపబడటానికి వీలులేనటువంటి అక్షరాలు.

అది మనం తరవాత అర్థంచేసుకుందాం. ప్రస్తుతానికి నేను చెప్తోన్నది లలిత గురించి అన్నది మీకు అర్థమవటానికి చెప్తున్నాను.

"ఏమిటో మాస్టారు సంస్కారాలు అనేస్తున్నారు! .......!"

సబ్జక్ట్ అంతా ఒకటే అని చెప్పానుకదా! చివరికి 16 సంస్కారాలు మిగిలాయి 32 నుంచి. ఆ 16 సంస్కారాలలో ఇప్పుడు ఒక సంస్కారం మాత్రమే తుమ్మితే ఊడిపోయే ముక్కులాగ ఉంది. మిగతా సంస్కారాలన్నీ కూడా గుంటకట్టి గంట వాయించేశాం మనం. అసలు ఇప్పుడు గంట వాయించే టైమ్ కూడా లేదేమో!

సంస్కరింపబడటానికి మీరు రెడీ కాకపోతే ఏ ఆధ్యాత్మిక విద్యా మీకు వంటబట్టదు

కానీ సంస్కరింపబడటానికి మీరు రెడీ కాకపోతే ఏ ఆధ్యాత్మిక విద్యా మీకు వంటబట్టదు. సంస్కారాత్ ద్విజ ఉచ్యతే.

**ఈనాడున్న సంస్కార ప్రక్రియల యొక్క పరిస్థితి**



ద్విజత్వం అంటే, మళ్ళీ మళ్ళీ పుట్టటం అనేది సంస్కారంలో మార్పు వల్ల మాత్రమే వస్తుంది.

***ఏ సంస్కారం గురించి నేను చెప్తున్నాను,***

పాణిగ్రహణ సంస్కారం గురించి చెప్తున్నాను.

పాణిగ్రహణ సంస్కారంలో ఇద్దరూ కలుస్తారు. ఎలా కలుస్తున్నారు? ఒక కుటుంబంలో ఒక అబ్బాయి, ఇంకో కుటుంబంలో ఇంకో అమ్మాయి. ఈ అబ్బాయిని చాలా కష్టపడి పెంచుతారు. విద్యాబుద్ధులు నేర్పిస్తారు. ఆ అమ్మాయిని చాలా కష్టపడి పెంచుతారు. విద్యాబుద్ధులు నేర్పిస్తారు. నేర్పించిన తరవాత ఒక విశేషమైనటువంటి ముహూర్తంలో వాళ్ళిద్దర్నీ కలుపుతారు. ఒప్పుకుంటారు అందరూ, వీళ్ళిద్దరూ ఈ రోజు నుంచి భార్యాభర్తలు అని.

ద్విజత్వం అంటే, మళ్ళీ మళ్ళీ పుట్టటం అనేది సంస్కారంలో మార్పు వల్ల మాత్రమే వస్తుంది

***ఆ ఒప్పుకున్న మరుక్షణం ఏం జరిగింది సంస్కారం?***

అంత వరకూ ముఖ పరిచయం లేనటువంటి వ్యక్తులు బంధువులైపోతారు. అంతేకదా, పెళ్ళి కాకముందు వాళ్ళు బంధువులు కారు. అందులో ఎరేంజ్‌డ్ మ్యారేజెస్ అంటే అసలు ఎవరు బంధువులు అవుతారో కూడా మనకి తెలియదు. వీళ్ళని చూస్తాం, వాళ్ళని చూస్తాం, వాళ్ళని చూస్తాం. కొన్ని అన్నీ నచ్చుతాయి, కానీ, ఏదో ఒక విషయంలో మనకి నచ్చకపోతే అది నచ్చలేదు అని చెప్పటానికి ఒక అద్భుతమైనటువంటి వేషం ఏం వేస్తాం అంటే, జాతకాలు నప్పలేదు అని.

పాణిగ్రహణ సంస్కారంలో అంత వరకూ ముఖ పరిచయం లేని వ్యక్తులు బంధువులైపోతారు

***ఎంచేతంటే,***

జాతకాలు ఎలా నప్పుతాయో కూడా తెలియదు ఎవడికీ. జాతకాలు చూసేటటువంటి పురోహితుడికీ తెలియదు, జాతకాలు గురించి మాట్లాడుతున్నటువంటి వ్యక్తికీ కూడా తెలియదు ఎలా నప్పాలో.

***ఎంచేతంటే, నప్పాల్సింది ఏమిటి?***

డబ్బు ఇప్పుడు. డబ్బుంటే ఓ.కె. అన్నీ నచ్చిపోతాయి, తమాషా అది. డబ్బు లేదనుకో, అసలు నప్పవు. ప్రశ్న అది కాదుకదా! నప్పాలి, జాతకాలు గురించి మీకు నిజంగా అంత పట్టింపు ఉంటే, ఇంక పూర్తిగా అందులోనే దిగండి. లేదూ అంటే, డబ్బు చూసుకోండి.

కట్నం నచ్చలేదు అని చెప్పటానికి ఒక అద్భుతమైనటువంటి వేషం ఏం వేస్తాం అంటే, జాతకాలు నప్పలేదు అని



"రెండూ చూసుకుంటాం!"

కుదరదు, రెండూ కుదరవు. ఇదైనా చూడండి, అదైనా చూడండి.

"కుదిరిందో లేదో చూడండి మాస్టారు!" అని నాకు చెప్తూవుంటారు.

నేనేం చెప్పేది? డబ్బు నచ్చకపోతే నేను నప్పింది అన్నా మీరు చేసుకోరు. ఇంకెందుకు? అంచేత ఏం చేస్తారు గురువులు, భలే చెప్తారు.

డబ్బు నచ్చకపోతే నేను నప్పింది అన్నా మీరు చేసుకోరు. ఇంకెందుకు?

"మీకు నచ్చిందా?"

"నచ్చింది."

"ఆ, అయితే రైట్, నప్పింది!"

ఏం చేస్తాం, వింటేకదా ఏదైనా చేసేది, చెయ్యకపోయేది. సంస్కారం, సంస్కారం గురించి చెప్తూ చెప్తున్నాను నేను. మీ మనస్సులు కరెక్ట్‌గా మారాలి.

అంచేత పెళ్ళి సంబంధం కుదుర్చుకున్న వెంటనే, అంత వరకు ఏ విధమైనటువంటి పరిచయం లేనటువంటి వాళ్ళు, జీవితాంతము ఒక బంధంలో బంధింపబడతారు.

ఆ బంధుత్వం ఉండేది పెళ్ళి ఒక్క రోజేనా? జీవితాంతం ఉంటుంది

- భార్యాభర్తలు మాత్రమే కాదు. ఈ కుటుంబంలో కొంత మంది, ఆ కుటుంబంలో కొంత మంది, కొన్ని వందల మంది ఒక విశేషమైనటువంటి బంధుత్వంలో బంధింపబడిపోతారు. సంస్కారం అది.

***అది ఎన్నాళ్ళు ఉంటుంది?***

పెళ్ళి ఒక్క రోజేనా?

జీవితాంతం ఉంటుంది.

ఒక జీవితాంతమే కాదు, జన్మజన్మలకి ఉంటుంది దీక్ష అన్నది

***మరి దీక్ష తీసుకున్నాక ఆ బంధం ఎన్నాళ్ళుండాలి?***

ఒక జీవితాంతమే కాదు,

జన్మజన్మలకి ఉంటుంది దీక్ష అన్నది.

***ఈ జన్మలోనే నాకు పెద్ద డౌటు ఏమిటంటే,***

చాలా మందికి దీక్ష తీసుకున్న తరవాత వాళ్ళు దీక్ష తీసుకున్నట్టే గుర్తుండదు. తరవాత సంగతి తరవాత చూద్దాం.

**పెళ్ళి అనేది నూరేళ్ళ పంట అయితే, దీక్ష అనేది జన్మజన్మల భాగ్యం**



❋ అంచేత మనస్సుల్ని మార్చేటటువంటిది సంస్కారము. మనస్సు మారి పోవాలి సంస్కరింపబడిన తరవాత.

ఇంజనీరింగ్ దీక్షలోకి దిగుతాడువాడు, ఇంజనీరింగ్ కాలేజీలో జాయి నవుతాడు. ఎలా మారాలి వాడు? ఇంజనీర్‌గా మారాలి. గ్యారంటీ కదా!

***ఇంజనీరింగ్‌లో జాయినయ్యాడు అంటే,***

గ్యారంటీగా వాడు ఇంజనీర్ అవుతాడు. ఇప్పుడు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి. ఫెయిలయిపోయినా పర్వాలేదు, మళ్ళీ మళ్ళీ వాడికి ఆ దీక్ష ఉంటే, పట్టుదల ఉంటే, పూర్తిచేస్తాడు దాన్ని వాడు. పూర్తిచేసి ఇంజనీర్ అవుతాడు.

ఫెయిలయిపోయినా పర్వాలేదు. వాడికి ఆ దీక్ష ఉంటే, పట్టుదల ఉంటే, మళ్ళీ మళ్ళీ ప్రయత్నించి ఇంజనీర్ అవుతాడు

***అంచేత ఇప్పుడు మీరు ఈ అమృతత్వ విద్య యొక్క దీక్ష తీసుకుంటే,***

కచ్చితంగా మీకు అమృతత్వం రావాలి. వచ్చితీరాలి.

ఒక రోజులో మాత్రం రాదు.

***ఎందుకు ఒక రోజులో రాదు?***

ఇంజనీర్‌లాగ ఆలోచించాలి అంటే, మీరు కనీసం ఒక ఐదారు సంవత్సరాల పాటు రాత్రీ పగలు ఆ ఆలోచనా విధానం మీదే ఉండాలి.

ఇప్పుడు మీరు ఈ అమృతత్వ విద్య యొక్క దీక్ష తీసుకుంటే, కచ్చితంగా మీకు అమృతత్వం రావాలి

***ఆ ఆలోచనా విధానం మీదే ఉండాలి అంటే ఏమిటి?***

దానికి సంబంధించినటువంటి పుస్తకాలు చదవాలి మీరు. ఆ పుస్తకాలు మీకు ఎంత వంటబట్టాయో అని తెలిపేటటువంటి పరీక్షలు మీరు వ్రాసుకుంటూవుండాలి. అంచేత ఈ రోజు నుంచి ప్రతీ రోజు రాత్రి ఒక క్వశ్చన్ పేపర్ మీకు వస్తూవుంటుంది.

ఈ రోజు నుంచి ప్రతీ రోజు రాత్రి ఒక క్వశ్చన్ పేపర్ మీకు వస్తూవుంటుంది

***ఆ క్వశ్చన్ పేపర్ ఏమిటి?***

క్వశ్చన్ చెప్పానుకదా,

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

ఓ సంజయా! నా వారలగు దుర్యోధనాదులును, పాండుపుత్రులగు ధర్మరాజా దులును యుద్ధముచేయు కుతూహలముతో పుణ్యభూమియగు కురుక్షేత్రమున జేరి యేమి చేసిరి?



***సంజయా అంటే,***

ఏది మంచిదో చెప్పేటటువంటి మనస్సు.

డయాబెటిస్ ఉంది, స్వీట్ తినకూడదు. వీడేం చేస్తాడు? స్వీటే తింటాడు. డయాబెటిస్ తగ్గలేదు అంటాడు.

❋ డయాబెటిస్ ఉన్నవాళ్ళు స్వీట్ ముట్టుకోకపోతే అసలు వాడికి డయాబెటిస్ గ్యారంటీగా ఉండదు, మందులు వాడక్కర్లేదు వాళ్ళు.

స్వీట్ ముట్టుకోకపోతే డయాబెటిస్ గ్యారంటీగా పోతుంది. మందులు వాడక్కర్లేదు వాళ్ళు

పళ్ళు మాత్రమే తిన్నాడనుకోండి, ఇంక అసలు వాడికి డయాబెటిస్ ఉండదు. ఇంకేం ముట్టుకోకూడదు వాడు. గ్యారంటీగా డయాబెటిస్ ఉండదు వాడికి. కానీ ఆ విషయం డాక్టర్లు చెప్పరు, చెప్పినా మీరు వినరు.

***డాక్టర్ల యొక్క అదృష్టం ఏమిటంటే,***

మీరు. అంటే, మీరు ఆత్మత్యాగం చేసి, బలిదానం చేసుకుని మీ రోగాలను అలా పెంచుకుంటూ డాక్టర్లను పోషిస్తారు పాపం

***ఎందుకు పోషిస్తారు అంటే,***

మీరు ఆత్మత్యాగం చేసి, బలిదానం చేసుకుని మీ రోగాలను అలా పెంచుకుంటూ డాక్టర్లను పోషిస్తారు పాపం

పాపం వాళ్ళు లక్షలు ఖర్చుపెట్టి ఆ విద్య నేర్చుకున్నప్పుడు, అది పనికిరాని విద్యే కావచ్చు. మరి వాళ్ళు జీవించాలికదా! మరి వాళ్ళు జీవించాలి అంటే ఏం చెయ్యాలి? మరి మీరు రోగగ్రస్తులై ఉండాలి.

❋ అంచేత మీరు చాలా ఆత్మత్యాగం చేసుకోగలిగేటటువంటి వ్యక్తులే, కానీ మొట్టమొదటి రూల్ ఏమిటంటే,

మీరు ఆత్మత్యాగం చేసుకోకండి.
మీరు రోగగ్రస్తులు కాకండి.

మీరు ఆత్మత్యాగం చేసుకోకండి. మీరు రోగగ్రస్తులు కాకండి

ఈ ప్రశ్నకి జవాబు,

*ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః*
*మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ.* (భ.గీ. 1 - 1)

❂ రోగం ఉన్నా, రోగాన్ని పెంచేటటువంటి పనులు చేస్తున్నటువంటి వాడు కౌరవుడు. ఇది చేయకూడదు కనుక మేము చెయ్యము అనేటటువంటి వాళ్ళు పాండవులు.

**ఆత్మత్యాగం చేసుకుని రోగగ్రస్తులు కాకండి**



ఈ రోజు మీరు చేయవలసినది చేశారా?చేయ దలచినది చేశారా?

- అంచేత ఈ రోజు మీరు చేయవలసినది చేశారా? చేయదలచినది చేశారా?

ఈ ప్రశ్న మీరు ప్రతీరోజు వేసుకుంటే,
మీ సంస్కారాలు మారతాయి.

- చాలా తప్పులు చేస్తూవుంటాం మనం. ఆహారము అవసరమైనప్పుడు, అవసరమైన పరిమాణములో ఒకేచోట తీసుకునే అలవాటు చేసుకోండి.

ఎవరింటికో వెళ్ళాం, పని అయిపోయింది. లేవబోతూ ఉంటే, ఉండండి సార్, టీ పెడుతున్నాం. కూర్చుండి పోతాం. కుదరదు.

***మీరు ఈ విద్యలోకి ప్రవేశించాలి అంటే,***

- మీ ఆహార విహారాలు పరిపూర్ణముగా మీ కంట్రోల్‌లో ఉండాలి తప్ప, బయట వాళ్ళ కంట్రోల్‌లో ఉండకూడదు.

మీ ఆహార విహారాలు పరిపూర్ణముగా మీ కంట్రోల్‌లో ఉండాలి తప్ప, బయట వాళ్ళ కంట్రోల్‌లో ఉండకూడదు

ఉపవాసం చేద్దామనుకున్నారు వారానికి ఒకరోజు. ఉపవాసం చేస్తున్నారు. అప్పుడే బంధువులు వచ్చారు మీ ఇంటికి. సరే, బంధువులకి వంట అదీ చేశారు, పెట్టారు.

"రండి సార్, మీరూ కూర్చోండి, మీ ఇంటికి మేము వచ్చాంకదా!"
"కాదండీ, ఇవాళ నాకు ఉపవాసం. నేను తినకూడదు."

"మేము వచ్చినా తినరా?"

అదేం బంధుత్వమో నాకు తెలియదు,
తగలడేటటువంటి బంధుత్వం!

అదేం బంధుత్వమో నాకు తెలియదు, తగలడేటటువంటి బంధుత్వం!

- అర్థం చేసుకోండి మీ మనస్సులు ఎలా మారాలో. దీక్ష గురించి చెప్తున్నాను నేను. దీక్ష తీసుకోదల్చుకున్నప్పుడు, ఈ విద్యను నేర్చుకోదల్చుకున్నప్పుడు మీరు చాలా కఠోరమైనటువంటి నియమాలలో మిమ్మల్ని మీరు బంధించుకోవాలి మొదట్లో. తరవాత అదే మీకు అలవాటయి పోతుంది.

"మేము వచ్చినా మీరు భోంచేయరా?" అంటే, మీకు కూడా కావలసింది అదే. "అహహ హహ హహహా" అంటారు, కూర్చుండి పోతారు.

**చేయవలసిన పని, చేయదలచిన పని**

మరి కుదరదది. నియమాలు పెట్టుకోండి, నియమాలు ఆచరించారో లేదో చూసుకోండి.



ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 - 1)

- ఆ తప్పులన్నీ చేస్తూనే ఉంటాం మనం. చేసిన తప్పులే చేస్తూవుంటాం, ఏమీ నిరాశ చెందక్కర్లేదు. నడక నేర్చుకునేటప్పుడు అనేకసార్లు పడతాం మనం. పడ్డాం కనుక, నాకు నడక రాదులే ఇంక అని మానేసుకుంటే, ఎప్పటికీ నడకరాదు.

పడ్డాం కనుక, నాకు నడక రాదులే ఇంక అని మానేసుకుంటే, ఎప్పటికీ నడకరాదు

నడక నేర్చుకోవటంలాంటిదే ఇది కూడా.

- అంచేత ఎన్ని రకాల తప్పులు జరిగినా, ఎన్ని సార్లు మనం పడిపోతూ వున్నా, ప్రతీరోజు రాత్రి ఈ ప్రశ్న వేసుకుంటూ, నిజంగా మనస్ఫూర్తిగా ప్రయత్నం చేస్తూవుంటే, కచ్చితంగా ఒక సంవత్సరం లోపల మీరు మారిపోతారు.

దాన్ని దీక్ష అంటాం.

దీక్షగా చేయటం అంటే ఏమిటంటే, పట్టుదలగా చేయటం అని అర్థం

***దీక్షగా చేయటం అంటే ఏమిటంటే,***

పట్టుదలగా చేయటం అని అర్థం.
అదీ దీక్ష ఇవ్వటం అంటే.

అర్థమవుతోందా దీక్ష అంటే ఏమిటో.

- సవ్యమైనటువంటి అవగాహన మిస్ కాకుండా నిరంతరము మీరు గుర్తుచేసుకుంటూవుంటే, చివరికి సవ్యమైనటువంటి అవగాహనకి మీరు ప్రతిస్పందిస్తారు తప్ప, తప్పు అవగాహనకి ప్రతిస్పందించరు.

అదీ దీక్ష అంటే. ఏది ఉచితమో, అది మాత్రమే చేస్తాము అని.

ఏది ఉచితమో, అది మాత్రమే చేస్తాము! అదీ దీక్ష అంటే

అంచేత యశోదా నందుల దగ్గరకి పంపించేశాక, నామకరణ సంస్కారం చేయాల్సొచ్చింది. నామకరణ సంస్కారం చేయటానికి కులగురువు మాత్రమే నామకరణ సంస్కారం చెయ్యాలి. బయటవాళ్ళు ఎవరూ చేయటానికి వీలులేదు.

**దీక్షగా చేయటం అంటే పట్టుదలగా చేయటం**



### ఎంచేత కులగురువు మాత్రమే చెయ్యాలి?

ఆ కులంలో వంశపారంపర్యంగా ఏయే పేర్లతో ఏయే విధమైనటువంటి ఫలితాలు వాళ్ళ పిల్లలకి వస్తున్నాయో అతనికి తెలుసు.

- జ్యోతిశ్శాస్త్రంలో విపరీతమైనటువంటి ప్రవేశం ఉండి, సాధన సంపత్తి కలిగినటువంటి వ్యక్తులు ఎవరికి వాళ్ళకి పురోహితులుగా ఉండేవారు.

*జ్యోతిశ్శాస్త్రంలో విపరీతమైన ప్రవేశం ఉన్న వ్యక్తులు కులగురువులుగా ఉండేవారు*

రఘుకులానికి ఒక పురోహితుడు, తెలుసుకదా. అలాగే గర్గాచార్యుడు వసుదేవుని ఇంటి పురోహితుడు. అంచేత పేరు పెట్టాలి అంటే, ఎవరు పడితే వాళ్ళు పేరు పెడితే ఒప్పుకోరు. అతనే పెట్టాలి. సరే, అడిగారు, “బాబూ! మరి నువ్వు మా కృష్ణుడికి, బలరాముడికి పేరు పెట్టాలి.”

### కంసుడు ఏం చేస్తున్నాడు అప్పుడు?

చిన్నపిల్లలు అందర్నీ చంపేస్తున్నాడు. ముఖ్యంగా వసుదేవుడితో లింక్ ఉంది ఈ పిల్లవాడికి అంటే, గ్యారంటీగా తెలిసిపోతుందికదా!

*పిల్లవాడి ప్రాణం పోయినా పర్వాలేదుకాని, నామకరణ సంస్కారం మాత్రం ఆ కులగురువే చెయ్యాలి*

“అయినా కూడా తెలిస్తే తెలియనియ్యగాక, పేరు మాత్రం నువ్వు పెట్టాల్సిందే. ఎంచేతంటే, నువ్వు పేరు పెడితేనే ఆ బాలకుడు కరెక్ట్ లైన్‌లో పడతాడు.” అంచేత నందుడు దగ్గరకి గర్గాచార్యుడే వచ్చి ఆవుల్ని కట్టే కోష్టంలో రహస్యంగా నామకరణ సంస్కారం చేయిస్తాడు.

అంటే, పిల్లవాడి ప్రాణం పోయినా పర్వాలేదుకాని, నామకరణ సంస్కారం మాత్రం ఆ కులగురువే చెయ్యాలి.

### ఎలాంటి కులగురువు?

*కులగురువు ఆ పేరు పెట్టాడు కనుకే ఆ పిల్లవాడు అంత గొప్పవాడు అయ్యాడు*

అతను పేరు పెట్టాడు కనుకే ఆ పిల్లవాడు అంత గొప్పవాడు అయ్యాడు. సంస్కారం, నామకరణ సంస్కారం. అలా నామకరణ సంస్కారం చేసినటువంటి ఆ కృష్ణుడు చివరికి ఏ స్థితికి ఎదిగాడు అంటే, 64 రోజులలో 64 విద్యలూ సాందీపని అనే ఆ గురువు దగ్గర ఉజ్జయినిలో నేర్చుకున్నాడు.

నేర్చుకున్న తరవాత అక్కడ నుంచి ప్రభాసతీర్థానికి గురువు తీసుకుని వెళ్ళాడు. ప్రభాసతీర్థంలో జరిగిన సంఘటన గురించి, దీక్ష అంటే ఏమిటో చెప్తున్నాను నేను. ఇలాగే సముద్రపు ఒడ్డున గురువు చాలా విచారంగా కూర్చున్నాడు.

*ఎందుకు విచారంగా కూర్చున్నాడు అంటే,*

ఇంకా నా శిష్యుడు నేర్చుకోవలసింది నేర్చుకోలేదేమో,
నేను ఇంకా చెప్పలేదేమో!



కృష్ణుడు ఏమంటాడు, "నేను అన్నీ నేర్చేసుకున్నానుకదా, దక్షిణ అడగండి" అంటాడు. అడుగుదామా వద్దా అని గురువుకి అనుమానం. "అడిగాననుకో, చిన్న కుర్రాడు, 64 రోజుల్లోనే నేర్చేసుకున్నాడు విద్య మాత్రం, అందులో డౌటేం లేదు. ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు ఒప్పజెప్పేస్తాడు శాస్త్రాలు, అందులో డౌటేం లేదు."

ఇంకా నా శిష్యుడు నేర్చుకోవలసింది నేర్చుకోలేదేమో, నేను ఇంకా చెప్పలేదేమో!

*ఎలా అప్పజెప్తారు?*

ఒక హరికథ చెప్తున్నాట్ట ఒకతను. అందులో వాడు చెప్పాడు పాపం, ఉల్లిపాయలు మంచిదికాదు, ఉల్లిపాయలు తినొద్దు అని చాలా రకరకాలుగా చెప్పాడు. దురదృష్టవశాస్తూ, ఆ హరికథ వినటానికి అతని భార్య కూడా వచ్చింది. సాధారణంగా భార్యలు, బంధువులు రారు. కదా! కొడుకు లెక్చర్ ఇస్తూవుంటే, తండ్రి రాడు. తండ్రి లెక్చర్ ఇస్తూవుంటే, కొడుకు రాడు.

పాటించకపోతే ఎంత గొప్ప లెక్చర్ అయినా మన హరికథగానే మిగిలిపోతుంది

*ఎంచేతంటే,*

రోజూ వినేదేగా ఇంటి దగ్గర గందరగోళం. మళ్ళా ఏం వింటాం అని. కానీ, ఈ హరికథలో జరిగినటువంటి గొప్ప విశేషం ఏమిటంటే, ఆయన భార్య కూడా వచ్చింది దురదృష్టవశాస్తూ. వింది, ఉల్లిపాయలు మంచిది కాదని. మా ఆయన ఇంత గొప్పగా చెప్తాడా! అనుకుంది. ఆ రాత్రి ఉల్లిపాయలు వేసిన కూర చేద్దామనుకుంది. మరి ఇప్పుడు కుదరదుకదా, చెప్పాడుకదా భర్త, అంచేత ఉల్లిపాయలు వెయ్యలేదు.

సరే, రాత్రి భోజనానికి వచ్చాడు. భార్య కూర వడ్డించింది. "ఛ! వెధవ కూర, నేను తినను, ఉల్లిపాయలు వెయ్యలేదు ఏమిటి?" అన్నాడు. "మీరే కదండి చెప్పారు, ఉల్లిపాయలు వెయ్యొద్దన్నారు, అంచేత వెయ్యలేదు."

"అది ఇతరులకి చెప్పటానికి. అది కూడా చెప్పటానికి మాత్రమే, నువ్వు
వినేవాళ్ళు అందరూ ఇది పాటిస్తారు అనుకుంటున్నావా ఏమిటి?
నువ్వు అలాంటి అపోహలు ఏం పెట్టుకోకు!"

అది కూడా చెప్పటానికి మాత్రమే, వినేవాళ్ళు అందరూ ఇది పాటిస్తారు అనుకుంటున్నావా ఏమిటి?

**ఇది కూడా హరికథలేనా, కొంచెమయినా మనస్సుని మళ్ళించగలమా!**



❋ పాటించదల్చుకుంటే ఒకసారి వింటే చాలు. ఇంక చేసేదేం ఉంది? రెండోసారి చెప్పటానికి ఏం లేదు అసలు ఆధ్యాత్మిక జగత్తులో. అంతే కదా, ఎన్నిసార్లు విన్నా ఏముంది? ఒకటేకదా!

"అంచేత అలాంటి పిచ్చిపనులు చెయ్యబాక!
మీరు ఆచరించేసి, గురువులు చెప్పినట్టు అందరూ ఆచరించటం మొదలెడితే, అసలు చెప్పేవాడు ఎవడు, వినేవాడు ఎవడు?
అంచేత సర్వనాశనం అయిపోతుంది, కులక్షయం అయిపోతుంది.
అంచేత వద్దు, ఆచరణ మాత్రం చెయ్యొద్దు!
అంచేత మళ్ళీ ఉల్లిపాయ వేసి చెయ్యి, నేను ఆగుతానులే, ఎంత, ఒక అరగంటలో చేసేస్తావు" అన్నాడు.

పాటించదల్చుకుంటే ఒకసారి వింటే చాలు. రెండోసారి చెప్పటానికి ఏం లేదు అసలు ఆధ్యాత్మిక జగత్తులో

❋ అంచేత ఇక్కడ దీక్ష తీసుకున్న తరవాత మీరు మళ్ళా మొదటికొచ్చారను కోండి ఇంటికెళ్ళాక, ఎన్ని సంవత్సరాలు విన్నా ఇంతే. కానీ ఏం చెప్తున్నానో మీరు సవ్యంగా అర్థం చేసుకుంటే? ........

అంచేత సాందీపని మహర్షికి ఆ అనుమానం వచ్చింది. వీడు చిన్న కుర్రాడు, కరెక్ట్‌గానే నేర్చుకున్నాడు అంతా కూడా ఈ 64 రోజుల్లో. కరెక్ట్‌గానే జీవించాడు కూడాను. కానీ ఇంటికెళ్ళాక అలా జీవిస్తాడా, జీవించడా?

కరెక్ట్‌గానే నేర్చుకున్నాడు ఈ 64 రోజుల్లో. కానీ ఇంటికెళ్ళాక అలా జీవిస్తాడా, జీవించడా?

♣ రాబోయేటటువంటి యుగము, రాబోయేటటువంటి రోజులు స్త్రీలకి సంబంధించిన రోజులు అని మహర్షులు అందరూ చెప్తున్నారు. ఆధ్యాత్మికవేత్తలు చెప్తున్నారు, భౌతిక శాస్త్రవేత్తలు కూడా చెప్తున్నారు.

***ఎంచేతంటే,***

స్త్రీలలో ఉన్నటువంటి ఒక అద్భుతమైన లాలిత్యము!

***లలితా సహస్రనామానికి స్పెషల్ హక్కు ఎవరికి ఉంటుంది అంటే,***

స్త్రీలకి ఎక్కువ ఉంటుంది.

రాబోయే యుగము, రాబోయేటటువంటి రోజులు స్త్రీలకి సంబంధించిన రోజులు

గురుపత్ని తన భర్త యొక్క ఈ మానసికస్థితిని అర్థం చేసుకుంది. అంచేత కృష్ణుడ్ని పిలిచింది. "నాయనా, కృష్ణా! గురువుగారు పెద్ద అయోమయంలో ఉన్నారు. మా ఆయన సంగతి నాకు తెలుసు. తను పాఠం చెప్పారు కనుక, కృష్ణను ......."

***రాబోయేటటువంటి రోజులు స్త్రీలకి సంబంధించిన రోజులు***

చదువు చెప్పినవాడే క్వశ్చను వేశాడనుకోండి, తప్పుకదా! అంచేత క్వశ్చన్ పేపరు బయటవాడు ఎవడో సెట్ చేస్తాడు. దాని తరవాత ఏం సెట్ చేశాడో చూసుకుని, ఆ విధంగా క్వశ్చన్ పేపర్ లీక్ అయిపోయి గందరగోళం జరగటం కలియుగ ప్రభావం. అక్కడ క్వశ్చన్ పేపర్ లీక్ కాకూడదుకదా!



" ....... అంచేత ఆయన చెప్పరు క్వశ్చన్ ఏమిటో. అంచేత నేను చెప్తున్నాను క్వశ్చన్. విను నాయనా జాగ్రత్తగా"

"ఇదే ప్రభాసతీర్థములో కొన్ని సంవత్సరాలు క్రిందట గురువుగారి యొక్క కొడుకు సముద్రంలో మునిగిపోయాడు. చనిపోయాడు. చాలా సంవత్సరాలు అయింది. అతన్ని నువ్వు తిరిగి తీసుకు రాగలవా?"

ఆధ్యాత్మిక విద్య అంటే చనిపోయిన వాళ్లని బ్రతికించగలిగే విద్య

⇨ అదీ కృష్ణతత్వం అన్నా, లలితాతత్వం అన్నా, ఆధ్యాత్మిక తత్వం అన్నా. చనిపోయిన వాళ్ళని బ్రతికించగలిగేటటువంటి విద్య.

➡ అసలు ఆ యాంగిల్లోనే ఆలోచించరు మీరు. మీకు వచ్చిన రోగాలు పోగొట్టుకోవటానికి చూస్తారు తప్ప, రోగాలు పోగొట్టుకోవటం ఏమిటి? అసలు రోగాలు రాకూడదు.

రోగాలు పోగొట్టుకోవటం ఏమిటి? అసలు రోగాలు రాకూడదు

కచ్చితంగా రాబోయేటటువంటి రోజులలో పోలీసులు ఉండరు.

మిలట్రీవాళ్ళు ఉండరు.

హాస్పిటల్స్ ఉండవు.

***ఎప్పుడు?***

మీరు ఇవాళ నేను చెప్తోన్న ఈ దీక్షను సవ్యంగా అర్థం చేసుకుంటే.

***సవ్యంగా అర్థం చేసుకోవాలి అంటే,***

మీ మనస్సులు మారిపోవాలి. మనస్సు మారితే చాలు, మిగతావంతా సరిపోతాయి. మనస్సు మారిపోతే చాలు, అంతకంటే ఇంకేం చేయక్కర్లేదు.

కచ్చితంగా రాబోయే రోజులలో పోలీసులు ఉండరు. మిలట్రీవాళ్ళు ఉండరు. హాస్పిటల్స్ ఉండవు

"అంతేనా?" అన్నాడు శ్రీకృష్ణుడు. తెలుసుకదా కథ, తీసుకుని వస్తాడు, సముద్రంలోకి వెళ్ళి తీసుకుని వస్తాడు. ఆ తీసుకుని రావటంలోనే శ్రీకృష్ణుడికి పాంచజన్యము అని ఒక శంఖం దొరుకుతుంది. పాంచజన్యము అంటే, ఐదింట్లో పుట్టినది. పాండవులు మన వెన్నుపూసలో ఉన్నటువంటి ఐదు



చక్రాలు అని చెప్పాను నేను మీకు. శ్రీకృష్ణుడు ఊదే పాంచజన్య శంఖం అంటే అది.

♠ అంచేత మీ జీవితము ఇంద్రియాల అనుభూతికి, ఇంద్రియాల సుఖాలకి మాత్రమే కాకుండా,

మీ వెనకాతల వెన్నుపూస మీద ఉన్నటువంటి ఐదు చక్రాలకి అను గుణ్యంగా కనుక మీరు జీవించగలిగితే, మీకు మృత్యువు ఉండదు.

వెన్నుపూస మీద ఉన్న ఐదు చక్రాలకి అనుగుణ్యంగా కనుక మీరు జీవించగలిగితే, మీకు మృత్యువు ఉండదు

స మృత్యుం తరతి

స మృత్యుం తరతి

స మృత్యుం తరతి

కచ్చితంగా వాడు మృత్యువుని దాటేస్తాడు.

వాడు మృత్యువుని దాటేస్తాడు.

**కానీ, మన ఆలోచనా విధానంలో ఉన్న రోగం చెప్తానే,**

స మృత్యుం తరతి
స మృత్యుం తరతి
స మృత్యుం తరతి

మళ్ళీ మొదటికి వస్తాం. అంటే ఏమిటి, మీకు మృత్యువు రాకూడదు అంటే, నువ్వు చనిపోకూడదు అనుకుంటావు.

శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పినటువంటి సాంఖ్యయోగంలో "అసలు చచ్చేవాడు ఎవడయ్యా?" అన్నాడు. "నువ్వు పండితుడిలాగా మాట్లాడు తున్నావు, అసలు చావు ఎవరికొస్తోంది?"

నీ శరీరం చనిపోతుందికాని, నువ్వు చావవు అనే
మానసికస్థితి వస్తే నీకు అమృతత్వం వచ్చిందనే.

నీ శరీరం చనిపోతుందికాని, నువ్వు చావవు అనే మానసికస్థితి వస్తే నీకు అమృతత్వం వచ్చిందనే

మొత్తము లలిత ఆ విధానాన్ని చెప్తుంది. నువ్వు చావవు అసలు ఎప్పుడూ. నీ జీవితం కంటిన్యూ అవుతూనే ఉంటుంది.

**చచ్చిపోయేది ఏమిటి?**

శరీరము!

అది ఎప్పుడైనా చస్తుంది. ఇవాళ కాకపోతే రేపైనా చస్తుంది.

జ్ఞానేశ్వరుడు మహారాష్ట్రలో భగవద్గీత మీద చాలా ప్రామాణికమైనటు

**కచ్చితంగా మనిషి మృత్యువుని దాటేస్తాడు**



వంటి గ్రంథం వ్రాశాడు. జాతి, మత, కుల, లింగ, వయోభేదాలు లేకుండా అందరూ భగవతత్వాన్ని పొందటానికి అర్హులే అని అప్పుడే చెప్పాడాయన. అది ఇంకా ఇప్పుడూ చెప్పుకుంటున్నాం. ఇందాక నేను చెప్పినట్టే, ఉల్లిపాయ తినకూడదు అంటూనే ఉంటాం, ఉల్లిపాయ తింటూనే ఉంటాం. అలాగ అప్పట్నుంచి ఇప్పటి వరకు చెప్పుకుంటూనే ఉన్నాం. అయినా మనం మారం.

"నా భౌతిక జీవితానికి, నా భౌతిక శరీరానికి సంబంధించిన మార్పులు వస్తేనే ....." వాటికి అంతు లేదు. కోరికలకు అంతు ఎప్పుడూ ఉండదు.

కోరికలకు అంతు ఎప్పుడూ ఉండదు

***నేను చెప్పానుకదా,***

ఎంసెట్ టూ ఎంసెట్. అంతే.

నా దగ్గరకి వచ్చేటటువంటి సమస్యలకి కూడా పెద్ద విశేషాలు ఏం ఉండవు. ఏమంటారు, "మా పిల్లవాడికి బాగా చదువురావాలి అని మీరు ఆశీర్వదించండి మాస్టారు!" అంటారు. వేషాలు!

***మీకు కావలసింది ఏమిటి?***

మీ పిల్లవాడికి చదువురావటం కాదు, మంచి ఉద్యోగం.

అంటే బాగా అడుక్కుతినేటట్టు చేయండి మాస్టారు అని
అడుగుతున్నారు మీరు.
అంతేగా ఉద్యోగం అంటే.

ఉద్యోగం ఇచ్చేటటువంటి వాడు నువ్వు అక్కర్లేదు ఫో అంటే
నీ చదువు వేస్ట్.

ఉద్యోగం ఇచ్చేటటువంటి వాడు నువ్వు అక్కర్లేదు ఫో అంటే నీ చదువు వేస్ట్

సడన్‌గా ఇంత పెద్ద కంప్యూటర్ టెక్నాలజీ ఏజ్‌లో ఇప్పుడెవడూ కంప్యూటర్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నేర్చుకోవటం లేదు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎందుకు నేర్చుకోవడం లేదంటే, ఉద్యోగం అడుక్కోవటానికి అది పనికిరావట్లేదు

***ఎందుకు నేర్చుకోవటం లేదు అంటే,***

అడుక్కుతింటానికి అది పనికిరాదు.

***ఏం అడుక్కోవటానికి?***

ఉద్యోగం అడుక్కోవటానికి.

మీ మానసికస్థితి చూసుకోండి.

**ఆత్మ యొక్క అభిమాని బానిస బ్రతుకును బ్రతకలేడు**



- ఆ మానసికస్థితి ఉన్నంత వరకూ మీకు అమృతత్త్వ విద్య ఏం పని చేస్తుంది? రాదు.

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః (భ.గీ. 2-23)

ఈ ఆత్మను ఆయుధము లెవ్వియును ఛేదింపజాలవు. అగ్ని దహింపజాలదు. నీరు తడుపజాలదు. గాలి యెండింపజాలదు.

బానిస మానసికస్థితి ఉన్నంత వరకూ మీకు అమృతత్త్వ విద్య ఏం పని చేస్తుంది? రాదు

ఈ ఐదు తత్త్వాలు, పృథ్వీతత్త్వంకాని, జలతత్త్వంకాని, అగ్నితత్త్వంకాని, వాయుతత్త్వంకాని, ఆకాశతత్త్వంకాని, నీలో ఏ విధమైనటువంటి మార్పు తేలేదు.

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ. (భ.గీ. 2-22)

శరీరాల మీద నుంచి దృష్టి మళ్ళించండి

చినిగిపోయిన పాతబట్టలను విడిచి మనుజుడు ఇతరములగు క్రొత్తబట్టల నెట్లు ధరించుచున్నాడో, అట్లే దేహియగు ఆత్మయు శిథిలములైన పాత శరీరములను వదలి ఇతరములగు క్రొత్తశరీరములను ధరించుచున్నాడు.

నిన్న ఒక డ్రెస్ వేసుకున్నాను, ఇవాళ ఒక డ్రెస్ వేసుకున్నాను. కదా! నేను మారలేదుగా. "లేదు మాస్టారు! మీరు ఆ డ్రెస్ వేసుకొస్తేనే వింటాం" అనటంలేదుకదా! హనుమంతుడు కూడా ఆ వేషాలు వేశాడు. కృష్ణుడు కనిపిస్తే, నహి జానతా. నువ్వు రాముడిలాగ వస్తేనే వింటాను అన్నాడు. సరే ఏం చేస్తాడు? అలాంటి శిష్యులు ఉంటే, పోనీలేవయ్యా, నువ్వు చిన్న కోరికేకదా కోరుతున్నావు అని వాళ్ళు వేషాలు కూడా మారుస్తారు.

ఇది మనకి తెలియని వేదాంతమా?

- శరీరాల మీద నుంచి దృష్టి మళ్ళించండి. శరీరాల మీదకు మీ మనస్సుని వెళ్ళనివ్వకండి. శరీరాలు ఏమీ కావు.

అనేక సంవత్సరాలు బట్టీ ఇది వింటూనే ఉన్నారు మీరు. ఇది మనకి తెలియని వేదాంతమా? కానీ ఇది వేదాంతమా అంటే ఏమిటి? ఆచరణలో లేనటువంటి విషయం. ఇది నువ్వు కావు.

**శరీరాల వైపు కాదు, ఆత్మ వైపు దృష్టి సారించండి**



✤ ఇది నేను కాదు అని తెలుసుకున్న తరవాత, ఇది నేను కాదు అనుకో గలిగావనుకో, అసలు అయిపోయింది, మీ జీవితాలు మారిపోయాయి.

"మీరు చెప్పింది అంతా బాగానే ఉందికాని మాస్టారు, చిన్నదండీ, చిన్న సమస్య ఉందండి."

***ఆ సమస్య ఎవరికి సంబంధించింది?***

శరీరానికి సంబంధించినటువంటి సమస్య.

నువ్వు శరీరం కాదు మొర్రో అని నేను చెప్తూవుంటే, ఆ శరీరానికి సంబంధించినటువంటి సమస్యని మీరు పట్టుకుని వ్రేళ్ళాడుతూవుంటే సంస్కరింపబడరు మీరు.

⇨ కానీ వదులుకోవటం అంత సులభంకాదు, అది గురువులకీ తెలుసు, అందరికీ తెలుసు.

➡ అంచేతే వాళ్ళు ఈ సాధనా విధానాన్ని డెవలప్ చేశారు. ప్రతీ రోజు రాత్రి మీరు పడుకునేటప్పుడు చాలా నిష్ఠగా ఈ ప్రశ్నకు మీరు జవాబు ఇచ్చుకోండి.

శరీరాన్ని నేను అనుకుని జీవించానా?
లేకపోతే నేను ఆత్మలాగ జీవించానా?

✻ ఆత్మలాగ జీవిస్తే కష్టాలే ఉండవు మీకు.
ఏ రోజు మీరు ఆత్మలాగ జీవించటం మొదలెడతారో, మీ దగ్గరకి వచ్చిన వాళ్ళ కష్టాలు కూడా పోతాయి.

***కానీ అందరి కష్టాలు పోతాయా?***

పోవు. పెచ్చు బాగా కట్టేసి, ఇంక తొక్క ఊడిపోయేటటువంటి స్టేట్‌లో వెళితే, వాడి తొక్క అలా పీకేస్తే సరిపోతుంది. ఉదాహరణ అర్థమవుతోందికదా! దెబ్బ తగిలి పెచ్చుకట్టింది. మానిపోవటానికి సరిపోయేటట్టు వచ్చింది ఇంక. అప్పుడు వెళ్ళావనుకో డాక్టరు దగ్గరకో, గురువు దగ్గరకో, ఆ పెచ్చు పీకేస్తాడు. చిన్న మచ్చ ఉంటే ఉండొచ్చుగాక, కానీ మళ్ళా మీకు ఆ బాధ వెయ్యదు. కానీ పెచ్చుకట్టకుండా వెళ్ళి ఆ డాక్టరుతో పీకించారనుకోండి, మానిపోతున్నటు వంటి కురుపు ఇంకా పెద్దదవుతుంది.

కానీ వదులుకోవటం అంత సులభంకాదు, అది గురువులకీ తెలుసు, అందరికీ తెలుసు

శరీరాన్ని నేను అనుకుని జీవించానా? లేకపోతే నేను ఆత్మలాగ జీవించానా?

ఏ రోజు మీరు ఆత్మలాగ జీవించటం మొదలెడతారో, మీ దగ్గరకి వచ్చిన వాళ్ళ కష్టాలు కూడా పోతాయి



- మార్చుకునేటటువంటి విధానం మీ చేతుల్లో ఉంది. ఏ గురువు చేతిలోనూ లేదు. చెప్పింది అర్థమవుతోంది కదా!
- అంచేత మూడు రకాలైనటువంటి జీవిత సత్యాలు ఉన్నాయి.
- ఒకటి తమోగుణంలో జీవించే సత్యము. అంటే అంధకారము.

***ఏమిటి అంధకారము?***

ఈ శరీరమే నేను అనుకుని తమోగుణంలో జీవించేటటువంటి సత్యము

నువ్వు కానటువంటి ఈ శరీరాన్ని పట్టుకుని,
ఈ శరీరానికి ఉద్యోగం కావాలి,
ఈ శరీరానికి పెళ్ళి కావాలి,
ఈ శరీరానికి పిల్లలు కావాలి,

ఈ శరీరం రోగగ్రస్థం అయింది అని నువ్వు అనుకుంటోన్నంత వరకు అది రోగగ్రస్థంగానే ఉంటుందది.

- కానీ నేను ఈ శరీరాన్ని కాదు, ఈ శరీరంలో ఉంటున్నటువంటి నేను అనుకున్నావనుకో, కచ్చితంగా నీ శరీరము, నీ శరీరానికి సంబంధించి నటువంటి వ్యక్తులకి ఏవిధమైనటువంటి బాధా ఉండదు.

నేను ఈ శరీరాన్ని కాదు, ఈ శరీరంలో ఉంటున్నటువంటి ఆత్మను

- ఇంకాస్త పైకి వెళ్ళి, అసలు ఈ జీవాత్మనీ కాదు నేను, వీటన్నిటిలో కూడా ఉండే,

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

ఈ శరీరంలో ఉన్నటువంటి ఆత్మనే కాదు, ప్రతీ కణంలో ఉన్నటువంటి ఆత్మను కూడా నేనే అని ఎప్పుడు మీకు అర్థమయిపోతుందో, కొంచెం ఆ మానసికస్థితికి దగ్గరగా ఉన్న వాళ్ళ బాధలన్నీ కూడా నయమైపోతాయి.

ఈ శరీరంలో ఉన్నటువంటి ఆత్మనే కాదు, ప్రతీ కణంలో ఉన్నటువంటి ఆత్మను కూడా నేనే

అందువల్ల ఈ అవధూతలు దగ్గరకి అక్కడికే వెళ్ళినప్పుడు కనీసం వాళ్ల దగ్గర ఉన్నప్పుడు మీకు బాధలు ఉండవు. దూరం అయిపోగానే ఏమై పోతుంది? ఆ వేడి తగ్గుతుందికదా! అంత సులభం ఇది, అమృతత్వ విద్య.

అసలు చావు లేనటువంటి వాడికి, నేను నిన్ను చావు నుంచి ముక్తి చేస్తున్నాను అనేదే గురువులు చెప్పే పెద్ద అబద్ధం.

***మూడు రకాలైనటువంటి జీవిత సత్యాలు***

అసలు నీకు మృత్యువుంటేకదా నిన్ను రక్షించేది వాళ్ళు! నువ్వు అసలు ఎప్పుడూ చావలేదు. చచ్చిపోయాను అనుకుంటున్నావు.



చచ్చిపోయాను అనుకుంటావు కనుక నువ్వు చచ్చిపోతావు.

పుట్టినవాడు కచ్చితంగా చస్తాడు అన్నది మన బుర్రలోకి ఎక్కించేశారు. ఇంక అది ఎన్ని సార్లు చెప్పినా ఆ అలవాటు మారదు.

చచ్చిపోయాను అనుకుంటావు కనుక నువ్వు చచ్చిపోతావు

"మరి మాకు అర్థమయిపోయిందికదా మాస్టారు, మేము ఎందుకు మారలేకపోతున్నాం?"

మధ్యన వచ్చి, స్టయిల్ కోసం నేర్చుకున్నటువంటి సిగరెట్ త్రాగే ఒక అలవాటు మానుకోండి చూద్దాం? ఎంత వేదాంతాలు చెప్పినా మానుకోండి!

"ఆహా, మీకు తెలియదు మాస్టారు సిగరెట్ త్రాగటంలో ఏం ఆనందం ఉందో! అసలు అప్పుడే కరెక్ట్ ఆలోచనలు వస్తాయి!"

నువ్వు లింక్ పెట్టుకున్నావు. సిగరెట్ త్రాగని వాళ్ళకీ మంచి ఆలోచనలు వస్తాయి. మనం ఏర్పరచుకున్నటువంటి బంధాలు ఈ శరీరంతో.

- దాన్ని బ్రేక్ చేసుకోవటమే అసలైన అమృతత్వమైనటువంటి విద్య.
- దాన్ని కనుక మీరు బ్రేక్ చేసుకుంటే, జీవితాలలో ఏమీ మార్పు రాదు. మీ బంధుత్వాలు అలాగే ఉంటాయి, మీ జీవితాలు అలాగే ఉంటాయి.

శరీరంతో మనం ఏర్పరచుకున్న బంధాలను బ్రేక్ చేసుకోవటమే అసలైన అమృతత్వ విద్య

శ్రీకృష్ణుడూ జీవించాడు, అర్జునుడూ జీవించాడు, దుర్యోధనుడూ జీవించాడు. ఒకేలాగ జీవించారు వాళ్ళు. కదా! ఒకే బంధుత్వాలేకదా! శ్రీకృష్ణుడికీ అందరి బంధువులూ తెలుసు. అంతే తప్ప బంధుత్వాలేం మర్చిపోలేదు. పాండవులకీ అన్ని బంధుత్వాలూ తెలుసు. దుర్యోధనుడికీ అన్ని బంధుత్వాలూ తెలుసు. కానీ, ఆ బంధుత్వాలు మీద కక్ష్యలు, కార్పణ్యాలు పెంచుకుని చచ్చాడు. అర్జునుడు కొంచెం అర్థం చేసుకుని శ్రీకృష్ణుడు చెప్పినటువంటి మాటలను, కొంచెం లైన్‌లో పడ్డాడు. శ్రీకృష్ణుడు ఎప్పుడూ లైన్‌లోనే ఉన్నాడు, పుట్టిన దగ్గర్నుంచి చివరి వరకూ కూడా.

శారీరక బంధాలను బ్రేక్ చేసుకున్నా మీ బంధుత్వాలు అలాగే ఉంటాయి, మీ జీవితాలు అలాగే ఉంటాయి

**ఆ విద్య నేర్చుకోవటానికి మీరు ఏం చెయ్యాలి అంటే,**

మీ ఆలోచనా విధానం మార్చుకోవాలి.

**శారీరక బంధాలు త్రెంచుకున్నా, బంధుత్వాలు అలాగే ఉంటాయి**



- ఆ ఆలోచనా విధానము మార్చుకోవటానికి కావలసినటువంటి విధి విధానంలో సూర్య, చంద్ర, అగ్ని విద్యలు అని మూడు విద్యలు భారతదేశంలో చాలా ప్రసిద్ధిగాంచి ఉన్నాయి.
- రాత్రి పూట చేసేటటువంటి ఆలోచనా విధానాన్ని చంద్రవిద్య అంటాం.
- పగలు ఉండేటటువంటి ఆలోచనా విధానాన్ని సూర్యవిద్య అంటాం.

ఆలోచనా విధానము మార్చుకోవటానికి కావలసిన విధి విధానాలే సూర్య, చంద్ర, అగ్నివిద్యలు

- సంధికాలంలో, అంటే, ఇటు రాత్రి నుంచి పగలుకి, లేకపోతే పగలు నుంచి రాత్రికి మారేటటువంటి సంధికాలంలో ఉండేటటువంటి విద్యను అగ్నివిద్య అంటాం.

సూర్య, చంద్ర, అగ్నివిద్యలు.

అంచేత సూర్యుడు ఉన్నప్పుడు మీ ఆలోచనలు ఎలా ఉండాలి? సూర్యుడు లేనప్పుడు, చంద్రుడు ఉన్నప్పుడు మీ ఆలోచనలు ఎలా ఉండాలి?

రాత్రి - చంద్రవిద్య
పగలు - సూర్యవిద్య
సంధ్యాకాలం - అగ్నివిద్య

సూర్యుడు, చంద్రుడు లేకుండా ఉండి, ఆ మధ్యకాలంలో, ఆ సంధికాలంలో మీ ఆలోచనలు ఎలా ఉండాలి?

- ఆ ఆలోచనా విధానం ఎలా ఉండాలో చెప్పేదే ఆధ్యాత్మిక విద్య. అది అర్థం చేసుకోండి. ఈ దీక్షలు అవీ ఇవీ, ఆ ఆలోచనా విధానం మీకు నేర్పించటానికి ఇవ్వబడేటటువంటి విధానాలు.

**తమాషా ఏమిటి అంటే,**

ఎలక్ట్రిసిటీ కనిపెట్టినటువంటి ఫేరడే ఏమీ చదువుకోలేదు. బుక్ బైండర్. అంతకంటే గొప్పవాడు ఏం కాదతను. అతని దగ్గరకి ఆ కాలంలో చాలా ప్రసిద్ధి చెందినటువంటి ఒక సైంటిస్ట్, పేరు గుర్తు రావటంలేదు నాకు. అతని నోడ్సు బైండింగ్ చేయటానికి అతని దగ్గరకి పంపించాడు. బైండింగ్ చేస్తూ ఆ పుస్తకంలో ఏం ఉందో చదివాడు అతను. అంతే అతను చేసింది. చదివేక, అతను చేసినట్టు నేనెందుకు చేయలేను అనుకుని ఎక్స్‌పెరిమెంట్స్ చేయటం మొదలెట్టాడు, ఎలక్ట్రిసిటీని కనిపెట్టాడు.

దీక్షలు అంటే విశేషమైన ఆలోచనా విధానం మీకు నేర్పించటానికి ఇవ్వబడే విధానాలు

మన కాలంలో కనుక మనం చూసుకుంటే, ఐదో క్లాసో, ఆరో క్లాసో మాత్రమే చదివాడు. బుక్ బైండరు, పెద్ద ఉద్యోగము అదీ ఏం కాదు. కానీ

అతను కనిపెట్టినటువంటి ఎలక్ట్రిసిటీని ఈనాడు ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అందరూ చదువుతున్నారు. అంతకంటే క్రొత్తది ఇంత వరకు ఎవడికీ తెలియదు.

అంచేత మీకు చదువెంత అన్నది ముఖ్యంకాదు. అందుకు నేను చెప్పేది.

❋ ఇప్పుడు చదువుతోన్నటువంటి డిగ్రీలు అన్నీ కూడా చదువురాని వాళ్ళు కనిపెట్టిన డిగ్రీలే.

ఐన్‌స్టీన్ థియరీ మీద పెద్ద పెద్ద రీసెర్చ్‌లు చేసేస్తారు. పిహెచ్.డీల మీద పిహెచ్.డీలు ఐన్‌స్టీన్ యొక్క థియరీ మీద ఇవ్వబడుతున్నాయి.

ఒక బుక్ బైండర్ కనిపెట్టిన ఎలక్ట్రిసిటీని ఈనాడు ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అందరూ చదువుతున్నారు

### కానీ ఆ ఐన్‌స్టీన్ ఏం చదివాడు?

పదవ క్లాసు చదువుతున్నప్పుడు ఐన్‌స్టీన్ క్లాసులో లెక్కలు చెప్పేటటువంటి టీచరు వాళ్ళ అమ్మ దగ్గరకి ఐన్‌స్టీన్‌ని తీసుకొచ్చి, "తల్లీ, వీడు కనుక నా క్లాస్‌లో ఉంటే నా ఉద్యోగం పోతుంది. వీడికి నేను లెక్కలు నేర్పలేను. దయచేసి వీడిని క్లాస్‌లోంచి బయటకి తీసుకెళ్ళిపొండమ్మా. లేకపోతే నేను .... అసంభవం, అసలు వీడికి బుర్రలేదు, తెలివితేటలు లేవు, పరమ దద్దమ్మ"

ఇప్పుడు చదువుతోన్న డిగ్రీలు అన్నీ కూడా చదువురాని వాళ్ళు కనిపెట్టిన డిగ్రీలే.

వాడికి చదువురాదంటే ఏం చేస్తుంది తల్లి పాపం? సరే, గ్రోసరీ షాపు, అంటే కిరాణా షాపు పెట్టించింది. కనీసం ఇచ్చిన చిల్లర ఎంతో తెలియాలి కదా, అదీ రాదు వీడికి. సరే, కిరాణా షాపు ఎత్తేయాల్సి వచ్చింది. అప్పుడు ఉద్యోగాలు దొరకటం అన్నది అంత కష్టంకాదు. క్లర్కు ఉద్యోగానికి పెద్ద బి.ఏ., బి.కామ్. చదివేవా, ఓన్లీ గ్రాడ్యుయేట్స్ నీడ్ టూ బీ అప్లయిడ్ అనేం లేదు. ఉద్యోగాలు చాలా సులభంగా వచ్చేవి. అంచేత పేటెంట్ ఆఫీసులో ఇతన్ని చెయ్యిపట్టుకుని తీసుకెళ్ళి కాళ్ళా వేళ్ళాపడి క్లర్క్‌గా జాయిన్ చేసింది.

ఐన్‌స్టీన్ కూడా చదువురాని దద్దమ్మగా పేరుబడ్డవాడే

### ఈయనగారి పనేంటక్కడ?

ఉత్తరాలు వస్తాయికదా, ఉత్తరాలు ఏ రోజు వచ్చాయి, ఎవరి దగ్గర్నుంచి వచ్చిందో నోట్ చేసుకోవాలంతే. పనీ పాటా లేదు, ఎన్ని ఉత్తరాలు వస్తాయి? ఇప్పుడైతే ఉత్తరాలు ఎక్కువ పెరిగాయికాని, ఐన్‌స్టీన్ టైమప్పుడు ఉత్తరాలు ఎవరు వ్రాసేవారు? ఎవరూ వ్రాసేవారు కాదు. అందులో పేటెంట్ ఆఫీసది. పేటెంట్ ఆఫీసంటే ఏమిటి? ఇది నేను కనిపెట్టాను. దీని మీద నాకే సర్వహక్కులు ఉన్నాయికాని, ఇంకొకడు ఇది ఉపయోగించుకోకూడదు



అని రిజిస్ట్రేషన్ మార్కు ఇచ్చేటటువంటి ఆఫీసులో గుమాస్తాగా పనిచేశాడు. అంచేత ఆ ఉత్తరాలు చింపి చదువుతూ ఉండేవాడు. తన పని అదేకదా, ఉత్తరాలు చింపి ఎవడు వ్రాశాడో వ్రాసి, పై ఆఫీసర్‌కి పంపించేవాడు.

చదువుతూ, చదువుతూ E = $MC^2$ అనే ఆటమిక్ ఎనర్జీనే రిలీజ్ చేసేటటువంటి ఫార్ములా కనిపెట్టాడు, ఐన్‌స్టీన్ అయ్యాడు.

శక్తి గురించి అర్థం చేసుకోవటానికి మీకు చదువులు అక్కర్లేదు. బుర్ర ఉంటే చాలు

❁ అంచేత శక్తి గురించి అర్థం చేసుకోవటానికి మీకు చదువులు అక్కర్లేదు. బుర్ర ఉంటే చాలు. ఆలోచించేటటువంటి విధానం ఉంటే చాలు.

అంచేత మూడు రకాలైన జీవితాలు మీరు జీవించటం నేర్చుకోవాలి.

పగలు పూట ఎలా జీవిస్తున్నాం?

రాత్రి పూట ఎలా జీవిస్తున్నాం?

సంధ్యవేళల్లో ఎలా జీవిస్తున్నాం?

ఈ మూడు పదాలు కలిపి త్రిపద గాయత్రి అవుతుంది.

మూడు పదాలు కలిపి త్రిపద గాయత్రి అవుతుంది

*అంచేత గాయత్రీ ఎవరు చెయ్యొచ్చు?*

మీరు పగలు పూట బ్రతికివుంటే చెయ్యొచ్చు.

***ఇందాకే చెప్పానుకదా, ఆధ్యాత్మిక విద్య అంటే ఏమిటంటే,***

శ్వాసను అస్త్రముగా ప్రయోగించేటటువంటి విద్య. అంతే.

మీరు ఊపిరి అయితే మీరు పీల్చుకుంటున్నారు తప్ప, ఆ ఊపిర్ని ఎలాగ ప్రయోగించాలో మీకు తెలియటం లేదు.

ఊపిరిని ఉపయోగించటం నేర్చుకుంటే మీరూ చెయ్యొచ్చది

❁ బాబాలు దగ్గరికి, అవధూతలు దగ్గరికీ వెళితే, "ఉఫ్!" అంటాడు. ఊపిరెగా ప్రయోగించేది! చేతిలో ఉన్నటువంటి ఆ వస్తువు రకరకాలైనటువంటి రూపాల్లో ఏర్పడుతుంది.

మీరూ చెయ్యొచ్చది, ఊపిరిని ఉపయోగించటం నేర్చుకుంటే.

అది మనం మర్చిపోయి కంఠతా పట్టటం మొదలెట్టాం మనం మంత్రాన్ని. తప్పేం లేదు, కనీసం అది చెయ్యటం వల్లే ఎలాగ ఊపిరిని ఉపయోగించుకోవాలో మీకు తెలిసింది.

## మూడు రకాలైన జీవితాలు

*అంచేత పగలు పూట మీరు శ్వాసను ఎలాగ ఉపయోగించుకోవాలి అంటే,*

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్



- మీరు మననం చేసుకుంటూ ఉంటే దీన్ని, ఈ గాయత్రీ మంత్రాన్ని, శ్వాసతో మీరు లింక్ అప్ చేసుకునేటటువంటి టెక్నిక్ మీరు కనుక నేర్చుకోగలిగితే, అమృతత్వం మీకు వచ్చేస్తుంది. మీకు చావు ఉండదు.

గాయత్రీ మంత్రాన్ని, శ్వాసతో మీరు లింక్ అప్ చేసుకునే టెక్నిక్ మీరు నేర్చుకోగలిగితే, మీకు అమృతత్వం వచ్చేస్తుంది

*మరి రాత్రి పూట?*

రాత్రి పూట ఒక విచిత్రమైనటువంటి పరిస్థితి ఏర్పడుతూవుంటుంది. రాత్రి పూట వెలుతురు మనకి చంద్రుడు ద్వారా వస్తుంది. చంద్రుడు నుంచి మనకు వెలుతురు ఎక్కడ్నుంచి వస్తోంది? సూర్యుడు ద్వారానే మళ్ళా.

సూర్యుడు నుంచి వచ్చేటటువంటి 14 కిరణాలు మెల్లి మెల్లిగా చంద్రుడ్ని చేరుకుంటూవుంటాయి. పాడ్యమి, విదియ, తదియ, చతుర్దశి వరకు 14 కిరణాలు జేరుకుంటాయి. ప్లస్ అమావాస్య, 15. ఇది కాకుండా 16 వది, పూర్ణిమ. అంచేత 14 తిథులు, అమావాస్య, పూర్ణిమ.

- ఇవి సూర్యుడు నుంచి చంద్రుడికి వెళుతోన్నప్పుడు శుక్లపక్షం అంటాం.
- చంద్రుడు నుంచి వెనక్కి సూర్యుడికి వెళుతున్నప్పుడు కృష్ణపక్షం అంటాం.

ఆ విద్య మీరు నేర్చుకుంటే, రాత్రి పూట ఏం చెయ్యాలో మీకు అర్థమవుతుంది.

శుక్లపక్ష, కృష్ణపక్ష కిరణాల విద్య మీరు నేర్చుకుంటే, రాత్రి పూట ఏం చెయ్యాలో మీకు అర్థమవుతుంది

*దానికి మంత్రం ఏమిటి?*

ఓం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం శ్రీం

" శ్రీం " అనేటటువంటిది సదాఖ్యా కళ, నిత్య కళ.

- శ్రీం లోకి కనుక మీరు ప్రవేశించగలిగితే, సూర్యుడు నుంచి చంద్రుడు లోకి వచ్చేటటువంటి 15 కిరణాలు నిరంతరమూ వస్తూవుంటాయి.

శ్రీం లోకి ప్రవేశిస్తే సూర్యుడు నుంచి చంద్రుడులోకి వచ్చే 15 కిరణాలు మీకు నిరంతరమూ లభిస్తాయి

*అందుకే వీరబ్రహ్మంగారు ఏం చెప్పారంటే,*

రాబోయేటటువంటి రోజుల్లో నిత్యమూ పూర్ణిమే అన్నారు.

*నిత్యమూ పూర్ణిమే*



అంచేత మనం ఆకాశాన్ని చూసి, నిత్యము పూర్ణిమ అంటే ఉండదు.

పూర్ణిమ నిత్యము నీలోకొస్తుంది.
ఆ విద్య అదీ శ్వాసతోనే వస్తుంది, అది అర్థం చేసుకోండి.

రాబోయేటటువంటి రోజుల్లో మీలోనే ఎవరో ఒకళ్ళు, లేకపోతే మీ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎవడో ఒకడు, ఒక అద్భుతమైనటువంటి యంత్రాన్ని కనిపెట్టబోతున్నాడు. ఇప్పుడు బి.పీ. ఎలా టెస్ట్ చేస్తున్నామో, షుగర్ ఎలా టెస్ట్ చేస్తున్నామో, అలాగ ఆ యంత్రాన్ని మీ ముక్కుకో దేనికో తగిలించేస్తే, మీ శ్వాస ఎలా ఉందో అర్థమయిపోతుంది.

ఆకాశంలో నిత్యము పూర్ణిమ ఉండదు. పూర్ణిమ నిత్యము నీలోకొస్తుంది

శ్వాస ఎలా ఉందో అన్నది అర్థం చేసుకోండి.

ఇంగ్లీషు తెలిసున్న వాడి శ్వాస ఒకలాగ ఉంటుంది.

తెలుగు తెలుసున్నటువంటి వాడి శ్వాస ఒకలాగ ఉంటుంది.

ఇంగ్లీషు, తెలుగు తెలిసున్న వాడి శ్వాస ఇంకొకలాగ ఉంటుంది.

హిందీ కూడా వచ్చుననుకోండి వాడికి, వాడి శ్వాస మారిపోతుంది.

- అంచేత విషయాలు మీకు తెలియటం మొదలెడితే, మీ శ్వాసలు మారిపోవటం మొదలెడతాయి.

విషయాలు మీకు తెలియటం మొదలెడితే, మీ శ్వాసలు మారిపోవటం మొదలెడతాయి

***అలాగ ఎన్ని రకాల శ్వాసలు ఉండొచ్చు అంటే,***

సూర్యకిరణ విజ్ఞానం ఏం చెప్తుందంటే, 360 శ్వాసలు, 360 కిరణాలు ఉంటాయి. అంచేత మీరు 360 విషయాలలో నిష్ణాతులు అవ్వవచ్చు.

అంచేత ఆ యంత్రం కనిపెట్టబడుతుంది. ఎప్పుడు కనిపెట్టబడుతుంది? ఈ విషయం మీద అవగాహన ఉండి, విషయాన్ని అర్థం చేసుకుంటే.

360 శ్వాసలు, 360 కిరణాలు ఉంటాయి. అంచేత మీరు 360 విషయాలలో నిష్ణాతులు అవ్వవచ్చు

***ఇది ఎందుకు చెప్తున్నాను నేను?***

మీ మనస్సులు అటు పెట్టుకోండి. ఎవరు కనిపెడతారో మీలో!

మీరేం చదవక్కర్లేదు. చదివితే ఉన్నది పోతుంది.

శ్వాస గురించి కనిపెట్టుకోవటానికి మీకు చదువులేం అక్కర్లేదు. మీ శ్వాసను గమనిస్తే చాలు.

## శ్వాసలో వచ్చే మార్పులు - శ్వాసలోని రకాలు

**అంచేతే మొత్తం ఆధ్యాత్మిక సాధనకి ఒకే ఒక విషయం చెప్తారు,**



అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం (భ.గీ. 9-22)

మీ కష్టాలు పోవాలి అంటే, మీకు యోగం కలగాలి అంటే, యోగం అంటే ఏమిటి? మీరు కోరుకున్నది జరగటం. మీరు అనుకున్నది జరగకపోతే యోగం లేదు అంటాంకదా! అర్థమవుతోందికదా! అంచేత మీ కుటుంబ సమస్యలు కావచ్చు, ఏదైనా కావచ్చు, ఆ యోగం మీకు రావాలి అంటే,

మీ దృష్టిని దయచేసి శ్వాస మీదకి మార్చుకోండి.

యోగం మీకు రావాలి అంటే, మీ దృష్టిని దయచేసి శ్వాస మీదకి మార్చుకోండి.

శ్వాస మీదకి మార్చుకోవటంలో నిన్న రాత్రి చెప్పాను, శ్వాసని కరెక్ట్‌గా పీల్చుకోవటం నేర్చుకోండి ముందు. ప్రాణాయామాలు చెయ్యటం మొదలెట్టే యకండి. ప్రాణాయామాలు ఏవీ మీకు ఫలించవు.

కరెక్ట్ శ్వాస పీల్చుకుంటేకదా మిగతావన్నీ వస్తాయి!

అంచేత డీప్ బ్రీతింగ్, లోతుగా గాలి పీల్చుకోవటం, లోతుగా గాలి వదలటం అన్నది మీకు అలవాటు పడిపోతే, కచ్చితంగా మీ సమస్యలు తీరిపోతాయి. మీకు ఉన్న సమస్యలకు ఊపిరి వదలటం వస్తే చాలు కరెక్ట్‌గా.

డీప్ బ్రీతింగ్ మీకు అలవాటు పడిపోతే, కచ్చితంగా మీ సమస్యలు తీరిపోతాయి

మీరు కరెక్ట్‌గా ఊపిరి పీల్చుకోలేనప్పుడు కరెక్ట్‌గా ఊపిరి పీల్చుకునే వాళ్ళ దగ్గర ఉన్నప్పుడు ఆ శాంతి, మీకు ఆ ధైర్యం, వీడు చెప్తున్నది కరెక్టే అని ఎందుకు వస్తుంది అంటే, చెప్పేవాడికి నేను కరెక్ట్‌గానే శ్వాస పీల్చుకుంటు న్నాను అని వాడికి ఆ ధైర్యం ఉంది కనుక. అది మీరు అలవాటు చేసుకోండి. ప్రతీ రోజు 24 గంటలు మీకు ఇది అలవాటవ్వాలి.

కానీ ఇది అందరూ చేస్తారని శ్రీకృష్ణుడికే నమ్మకం లేదు.

ఇది అందరూ చేస్తారని శ్రీకృష్ణుడికే నమ్మకం లేదు

**అందుకని ఏం చెప్తాడు,**

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్. (భ.గీ. 2-29)



ఈ ఆత్మను ఒకానొకడు ఆశ్చర్యమైనదానినివలె చూచుచున్నాడు. మఱి యొకడు ఆశ్చర్యమైనదానినివలె (దీనిని గూర్చి) చెప్పుచున్నాడు. అట్లే వేఱొకడు ఆశ్చర్య మైనదానినివలె దీనినిగూర్చి వినుచున్నాడు. అట్లు వినియు, చూచియు, చెప్పియుగూడ ఒకడును దానిని సరిగా తెలిసికొనుటలేదు (సాక్షాత్తుగ అనుభవించుటలేదు).

అందరూ చాలా గొప్పగా చెప్తారయ్యా, "ఇంతే, ఏముంది?"

కానీ వాడికే తలనొప్పులు వస్తూవుంటాయి. చెప్పిన వాడికే బాధలన్నీ వస్తూవుంటాయి. ఎంత ఆశ్చర్యకరమో! శ్వాసను గమనించుకుని, శ్వాసను మార్చుకుంటే మీ జీవితాలు మారిపోతాయి అని చెప్పేవాడూ మార్చుకోలేడు. వింటూన్న వాళ్ళూ చాలా ఆనందంగా వింటారు. దాని వల్ల జరిగేటటువంటి మ్యాజిక్కులు చాలా ఆనందంగా చెప్తారు.

> ఎంత ఆశ్చర్యకరమో! శ్వాసను మార్చుకుంటే, మీ జీవితాలు మారిపోతాయి అని చెప్పేవాడూ మార్చుకోలేడు

సాయి చరిత్ర అంతా అంతేకదా! ఈ మ్యాజిక్కులు జరిగిపోయాయి, ఆ మ్యాజిక్కులు జరిగిపోయాయి అని చాలా ఆనందంగా వింటూవుంటాం.

- కానీ ఎవ్వడూ కూడా ఆ విద్య నేర్చుకోవాలి అనుకోవటం లేదు, అది ఎంత ఆశ్చర్యకరమైనదో ఆలోచించుకోండి.

> అన్ని సుఖసంపత్తులు ఇచ్చే ఈ విద్యను నేర్చుకోవాలి అనుకోవటం లేదు, ఇంకెంత ఆశ్చర్యకరమో!

అసలు మీకు చావు రాదు!
మీరు ఎవ్వర్నీ ఏమీ అడుక్కోవక్కర్లేదు!
మీరు ఏమీ ఉద్యోగాలు చేసుకోవక్కర్లేదు!
అన్ని సంపత్తులు మీ దగ్గరికే వస్తాయి!

ఈ గురుపరంపర దగ్గరికి ప్రెసిడెంట్స్ దగ్గర్నుంచి అందరూ వస్తూనే ఉంటారుకదా! ఎందుకొస్తారు? కచ్చితంగా వాళ్ళల్లో వాళ్ళని కూడా ఆకర్షించ గలిగేటటువంటి ఒక విశేషమైనటువంటి శక్తి ఉంది.

> ఒక సంవత్సరం మీరు ఇది చేసుకుంటే ఆ శక్తి మీకు కూడా వస్తుంది

ఆ శక్తి మీకు వస్తుంది మొర్రో, ఒక సంవత్సరం మీరు ఇది చేసుకుంటే. మీ పనులన్నీ చేసుకుంటూనే. మీరేం అలవాట్లు మార్చుకోవక్కర్లేదు. గబుక్కున మారలేరు. అందుకే ఈ ప్రశ్నను మీరు వేసుకుంటూ ఉండాలి.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాణ్డవాశ్చైవ కిమకుర్వత సంజయ. (భ.గీ. 1 – 1)

అంటే నేను శ్వాస మీద దృష్టి ఉంచుకోగలిగానా నిరంతరము?

## శ్వాసతో ముడిపడివున్న ఆశ్చర్యకర విషయాలు



- ఏ పని చేస్తున్నా కూడా మీ దృష్టి శ్వాస మీద ఉంటే మీరు అనుకున్న పనులు జరిగిపోతాయి.

  అనన్యాశ్చింతయన్తో మాం యే జనాః పర్యుపాసతే
  తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం (భ.గీ. 9-22)

- రోగగ్రస్తుడు అయినటువంటి వాడు శ్వాస మీద దృష్టి పెట్టుకుంటే వాడి రోగం పోతుంది.
- పెళ్ళికాని పిల్లలు వాళ్ళ దృష్టి శ్వాస మీద పెట్టుకుంటే పెళ్ళయిపోతుంది.
- ఉద్యోగం లేనటువంటివాళ్ళు వాళ్ళ దృష్టిని శ్వాస మీద పెట్టుకుంటే కచ్చితంగా ఉద్యోగం వస్తుంది.

నువ్వు ఎవరితో కలిసి ఉంటావో, వాళ్ళ లక్షణాలే నీకు వస్తాయి.

***ఎందుకు వస్తుంది?***

నువ్వు ఎవరితో కలిసి ఉంటావో, వాళ్ళ లక్షణాలే నీకు వస్తాయి. త్రాగుబోతు వాళ్ళతో తిరుగుతున్నావనుకో, నువ్వు పాలు త్రాగుతూన్నాకూడా నువ్వు త్రాగావనే అంటారు. అదేంటి సామెత, తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు త్రాగావనే అంటారు.

మనస్సుని శ్వాసతో లగ్నం చేసుకుని జీవిస్తూవుంటే, మీరు ఏమనుకుంటే అది జరుగుతుంది

అంచేత మీ మనస్సుని శ్వాసతో లగ్నం చేసుకుని మీరు జీవితం జీవిస్తూవుంటే, మీరు ఏమనుకుంటే అది జరుగుతుంది.

***ఎంచేతంటే,***

శ్వాసకి ఆ శక్తి ఉన్నది. మీ ఏ బాధ అయినా సరే.

"అబ్బాయి వెళ్ళిపోయాడు మాస్టారు ఇంట్లోంచి." నా దగ్గరకి చాలా మంది వచ్చి చెప్తూవుంటారు. చాలా సార్లు నేను చెప్తూవుంటాను, మీరేమీ కంగారు పడకండి, వాడు వచ్చేసే ఉంటాడు అని.

నేనేం మాట మార్చను. మీరు మార్చుకుంటారు మధ్యలో.

***ఎందుకు వచ్చేస్తాడు అంటే,***

ఆ మాట అంటున్నప్పుడు నా దృష్టి శ్వాస మీద ఉంటుంది.

"మరి మీరు అందరికీ అదే చెప్తారుకదా మాస్టారు, అందరికీ అన్ని కోరికలు తీరతాయా?" అంటే, నేనెందుకు మాట మారుస్తాను? నేనేం మాట మార్చను. మీరు మార్చుకుంటారు మధ్యలో.

**మీ దృష్టి శ్వాస మీద ఉంటే మీరు అనుకున్న పనులు జరిగిపోతాయి**



*మీ శ్వాస మారిపోతుంది మధ్యలో. పని జరగదు.*

అదృష్టం బావుండి నా శ్వాసతో పాటు మీ శ్వాస కలిసిపోయింది అనుకోండి, పని జరిగిపోతుంది.

**అది ఎప్పుడు కలుస్తుంది?**

మీరు ఇది అలవాటు చేసుకుంటూవుంటే. మీరు ఇది అలవాటు చేసుకుంటూవున్నప్పుడు నా దగ్గరకి కూడా రావక్కర్లేదు.

అదృష్టం బావుండి నా శ్వాసతో పాటు మీ శ్వాస కలిసిపోయింది అనుకోండి, పని జరిగిపోతుంది

**ఎంచేతంటే,**

నేను పీల్చి విడిచే శ్వాసనే ప్రపంచంలో ఉన్నటువంటి సకల ప్రాణి సముదాయము పీల్చి వదులుతున్నారు. కాదా? ఇప్పుడు మనం ఇక్కడ కూర్చున్నాం. మనం వదిలిన ఊపిరి ఎవరు పీల్చుకుంటున్నారు? మనమే పీల్చుకుంటున్నాం. మనం వదిలినది మనమేనా పీల్చుకుంటున్నది? అందరూ. సమస్త సృష్టి కూడా మనం పీల్చుకుని వదుల్తోన్న ఊపిరినే పీల్చుకుని వదులుతున్నారు వాళ్ళు కూడా. కాదా? భారతదేశంలోనేనా అది జరిగేది? విశ్వం అంతా అదే జరుగుతోంది.

శ్వాస మిమ్మల్ని సర్వజ్ఞత్వం వైపు, సర్వవ్యాపకత్వం వైపు సర్వ సమర్థత్వం వైపు తీసుకెళ్తుంది

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

శ్వాస మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్తుంది.

సర్వజ్ఞత్వం వైపుకి తీసుకెళ్తుంది.

సర్వవ్యాపకత్వం వైపుకి తీసుకెళ్తుంది.

సర్వ సమర్థత్వం వైపుకి తీసుకెళ్తుంది.

నేను దీక్ష ఇచ్చేస్తున్నాను. మళ్ళా వేరుగా కూర్చోపెట్టి దీక్షలేం ఇవ్వం మనం. ఇదే దీక్ష

✡ అంచేత ఈ దీక్ష అర్థం చేసుకోండి. నేను దీక్ష ఇచ్చేస్తున్నాను. మళ్ళా వేరుగా కూర్చోపెట్టి దీక్షలేం ఇవ్వం మనం. ఇదే దీక్ష.

కానీ ఈ శ్వాసను మాత్రమే గమనిస్తే, అవధూతలైపోతారు.

**అవధూతలంటే ఏమిటి?**

✦ ఇంక వాళ్ళకేం తెలియదు. వాళ్ళ దగ్గరకి వెళితే పనులు జరిగిపోతూ వుంటాయి. వాళ్ళు మాత్రం బురదలోనో, ఎందులోనో పొర్లాడుతూ

వుంటారు. అప్పుడది విజ్ఞానం అనిపించుకోదది. పద్ధతి ప్రకారం నేర్చుకున్నది అనిపించుకోదు.



***పద్ధతి ప్రకారం నేర్చుకోవాలి అంటే,***

ఆ శ్వాస పదముగా మారాలి.

పదము అంటే మాట. ఆ మాట అర్థవంతంగా అవ్వాలి.

***అంటే, పదము అర్థవంతంగా అవ్వాలంటే,***

పదార్థంగా అవ్వాలి. పదార్థం అవ్వటం అంటే, ఆ పని జరిగి పోవట మేగా! పదార్థం అంటే అంతేకదా, పని జరిగిపోవాలి. పదము యొక్క అర్థము రావాలి. అదీ అక్కడ చెప్పేది.

పద్ధతి పక్రారం నేర్చుకోవాలి అంటే, శ్వాస పదముగా మారాలి

ఇదంతా నేను మీకు దాని వెనకాతల ఉన్నటువంటి సైన్స్ చెప్తున్నాను కాని, మీరు తెలియకుండానే అది చేస్తున్నారు.

మీరు శ్వాస పీల్చుకుంటున్నారు కనుకే, మీ పేరుగల పదార్థము శరీరము దాల్చివున్నది. కాదా?

మీ శరీరము కూడా పదార్థమే.

మీరు శ్వాస పీల్చుకుంటున్నారు కనుక ఈ పదార్థం ఉంది.

మీ శరీరము కూడా పదార్థమే. మీరు శ్వాస పీల్చుకుంటున్నారు కనుక ఈ పదార్థం ఉంది

***ఈ పదార్థాన్ని మార్చాలి అంటే ఏం చెయ్యాలి?***

శ్వాసను మార్చేయండి, పదార్థం మారిపోతుంది.

కానీ చెప్పినంత సులభంగా ఇది ఆచరణలోకి ఎందుకు రాదు అంటే,

"మూడు సార్లు శ్వాసను గమనిస్తే చాలా మాస్టారు రోజుకి?"

అసలు నువ్వు గమనించకు, ఎవడికి కావాలి?

***మీకు ఈ విద్య మీకు వంటబట్టాలి, ఫలితాలు రావాలి అంటే ఒకే ఒక్క కండిషను,***

అనన్యచింత ఉండాలి. అంతకంటే తక్కువలో ఇది రాదు. ఆ ఆలోచనా విధానం మీకు వచ్చేస్తే, సరిపోతుంది.

అనన్యచింత ఉండాలి. అంతకంటే తక్కువలో ఇది రాదు

***అంచేత పగలు ఆలోచించాల్సిన విధానం ఏమిటంటే,***

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

***శ్వాసను మార్చేయండి, పదార్థం మారిపోతుంది***



అనే పదము యొక్క శ్వాస పట్టుకోవాలి మీరు. పదం వచ్చిందికదా!

యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

అది మెల్లిమెల్లిగా అర్థమవుతుంది. కానీ, ఒకొక్కసారి అసలు అర్థం కాకపోవచ్చు.

ఎంత బాగా పాడేవాడంటే, ఆ పాట వినటానికి ఒక ఇరవై, ముప్పై మంది మా వెనకాతల ఉండేవారు

నేను బెనారస్‌లో ఉన్నప్పుడు ఉమేష్ అని నాకు ఒక స్నేహితుడు ఉండేవాడు. అద్భుతంగా పాటలు పాడేవాడు. ఎంత బాగా పాడేవాడంటే, ఇప్పటికీ నాకు ఆ గొంతుక విన్పిస్తూవుంటుంది. ఎంత బాగా పాడేవాడంటే, సెకండ్ షో సినిమా చూసి మేము బయటకి వచ్చేవాళ్ళం. ఆశువుగా కూడా వాడు కవితలు అల్లేసేవాడు. ఆ సైకిల్ మీద వెళుతూనే పాట అల్లేసేవాడు, పాడేసేవాడు. వెనక్కి తిరిగి చూసుకుంటే, ఒక ఇరవై, ముప్పై మంది మా వెనకాతల ఉండేవారు, ఆ పాట వినటానికి. క్రొత్త వాళ్ళే వాళ్ళు.

అతని ఒకరోజు ఒక అసంభవమైనటువంటి కోరిక వచ్చింది.

అతని ఒకరోజు ఒక అసంభవమైన కోరిక వచ్చింది. అదేమిటంటే, నాకు సంగీతం నేర్పించాలని

**ఆ కోరిక ఏమిటంటే,**

నాకు సంగీతం నేర్పించాలని.

"అదేముంది రామకృష్ణా, నువ్వూ పాట పాడగలవు!"

"నేనూనా! సరే నేర్పించు" అన్నాను.

ఏది ఎంత చెప్పినా మొదలు మాత్రం సరిగమపదనిస యే. మీరు ఏది నేర్చుకోవాలన్నా మొదలు మాత్రం శ్వాస మీద దృష్టే. అంతకంటే ఎవడూ ఏం చేయలేడు. తరవాత నువ్వు మహాపండితుడివి అయిపోవచ్చు.

నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అది అర్థమయివుంటే సంగీతం నాకు వచ్చేసేదేమో!

సరే సరిగమపదనిస చెప్పాడు. అంటున్నాను. వాడు మొహం ఎంత వికృతంగా పెట్టాడో, నా గొంతుక విని. అతనేమన్నాడు, "నువ్వు స అనటంలేదు, రి అంటున్నావు" అంటాడు. నేను స యే అంటున్నాను.

"కాదు, నువ్వు స, రిలాగ పలుకుతున్నావు" అంటాడు. నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అది అర్థమయివుంటే సంగీతం నాకు వచ్చేసేదేమో!

యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

మీకు అర్థంకాలేదు నేను చెప్పింది ఇంకా.

**నేను చెప్పింది ఇంకా మీకు అర్థంకాలేదు**

మీరు శ్వాసను గమనించటం మొదలెడితే మీకు అర్థమవుతుంది.

**అది ఎలా మొదలెట్టాలి?**

మీరు ఏ పని చేస్తున్నా దాని మీద దృష్టి ఉంచుకోవచ్చు.



"అయితే మాస్టారు, దాని మీదే దృష్టి ఉంచుకుంటున్నాను, త్రాగుడు త్రాగేయొచ్చా?" త్రాగేయొచ్చు, దాని మీదే దృష్టి ఉంటే. దేని మీద? శ్వాస మీద. త్రాగుడు త్రాగేయొచ్చా అనే మాట వస్తే నీ దృష్టి దేని మీదకి వెళ్ళింది? త్రాగుడు మీదకి వెళ్ళింది. మరి కుదరదు. మరి వేషాలేస్తే కుదరదు.

మీరు ఏ పని చేస్తున్నా శ్వాస మీద దృష్టి ఉంచుకోవచ్చు

శంకరాచార్యులు వారి జీవితంలో జరిగినటువంటి ఒక సంఘటన, అనేక మంది భక్తుల్లో జరిగేటటువంటి ఒక సంఘటన గుర్తుంచుకోండి, ఈ విషయాన్ని గురించి. కాశీలో శంకరాచార్యులు వారు ఉన్నప్పుడు ఒక తాంత్రికుడు ప్రతీరోజు కూడా శంకరాచార్యుల వారి మీద భక్తితో, తనకి ఉన్నదేంటి? కల్లే. అది రోజూ ప్రొద్దున్నే తీసుకొచ్చి ఇచ్చేవాడు శంకరాచార్యుల వారికి. ఈయన మాట్లాడకుండా త్రాగేసేవాడు.

శిష్యులు చూశారు. "గురువుగారు కొంచెం ప్రసాదం మిగులుస్తూ వుంటారు ప్రతీసారి. ఇందులో మాత్రం మనకి మిగల్చటం లేదు. ఇది చాలా అన్యాయం. మనకి కూడా ఇస్తే ఎంత బాగుంటుంది అది?" తెలుసు శంకరాచార్యులవారికి శిష్యులు ఇలా అనుకుంటున్నారని. అయినా ఇచ్చేవాడు కాదు.

పరాకాష్టకి వెళ్ళిపోయారు శిష్యులు, "ఈయనేనా ఎప్పుడూ త్రాగుడు త్రాగేది, మేం త్రాగకపోతే ఎట్టా?"

కానీ, పరాకాష్టకి వెళ్ళిపోయారు శిష్యులు, "ఈయనేనా ఎప్పుడూ త్రాగుడు త్రాగేది, మేం త్రాగకపోతే ఎట్టా?" అని.

సరే, ఒకసారి ఇనుము కరిగించి పోతపోసే కొలిమి దగ్గర్నుంచి వెళుతున్నాడు. ఆ కరిగిన ఇనుముని ఇలా పట్టుకుని త్రాగేశాడు. అది మిగిల్చి ఇచ్చాడు శిష్యులకి.

త్రాగుతారా శిష్యులు? కానీ త్రాగుడు కావాలి.

అంచేత మీ మనస్సుల్ని వేషాలు వెయ్యనివ్వకండి.

ఏం చేసినా కరెక్టే! ఎప్పుడు కరెక్టు అంటే, నువ్వు ఆ స్థితిలో ఉంటే.

ఏం చేసినా కరెక్టే! ఎప్పుడు కరెక్టు అంటే, నువ్వు ఆ స్థితిలో ఉంటే. ఆ స్థితిలో ఉన్నప్పుడు నువ్వు ఇక్కడ ఏం చేస్తున్నావో నీకు తెలియదు. నీకు తెలిసింది అంటే, నువ్వు ఆ స్థితిలో లేవు.

**మీ మనస్సుల్ని వేషాలు వెయ్యనివ్వకండి**



- అంచేత మిమ్మల్ని మీరు మోసగించుకోకండి. చాలా కఠోరమైనటువంటి నియమాల్లో మీరు ఉండాలి.

✤ మ్యాజిక్కులు గురువుల యొక్క సమక్షంలో జరుగుతాయికాని, గురువుకి తెలియదా మ్యాజిక్ జరుగుతోంది అని. మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

మ్యాజిక్కులు గురువుల సమక్షంలో జరుగుతాయికాని, గురువుకి తెలియదా మ్యాజిక్ జరుగుతోందని

***నిజంగా వాళ్ళల్లో ఎంత కరుణ ఉంటుంది అంటే,***

వాళ్ళు అందరి కష్టాలు తీసెయ్యాలనే అనుకుంటారు వాళ్ళు. కానీ అందరి కష్టాలు తీసెయ్యాలి 'నేను' అనుకున్నాడనుకోండి ఆ గురువు, చచ్చాడే వాడు. మళ్ళా 'నేను' అన్నాడుగా!

"అంచేత నేను అనను మాస్టారు. 'నా' ద్వారా నా గురువు చేయిస్తున్నాడు!"

నా ద్వారా నా గురువు చేయిస్తున్నాడు అంటే నువ్వు ఉన్నావుగా,
వేషాలు ఎందుకయ్యా బాబూ!

నా ద్వారా నా గురువు చేయిస్తున్నాడు అంటే నువ్వు ఉన్నావుగా, వేషాలు ఎందుకయ్యా బాబూ!

నువ్వు ఉండవు. నువ్వు ఉండనప్పుడు నీకు ఏం జరుగుతోందో తెలియదు. అంచేత ఒకటి గుర్తుంచుకోండి, వాళ్ళ మానసికస్థితి వేరు.

***ఆ మానసికస్థితి ఎప్పుడొస్తుంది అంటే,***

మీ దృష్టి శ్వాస మీద ఉన్నప్పుడు.

- అంచేత ప్రతీరోజు 108 సార్లు గాయత్రీ మంత్రం సూర్యోదయం టైమప్పుడు చేసుకోండి. కచ్చితంగా మీ శ్వాస ఆ సూర్యకిరణ విజ్ఞానానికి అనుగుణ్యంగా మారిపోతుంది. అది అనగా అనగా మారిపోతుందది.

మీరు ఎంత మూర్ఖులో మీరు ఆలోచించుకోండి

***ఎన్నాళ్ళకి మారుతుంది?***

నువ్వు ఇంజనీర్ అవటానికే ఇన్ని సంవత్సరాల పాటు కష్టపడాలే, రోజుకి ఎన్ని గంటలు చదవాలి? కనీసం 20 గంటలు అయినా చదువుకోకపోతే ఎట్టారా అని తిడుతూవుంటాడు తండ్రి. టీవీ చూడకూడదు. వీడు చూస్తూ వుంటాడు మళ్ళా. తండ్రి, తల్లి చూడాలి టీవీ, కానీ వాళ్ళ పిల్లవాడికి మాత్రం టీవీ చూడాలి అనేటటువంటి కోరిక ఉండకూడదు.

మీరు ఎంత మూర్ఖులో మీరు ఆలోచించుకోండి.



➪ మీ కోరికలే కదా పిల్లవాడు. మీకు ఏ కోరికలు ఉంటాయో, అదే కోరికలు పిల్లవాడికీ ఉంటాయి. మరి కుదరదది.

➡ మానెయ్యదల్చుకుంటే, ఇంట్లో టీవీ ఉంచకండి. లేకపోతే పిల్లవాడ్ని టీవీ చూడొద్దు అనకండి.

నువ్వు చూడొద్దు, నేను చూస్తాను అంటే కుదరదు.

మానెయ్యదల్చుకుంటే, ఇంట్లో టీవీ ఉంచకండి. లేకపోతే పిల్లవాడ్ని టీవీ చూడొద్దు అనకండి.

నేను అనే పాయింట్ నేను చెప్తోన్నది అర్థమయిందికదా, దీక్ష అది తీసుకోండి, అది అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి.

♣ జ్వాలాకూల్ మహర్షి ఒక విశేషమైనటువంటి మాట చెప్పాడు. ఈనాడు ప్రపంచంలో పుట్టినటువంటి ఐదుగురిలో ముగ్గురు ఈ స్థితిలో ఉన్నారు.

ఆ విద్య చెప్పకపోవటం వల్ల మీకు రావటం లేదు.

చెప్తున్నానుగా, నేర్చుకోండి.

కచ్చితంగా ఇక్కడ కూర్చున్న వాళ్ళల్లో ఐదుగురిలో ముగ్గురుకి నెక్స్ట్ ఇయర్ ఇదే జూన్‌కి ఈ అమృతత్వ విద్య మీకు అర్థమయిపోతుంది.

ఆ విద్య చెప్పకపోవటం వల్ల మీకు రావటం లేదు. చెప్తున్నానుగా, నేర్చుకోండి.

♠ ఇది మిమ్మల్ని ఉత్సాహపర్చటానికి చెప్పటంలేదు. గురువులు యొక్క గ్యారంటీ అది. కానీ, ఆ గ్యారంటీని నువ్వు ఉపయోగించుకుంటేకదా? ఆచరణలో పెడితేకదా?

***ఎలా ఆచరణలోకి రావాలి?***

"నిరంతరము నా దృష్టి శ్వాస మీదే ఉంటుంది!"

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (భ.గీ. 18-66)

సమస్త ధర్మములను విడిచిపెట్టి నన్నొక్కని మాత్రము శరణుబొందుము. నేను సమస్త పాపముల నుండియు నిన్ను విముక్తునిగ జేసెదను.

పాపం అంటే చేయ కూడని పని చేయటం

***పాపేభ్యో అనే మాట ఎందుకన్నాడు అంటే,***

మనకి కష్టాలు వచ్చేది పాపం వల్లే అనికదా! పాపం అంటే చేయ కూడని పని చేయటంవల్ల.

నువ్వు ఎన్ని వెధవ పనులు చేసినా ఏమీ ఫర్వాలేదు. నీ దృష్టి



నిరంతరము నా మీద ఉంటే నువ్వేమీ కంగారు పడక్కర్లేదు. కచ్చితంగా మీ బాధలన్నీ పోతాయి.

"మరి మా బాధలు పోవటంలేదే మాస్టారు?"

ఆ బేలన్స్ అర్థమవటంలేదు మీకు. సైకిల్ త్రొక్కటం ఎలా అని ఎన్ని పుస్తకాలు చదివితే ఏం లాభం? మీరు పుస్తకాలు చదవకపోయినా, సైకిలెక్కి త్రొక్కటం మొదలెట్టేస్తే వచ్చేస్తుంది.

ఆ బేలన్స్ అర్థమవటంలేదు మీకు.

కరస్పాండెన్స్ కోర్సు చేస్తున్నాను మాస్టారు అన్నాడు ఒకతను నాతో వెబ్‌సైట్‌లో. దేనికయ్యా చేస్తున్నావు అంటే, "ఈత కొట్టటం ఎలా?"

ఈత కొట్టటం ఎలా అనేది నువ్వు కరస్పాండెన్స్ కోర్సులో ఎన్ని పుస్తకాలు చదివితే వస్తుంది? ఏమీ అక్కర్లేదు, నిన్ను నీళ్ళల్లో ఎవడైనా తోసేస్తే, ఆటోమాటిక్‌గా నీకు ఈత వచ్చేస్తుంది.

***అంచేత ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే,***

ఇన్ని పుస్తకాలు, ఇంత జ్ఞానాలు మీకు అక్కర్లేదు. ఇదంతా కేవలము మీకు విషయం అర్థమవటానికి చెప్పటం.

***రెండవది ఏమిటి,***

శాస్త్రబద్ధంగా వ్యక్తుల్ని ఈ స్థితికి తీసుకుని రావటానికి ఒక పద్ధతి ఉండాలి కనుక ఈ విధానం.

శాస్త్రబద్ధంగా వ్యక్తుల్ని ఈ స్థితికి తీసుకుని రావటానికి ఒక పద్ధతి ఉండాలి కనుక ఈ విధానం

రాబోయేటటువంటి రోజుల్లో ఇదే యూనివర్సిటీల్లో చెప్పబడుతుంది.

పిల్లవాడు పుట్టగానే "ఊ! శ్వాస మీద దృష్టి." పుట్టక ముందు తల్లికి విశేషమైనటువంటి శ్వాసతో, ఎలాంటి పిల్లవాడు పుట్టాలో, వాడికి ఎంత తెలివితేటలు ఉండాలో, వాడు ఏ విషయం చదువుకోవాలో, ఎంత తెలియాలో అర్థమయిపోతుంది.

ఆ విద్య నేర్చుకోవాలి, నేర్చుకోవటానికి మీరు ప్రయత్నం చెయ్యాలి అని నా కోరిక

- ⇨ మరి ఆ విద్య నేర్చుకోవాలి, నేర్చుకోవటానికి మీరు ప్రయత్నం చెయ్యాలి అని నా కోరిక.
- ➡ ఆ కోరిక రాబోయేటటువంటి రోజులలో ఒక విశ్వవిద్యాలయంగా గ్యారంటీగా మారుతుంది.

***ఆ కోరిక రానున్న రోజులలో విశ్వవిద్యాలయంగా గ్యారంటీగా రూపుదాలుస్తుంది***

**ఎంచేతంటే,**



ఇప్పుడు కాకపోయినా రేపైనా, రేపు కాకపోతే ఇంకొన్ని సంవత్సరాల తరవాత అయినా కూడా ఈ విషయం మనుష్యులకి అర్థమవటం మొదలెడుతుంది. అర్థమవటం మొదలెట్టాక, ఇంక దేని మీదకీ మనస్సు వెళ్ళదు. దీని మీదకే మనస్సు ఉంటుంది.

అర్థమవటం మొదలెట్టాక, ఇంక దేని మీదకీ మనస్సు వెళ్ళదు. దీని మీదకే మనస్సు ఉంటుంది

**మరి సంధికాలంలో ఏం చెయ్యాలి?**

రాత్రి ఏమో, ఓం క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం, స క ల హ్రీం శ్రీం అనుకోమన్నాను, పదము, యద్వదం దర్శితంయేన, చంద్రవిద్య. చంద్రుడు యొక్క 16 కళలు మీకు దీనితో తెలిసిపోతాయి. ప్రొద్దుట ఏం చెప్పాను? సూర్యుడు యొక్క, గాయత్రీ మంత్రము.

**మరి ఈ సంధి కాలంలో ఏం చెయ్యాలి అగ్ని విద్య నేర్చుకోవటానికి?**

భాగవతము.

గురువుల యొక్క చరిత్ర.

గురువుల యొక్క చరిత్రలో ఏ గురువు చరిత్ర చదివినా మీకు ఒకటే. సాధన చేస్తారు, చాలా కష్టపడతారు. మొదట్లో వాళ్ళను వెర్రివాళ్ళంటారు. తరవాత వాళ్ళను భగవంతుడు అంటారు. అంతేగా ఏ గురువు చరిత్ర అయినా!

అగ్నివిద్య నేర్చుకోవటానికి భాగవతము, గురువుల చరిత్రలు అధ్యయనం చేయాలి

**తమాషా ఏమిటంటే,**

మనకంటే కూడా హీనమైనటువంటి స్థితిలో, పిచ్చివాడిలాగ ఉన్నటువంటి వ్యక్తి భగవంతుడిగా మారిపోయినప్పుడు, మనం ఎందుకు భగవంతుడిగా మారలేము అనే ప్రశ్న మీకు రావటం లేదు. ఆ ప్రశ్న రావాలి. ఒక శ్రీరామశర్మ ఆచార్య అయినప్పుడు, మీరూ అంతటి వాళ్ళు అవ్వచ్చు.

**ఇంకొకటి కూడా నేను చెప్తున్నాను,**

మీరు గురువుని మించిన శిష్యులు అవ్వవచ్చు.

మీరు గురువుని మించిన శిష్యులు అవ్వవచ్చు

**ఎంచేత?**

ఆయన ఎంత వరకు నేర్చుకున్నాడో ఆయన చెప్పేశాడు. మీరు ఆయన నెత్తి మీదకి ఎక్కాలి. నిజంగా ఎక్కాలి ఆయన నెత్తి మీదకి. ఎక్కితే ఏమవుతారు, ఆయన కంటే ఒక్క స్టెప్ ముందేగా.



ఆ విధంగా ఎప్పుడయితే ఒకళ్ళ తరవాత ఒకళ్ళు, ఒకళ్ళ తరవాత ఒకళ్ళు, గురు పరంపర రావటం మొదలెడుతుందో, మెల్లి మెల్లిగా మొత్తము ప్రపంచము కూడా చావు లేనటువంటి వ్యక్తులతో నిండిపోతుంది.

చావు లేనటువంటి వాళ్ళను మనం అ-మరులు అంటాం.
అమరులు అంటే స్వర్గంలో ఉండే వాళ్ళు.
అప్పుడు పృథ్వి స్వర్గంగా మారిపోతుంది.

మొత్తము ప్రపంచము కూడా చావు లేని వ్యక్తులతో నిండిపోతుంది అప్పుడు పృథ్వి స్వర్గంగా మారిపోతుంది

అంచేత చాలా స్పష్టమైనటువంటి, సులభమైన విధానం ఇది.

**సులభం ఎందుకు అంటే,**

మీ దగ్గర ఉన్నదే, శ్వాసను గమనించుకోవటమే.

**కష్టం ఎందుకు అంటే,**

అది తప్ప అన్నీ చేస్తాం అంటారు మీరు. ఎన్ని సార్లు చెప్పినా, ఎన్ని రకాలుగా చెప్పినా.

మంత్రజపం చాలా అవసరం. మీ శ్వాస మారటానికి మంత్రమే పనిచేస్తుంది

**మరి అయితే, మంత్రజపం అక్కర్లేదా?**

మంత్రజపం చాలా అవసరం.
మీ శ్వాస మారటానికి మంత్రమే పనిచేస్తుంది.

అంచేత ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్. ఈ మంత్రాన్ని ఉపయోగించుకుని భౌతిక జగత్తులో ఎలా జీవించాలో చూపించినటువంటి వ్యక్తి, శ్రీరామశర్మ ఆచార్య కూడా. ఆయనే కాదు. మీరు అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మళ్ళా ఆ మూర్ఖత్వంలోకి దిగకండి. రేపు మీరు ఆయనకంటే గొప్పవాళ్ళు అయి పోవచ్చు. విధానం అది. ఎలా చెయ్యాలో ఆయన దాన్ని చేసి చూపించాడు.

శ్రీం అనే బీజాన్ని, సదాఖ్యా కళను అనుష్ఠానం చేసి, మానవ శరీరధారి వెంకటేశ్వరస్వామిగా మారాడు

ఓం క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం, స క ల హ్రీం శ్రీం అనేటటువంటి బీజాన్ని, సదాఖ్యా కళను అనుష్ఠానం చేసి, మానవ శరీరధారి వెంకటేశ్వరస్వామిగా మారాడు. ఆయన శ్రీం బీజ మంత్రోపాసకుడే. బాలా-జీ, లలితా దేవి యొక్క స్వరూపమే.

భోగమోక్షప్రదాయనమః వెంకటేశ్వరస్వామి దగ్గరకి మీరు భోగానికి అయినా వెళ్ళొచ్చు, ఈ జ్ఞానానికి అయినా వెళ్ళొచ్చు.

**పృథ్వి అమరధామముగా మారే సౌభాగ్య కాలమిది**

అంచేత లలితాదేవి యొక్క తత్వం మీకు తెలియటానికి వెంకటేశ్వర స్వామి యొక్క జీవిత చరిత్ర మీరు చదవాలి. శ్రీరామశర్మ ఆచార్య జీవిత చరిత్ర ఎలాగ చదువుతారో అలాగ. వెంకటేశ్వర స్వామి ఎలాగ అయ్యాడు అలాగ అనేది మీకు తెలుస్తుంది.



లలితాదేవి యొక్క తత్వం మీకు తెలియటానికి వెంకటేశ్వరస్వామి యొక్క జీవిత చరిత్ర మీరు చదవాలి

## ఆయన ఒక్కడేనా?

చాలా మంది లలితోపాసకులు ఉన్నారు. రకరకాలైనటువంటి వ్యక్తులు ఉన్నారు. కానీ, ఈ లలితా జ్ఞానాన్ని, నా పేరు తల్చుకుంటే, నేను మీకు అందజేసేటటువంటి బాధ్యత తీసుకుంటాను అనేటటువంటి వ్యక్తి దగ్గరకి వెళితే, మీకు తొందరగా వస్తుంది. నేను చెప్పను మొర్రో అనేటటువంటి గురువు దగ్గర కంటే, నేను చెప్తాను మొర్రో అనేటటువంటి గురువు దగ్గరకి వెళితే మీకు జ్ఞానం ఎక్కువ వస్తుంది. అంతేకదా!

చెప్పను అనేటటువంటి వాడి దగ్గర కూడా జ్ఞానం వస్తుంది. ఏకలవ్యుడు! ద్రోణాచార్యుడు నేను చెప్పను అన్నాడు. చెప్పనన్నా కూడా లాగేసుకున్నాడు. ఎలా లాక్కున్నాడు ద్రోణాచార్యుడు దగ్గర్నుంచి? విగ్రహాన్ని పెట్టుకుని. అంచేత వెంకటేశ్వర స్వామి విగ్రహం మీకు అలాగ పనిచేస్తుంది. ఆయన చెప్పనన్నా కూడా మీరు లాగేసుకోవచ్చు. లలితాశక్తి.

ఒక గురువు కావాలంటే లోళ్ళ లక్ష్మీధరదేశికులు పేరుని మీరు ఉపయోగించుకోవచ్చు

కాదు, మాకు ఒక గురువు కావాలి, లోళ్ళ లక్ష్మీధరదేశికులు.

దేశికులు అంటే గురువు అని అర్థం. ఆయన పేరుని మీరు ఉపయోగించుకోవచ్చు. ఎంచేతంటే, ఆయనే స్వయంగా వ్రాసుకున్నాడు, ఎవరైతే నా పేరుని ఉపయోగించుకుంటారో, కచ్చితంగా నేను వాళ్ళకి గురువుగా పనిచేస్తాను అని.

అగ్నివిద్యకి శరణాగతి మంత్రము

**ఇది కాకుండా అగ్నివిద్యకి,**

ఓం ద్రాం శ్రీకృష్ణ శ్యామ కమలనయన
దత్తాత్రేయాయ శరణంమమ ద్రాం

ఇవి మూడు, గాయత్రి, లలిత, దత్తాత్రేయ.

ఇవి చాలా పెద్దవయిపోతున్నాయి, మేము ఆచరణలో పెట్టలేము అనుకుంటే, ఆల్టర్‌నేటివ్‌లు ఉన్నాయి.



ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం

శిరిడీ సాయి తత్వము, వెంకటేశ్వరస్వామి తత్వము, శ్రీరామశర్మ ఆచార్య తత్వము. శ్రీరామ్ అంటే రాముడు గురించి అక్కడ నేను చెప్పటం లేదు. శ్రీరామశర్మ ఆచార్య తత్వము, మీకు గురుపరంపరలో ఉన్నటువంటి సూర్య, చంద్ర, అగ్ని విద్యను మీకు అందజేస్తాయి. కానీ వీటి అన్నిటికీ ఆధారం ఏమిటి అంటే, శ్వాస. అది మాత్రం గుర్తుంచుకోండి.

ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం అనే మంత్రము మీకు సూర్య, చంద్ర, అగ్నివిద్యను అందజేస్తుంది

శ్వాస - పదము.

పదము మంత్రము, శ్వాస గమనిస్తూవుండండి.

అంచేత ఒక్కసారి కళ్ళు మూసుకోండి. మూడు మంత్రాలు ఒకసారి ఉచ్చారణ చేస్తాం. ఆ దీక్ష మీరు మనస్సులో పెట్టుకోండి.

- మీరు శ్వాసను గమనించుకొంటూ, ఈ మంత్రాన్ని ఉపయోగించు కొంటూవుంటే, కచ్చితంగా ఆ గురువులు ఏదో ఒక రూపంలో మీకు మార్గదర్శనం చేసి తీరుతారు. మనలాగ మాట ఇచ్చి, మాట మర్చిపోయే టటువంటి వాళ్ళు మాత్రం కాదు వాళ్ళు.

కచ్చితంగా ఆ గురువులు ఏదో ఒక రూపంలో మీకు మార్గదర్శనం చేసి తీరుతారు

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం శ్రీం

ఓం ద్రాం శ్రీకృష్ణ శ్యామ కమలనయన
దత్తాత్రేయాయ శరణంమమ ద్రాం

ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం

శాంతిసౌభాగ్యాలతో, వందేళ్ళు ఆరోగ్యవంతమైన శరీరాలతో బ్రతకాలి

***ఈ విద్యను మనం ఎందుకు నేర్చుకుంటున్నాము అంటే,***

పిల్లలు లేనివాళ్ళకి పిల్లలు ఉండాలి. పిల్లలు ఉన్నవాళ్ళకి మనుమలు ఉండాలి. ఆరోగ్యం లేని వాళ్ళకి ఆరోగ్యం ఉండాలి. ఇదంతా ఉన్నవాళ్ళు ధనముతో ఐశ్వర్యముతో, సంపదలతో, వందేళ్ళు పరిపూర్ణమైనటువంటి ఆరోగ్యవంతమైనటువంటి శరీరాలతో బ్రతకాలి.

ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం



ఎక్కడ బ్రతకాలి? సవ్యమైనటువంటి పరిపాలన ఉన్నటువంటి క్షేత్రంలో, సవ్యమైనటువంటి వాతావరణం ఉన్నటువంటి క్షేత్రంలో బ్రతకాలి.

అది మన కోరిక. దానికి మనం ఇదంతా చేస్తున్నాం.

- ఈ ఆలోచన మీరు ఆలోచించుకున్నా మీ శ్వాస కరెక్ట్ అయిపోతుంది. నిరంతరం ఆలోచించుకోవాలది.

- నాకే అంతా కావాలి అనికాదు, అందరూ సుఖంగా ఉండాలి అనుకున్నప్పుడు, వాళ్ళు సుఖంగావున్నా, లేకపోయినా, మీరు సుఖంగా ఉంటారు.

ఈ శుభకామనని మీరు ఆలోచించుకున్నా మీ శ్వాస కరెక్ట్ అయిపోతుంది

అంచేత ఆ కోరిక మనస్ఫూర్తిగా కోరుకుందాం.

స్వస్తిః ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా సుఖినో భవంతు

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభ రహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః

సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖ మాప్నుయాత్

అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః
నిర్ధనా సధనా సంతు జీవంతు శరదాం శతం

ఓం శాంతిః శాంతిః శాంతిః

అందరూ సుఖంగా ఉండాలి అనుకున్నప్పుడు, మీరు మాత్రం గ్యారంటీగా సుఖంగా ఉంటారు

అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ

అవ్యవస్థ నుంచి సువ్యవస్థ వైపు ప్రయాణిస్తున్నాం

స్వార్థము నుంచి పరమార్థము వైపు ప్రయాణిస్తున్నాం.
అవ్యవస్థ నుంచి సువ్యవస్థ వైపు ప్రయాణిస్తున్నాం.

ఓం శాంతిః శాంతిః శాంతిః

# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 150.00 |
| 2. | యూనివర్సల్ మైండ్ | 130.00 |
| 3. | అమృతత్వ విద్య | 120.00 |
| 4. | పతంజలి యోగసూత్రాలు | 150.00 |
| 5. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 375.00 |
| 6. | సావిత్రి ఉపన్యాసాలు | 210.00 |
| 7. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 8. | భగవద్గీత ఉపన్యాసాలు 5 భాగాలు | 670.00 |
| 9. | ఆణిముత్యాలు (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 130.00 |
| 10. | 2011 లోగా భూమిపై వెలయునున్న స్వర్ణయుగము | 400.00 |
| 11. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ | 150.00 |
| 12. | ఆత్మకథ | 60.00 |
| 13. | ఆహార విజ్ఞానము | 60.00 |
| 14. | వేదమయ జీవనం | 45.00 |
| 15. | అకల్ట్ అనాటమీ, అస్ట్రాలజీ, వేదిక్ వాస్తు, హోమియోపతి | 40.00 |
| 16. | విశిష్ట యోగసాధనలు | 40.00 |
| 17. | భూమిపై సశరీరముగా ఉన్న కల్కి అవతారము | 40.00 |
| 18. | రహస్య జ్యోతిర్విద్య | 40.00 |
| 19. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 20. | ధ్యానానికి మొదటి మెట్లు యమ నియమాలు | 20.00 |
| 21. | శ్రీసూక్తము | 20.00 |
| 22. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 15.00 |
| | స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా | 240.00 |


ప్రతులకు :

✧ పి. సీతారాముడు, కోమటిగుంట, కాళ్ళ మండలము, ప.గో. జిల్లా. 534 237
ఫోన్ నెం. : 90106 47325, 08816 - 241359

✧ శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి — హైదరాబాద్ 94906 11999, 040 - 23396026

✧ శ్రీమతి కె. సౌజన్య — విశాఖపట్నం 98858 74477

# విశ్వకర్మ పబ్లికేషన్స్




విశ్వతశ్చక్షురుత విశ్వతో ముఖో విశ్వతో బాహురుత విశ్వతస్పాత్
సమ్ బాహుభ్యాం ధమతి సమ్ పతత్రైర్ద్యావాభూమీ జనయన్దేవ ఏకః

ఋగ్వేదము - 10.81.3.

అన్ని వైపుల కళ్ళు, చేతులు, ముఖములు, కాళ్ళు
కలిగిన అద్వితీయుడు అయిన పరమాత్మ
గతిశీలమైన పృథ్విని, ద్యులోకమును
ఏ సహాయము లేకుండా సృజించెను.
వాటిని సమ్యక్ సంచాలన చేసేది ఆయన ఒక్కరే.